
శనివారం రాంచీలోని బిర్లా వర్సిటీలో బడ్జెట్‌పై ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి డా.జితేంద్రసింగ్

# 'సుప్రీం'కు ఐదుగురు కొత్త న్యాయమూర్తులు

హైకోర్టులో పనిచేస్తున్న జస్టిస్ మనోజ్‌మిశ్రాలకూడా సుప్రీంకోర్టున్యాయమూర్తులుగా నియమించాలని కొలీజియం సిఫారసులుచేసింది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ఆధ్వర్యంలోని అత్యున్నతస్థాయి నిర్ణాయక వ్యవస్థ కొలీజియం ఈ పేర్లను సిఫారసుచేసింది. గత ఏడాది డిసెంబరు 13వ తేదీనే ఈ పేర్లనుపంపించింది. ఈ ఐదుగురుబాధ్యతలను స్వీకరిస్తే సుప్రీంకోర్టులోప్రస్తుత న్యాయమూర్తుల సంఖ్య32కి పెరుగుతుంది. వాస్తవానికి మొత్తం 34 మంది న్యాయమూర్తులుండాలి. ప్రస్తుతం 27 మంది మాత్రమే ఉన్నారు. న్యాయమూర్తుల నియామకంలో జరుగుతున్న జాప్యంపై దాఖలయిన పిటిషన్‌ను శని వారం సుప్రీం విచారణ చేసింది. ప్రభుత్వం ఇందుకు సంబంధించి ఐదుగురు న్యాయమూర్తులకు పదోన్నతి కల్పిస్తున్నట్లు న్యాయస్థానానికి తెలిపింది. వీరిని కొలీజియం సిఫారసు చేసిందని అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి వెల్లడించారు. జస్టిస్ ఎస్‌కె కౌల్, ఎఎస్ ఓకా ఆధ్వర్యంలోని బెంచ్ ఈ పిటిషన్‌ విచారణ చేస్తోంది. న్యాయమూర్తుల నియామకాలు బదిలీలు, పదోన్నతులకు సంబంధించి ప్రభుత్వపరంగా జరుగుతున్న జాప్యంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది.


కేంద్రహోంమంత్రి అమిత్‌షా శనివారం జార్ఖండ్‌లోని బాబా బైద్యనాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

# ఇక మెరుగైన జీవన ప్రమాణాలు

వేగంగా ముందుకు సాగేలా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.దీని వల్ల అమరావతి వెళ్లడానికి పడుతుండే రహదారి సౌకర్యం ఏర్పాటు అవుతుందన్నారు. రాష్ట్రంలో జగనన్న కాలనీల్లో శాశ్వత మౌలిక సదుపాయాల ఏర్పాటుపైనా సీఎం జగన్మోహన్‌రెడ్డి సమీక్షను నిర్వహించారు.దాదాపు రూ.30వేల కోట్లకు పైగా మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.రామయపట్నం, మచిలీపట్నం,భావనపాడు గ్రీన్‌ఫీల్డ్ పోర్టుల నిర్మాణంపై సీఎం జగన్మోహన్‌రెడ్డి సమీక్షను నిర్వహించారు గ్రామ స్వరాజ్యానికి అర్థం చెప్పే విధంగా తమ ప్రభుత్వ పాలనను అందిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రగతిలో విప్లవాత్మక మార్పు తీసుకుని రావాలన్నదే తమ ఉద్దేశం అన్నారు.అవినీతిలేని, పారదర్శకత ఉన్న ఓ గొప్ప వ్యవస్థను సృష్టించామన్నారు. అర్హులైన అందరికి సంతృప్తస్థాయిలో ప్రభుత్వ పథకాలు,సేవలు అందిస్తున్నామన్నారు విద్యాకానుకపై సమగ్రంగా దృష్టి పెట్టాలన్నారు. విద్యారంగంలో నాడు,నేడు అన్నది అత్యంత ప్రాధాన్యత్తో కూడిన కార్యక్రమని స్పష్టం చేసారు.

జగనన్న గోరుముద్ద కార్యక్రమం కోసం రూ.1625 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు.పార్లమెంటు నియోజకవర్గాల్లో ఏర్పాటుచేస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ కాలేజీలకు,వర్సిటీ ప్రాంగణాలకు మధ్య సినర్జీ ఏర్పడు తుందన్నారు.దీని వలన మెరుగైన ఉపాధి అవకాశాలు, మంచివేతనాలు లభిస్తాయన్నారు. వైఎస్సార్‌విలేజ్ క్లినిక్లలో తరగతిగదుల నిర్మాణం వినూత్నంగా ఉండాలన్నారు.మానవ వనరులను అన్నిరంగాల్లో వినియోగించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకంగా అనేక సంస్కరణలను అందుబాటులోకి తీసుకుని వచ్చిందని పునరుద్ఘాటించారు.కొత్తగా అమలులోకి వచ్చిన విద్యావిధానాన్ని అనుసరించి, వర్గీకరించిన ఆరు రకాల స్కూల్సు,సిబ్బంది తదితర అంశాలపై వివరాలు అందదేశారు. 3 కి.మీ లోపే హైస్కూల్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ఈ మార్గదర్శకాలను అనుసరించే మ్యాపింగ్ చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా అధికారులకు అవగాహన కల్పించేందుకు సదస్సు నిర్వహించమని, జిల్లాల స్థాయిలో కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## ఎఫ్‌పిఒల అభివృద్ధికి చర్యలు

తుందన్నారు. ఎఫ్‌పిఓలు అంతర్జాతీయ స్థాయిలో ఉత్పత్తులను మార్కెటింగ్ చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. నిరుపయోగంగా ఉన్న మార్కెట్ కమిటీల స్థలాలు, న్లివ వసతులను ఎఫ్‌పిఓలు వినియోగించుకునే అవకాశం కల్పిస్తామన్నారు. వేర్‌హౌస్‌ల ఏర్పాటు కోసం ఎఫ్‌పిఓలకు సబ్సిడి పెంచుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వమే తయారు చేసిన మార్క్‌ఫ్ బ్రాండ్ ద్వారా ఎఫ్‌పిఓల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తామన్నారు. త్వరలోనే రాష్ట్రంలో ర9ఊ.1250 కోట్లతో ఫుడ్ ప్రాసెసింగ్ ఏర్పాట్లకు నిర్మాణాలు ప్రారంభించనున్నామన్నారు. చిరుధాన్యాల సాగు పెంచడంలో సైతం ఎఫ్‌పిఓలది కీలక పాత్ర అన్నారు. విమానాలలో సైతం మన ఎఫ్‌పిఓలు చిరు ధాన్యాలతో తయారు చేసిన రెడీ టు ఈట్ ఆహార పదార్థాలు అందించే రోజులు రావాలన్నారు. సూక్ష్మ సేద్యం విషయంలో అనంత జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. **పాలకుడు మంచివాడైతే ప్రకృతి కూడా సహకరిస్తుంది :** ఎఫ్‌పిఓల కాన్ఫరెన్స్‌లో మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రశంసపల జల్లు కురిపించారు. పాలకుడు మంచి వాడైతేప్రకృతి కూడా సహకరిస్తుంది. అన్న నానుడి నిజం చేస్తూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఉందన్నారు.

# అఖిలప్రియ హౌస్ అరెస్టు

తెలిపారు. దీంతో ఆమెకు నోటీసు అందజేశారు. అనంతరం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డిపై ఆయన కుమారుడు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ప్రస్తుత ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిపై ఆధారాలతో సహా వారి అవినీతిని బయటపెట్టారు. జాతీయ రహదారి వస్తుందని తెలిసి పేదలను మభ్యపెట్టి ఆర్‌ఎఆర్‌ఎస్ సమీపాన శిల్పా మోహన్‌రెడ్డి పేరుపై ఖాతాలను.1232 సర్వేనెంబర్ 32.5 ఎకరాలు, వారి బంధువుల పేరుతో 17.5 ఎకరాలు కలిపి మొత్తం 50 ఎకరాలు వారు కేవలం ఎకరా రూ.5 లక్షలతో కొనుగోలు చేశారు. అనంతరం జాతీయ రహదారి వస్తుందని తెలిసి వారి స్థలం పక్కనే జాతీయరహదారి పోయే విధంగా ప్రణాళికలు రూపొందించుకున్నారు. అప్పుడు ఎకరా రూ.5 కోట్లకు పెంచారు. అనంతరం ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతినియోజకవర్గానికి ఒక మెడికల్ కళాశాల మంజూరు చేస్తామని అందుకే నంద్యాల కూడ ఉందని తెలిసి ఆర్‌ఎఆర్‌ఎస్ ప్రాంతంలోని భూములలో సారవంతమైన నేలలంతమైన సాధనం, అధిక దిగుబడి సాధించే విత్తన వంగడాలను విత్తనోత్పత్తి చేసే సాధిస్తు రాష్ట్రంలోనే ఒక అగ్రగామిగా ఈసంస్థ ఉంది. అటువంటి ఆర్‌ఎఆర్‌ఎస్ భూముల్లో 50 ఎకరాలు మెడికల్ కళాశాలకు బలవంతంగా అధికార దాహంతో ప్రభుత్వ సహాయంతో ఆ ప్రాంతంలో వచ్చేవిధంగా వారు ప్రణాళికలు రూపొందించారు. ప్రస్తుతం ఆప్రాంతంలో ఎకరా రూ.10 కోట్లకు తెచ్చారు. వారి 50 ఎకరాల్లో భూముల్లో మాత్రమే జనరల్ క్లాసిఫికేషన్ అనే పేరుతో బ్లూజోన్‌గా తీసి మీడియాకు చూపించారు. అందులో కేవలం బ్లూకలర్ జోన్‌గా ఏర్పాటు చేసి దానిని జనరల్ క్లాసిఫికేషన్ అనే పేరును పెట్టి కమర్షియల్ జోన్‌గా ఏర్పాటు చేశారు. అందులో మాత్రమే ఇళ్లు, షాపులు, ఆఫీసులు పెట్టుకునే విధంగా అనుమతులు తెప్పుకున్నారు. రైతులకు సంబంధించిన భూముల్లో ఎల్లో కలర్‌లో ఉన్నవాటిని రెసిడెన్షియల్ జోన్‌గా గుర్తించే విధంగా, దాని తరువాత రిక్రియేషనల్‌జోన్ అనే పేరుతో కేవలం పార్కులకు మాత్రమే అనుమతులు ఇచ్చేవిధంగా ఎమ్మెల్యే శిల్పా డిసైడ్ చేసి రైతుల భూములను కొట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం అంటే ఏమిటో చూపించారని ఆరోపించారు. వారి ధనదాహం ఇంతటితో తీరలేదని ఆమె చెబుతూ నంద్యాల పట్టణానికి కూతవేటు దూరంలో వున్న చాబోలు గ్రామంలో ఎస్సీలకు చెందిన 7 ఎకరాల భూమిని మీకు కుంట తప్పు నీరు అందిస్తామని అనాటి మంత్రి శిల్పామోహన్‌రెడ్డి మోసకరమైన మాటలు చెప్పి వారి వద్ద నుంచి 7 ఎకరాల భూమిని ప్రభుత్వానికి రిజిష్టర్ చేయల్సింది పోయి పోచా బ్రహ్మానందరెడ్డి పేరిట రిజిస్టర్ చేయించిన మాట వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. మాస్టల్లం మాకు ఇవ్వమని ఎస్సీలు అడిగితే వారిని కొట్టించి మానసిక వేదనకు గురిచేసిన విషయం ఆధారాలతో నిరూపిస్తామన్నారు. శిల్పా సేవ సహకార్ సమితి పేరుతో 20 షాపులను కేవలం రూ.2 వేల ప్రకారం నెలకు రూ.40 వేలు మాత్రమే చెల్లిస్తున్నారు. అదే కాంప్లెక్స్‌లో ఓ ముస్లిం వ్యాపారికి నెలకు రూ.22 వేలు అద్దెకు ఇచ్చారు. మీకు ఒక న్యాయం ప్రజలకు ఒక న్యాయమా అంటూ ప్రశ్నించారు. ఇది మొదటి విడతగా ఆధారాలు ఇంకా రెండో విడత, మూడోవిడత ఆధారాలు ఉన్నాయని తెలిపారు.

# ప్రముఖ గాయని వాణీజయరాం కన్నుమూత

పాడారు. కెవిమహదేవన్, ఎంఎస్ విశ్వనాథన్, ఇళయరాజా, పెండ్యాల, చక్రవర్తి, సాలూరి రాజేశ్వరరావు సంగీతంలో ఎక్కువగా పాటలు పాడారు. కళాతపస్వి విశ్వనాథ్ మరణం నుంచి కోలుకోక ముందే వాణీ జయరాం మృతి చెందడం తీరని విషాదాన్ని నింపింది. తమిళనాడులోని వేలూరులో 1945 నవంబర్ 30 వాణీ జయరాం జన్మించారు. ఆరుగురు అక్కాచెల్లెళ్లలో ఆమె ఐదవ సంతానం. ఆమె అసలు పేరు కలైవాణి. రంగరామానుజ అయ్యంగార్, కడలూరు శ్రీనివాస అయ్యంగార్, టిఆర్ బాలసుబ్రమణియన్, ఆర్ఎస్ మణి వంటి ప్రముఖుల వద్ద శాస్త్రీయ సంగీతంలో శిక్షణ తీసుకున్న ఆమె 1971లో గాయనిగా సినీరంగ ప్రవేశం చేశారు. కర్ణాటక సంగీతాన్ని ఆమె ఔపోసన పట్టారు. ముత్తుస్వామి, దీక్షితార్ కీర్తనలను ఆమె ఎక్కువగా ఆలపించేవారు. 8వ సంవత్సరంలోనే సంగీత కచేరీని నిర్వహించి సభికుల ప్రశంసలను పొందారు. ముంబయిలో కచేరీ చేస్తున్న సమయంలో సంగీత దర్శకుడు వసంత్‌దేశాయ్ ఆమె స్వరం పట్ల ముగ్ధులయ్యారు. ఆమెను గుల్జార్‌కు పరిచయం చేయడంతో గుడ్డీ చిత్రంలో బోలే రే పపీ హరా... అనే పాటను పాడించారు. అప్పట్లో ఈ పాట సూపర్ హిట్ అయ్యింది. దానికి తాన్‌సేన్‌తో పాటు మరో నాలుగు అవార్డులు వచ్చాయి. ఇలా మొదలైన ఆమె ప్రస్థానం ఏకంగా 5 అవార్డులు గెలుచుకున్న ఘనత ఆమెకు దక్కింది. తొలిసారిగా తెలుగులో అభిమానవంతుడు అనే చిత్రంలో ఎప్పటివలె కాదురా స్వామి అనేపాటను ఎస్.పి. కోదండపాణి పరిచయం చేయించారు. కె.బాలచందర్ తీసిన అపూర్వ రాగంగల్ చిత్ర పాటలు వాణీజయరాంకు మరింత గుర్తింపు తీసుకువచ్చాయి. స్వాతికిరణం చిత్రంలో ఆమె 8 పాటలు పాడారు. జయరాంను పెళ్లి చేసుకున్న తరువాత ఆమె వాణీజయరాంగా ప్రసిద్ధికెక్కారు. పిల్లలు లేకపోయినా సంగీతమే ఆ లోటును తీర్చిందని ఆమె చెప్పేవారు. సంగీతాన్ని ఆమె అంతగా అభిమానించేవారు. ఆమె భర్త జయరాం 2018లో మృతి చెందారు. భక్తి సంగీత ప్రధానమైన పాట అనగానే వాణీ జయరాం గుర్తుకు వచ్చేవారు.

**అనుమానాస్పద మృతి:** వాణీ జయరాం మృతిపై అనుమానాలు వ్యక్తం కావడం, ఆమె నుదురు, ముఖంపై గాయాలు ఉండటంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. తొలుత ఆమె జారిపడి మృతి చెందారనుకున్నారు. అయితే శరీరంపై గాయాలు ఉండటంతో అనుమానాలు చెలరేగాయి. కింద పడటంవల్ల గాయాలు అయ్యాయా లేక ఎవరైనా గాయపరిచారా అన్నకోణంలో పోలీసులు దర్యాప్తులో తేలనుంది. చెన్నయ్ నుంగంబాకంలోని ఆమె నివాసానికి ఎప్పటిలా పనిమనిషి వచ్చే సరికి తలుపులు వేసి ఉన్నాయి.ఎంతకొట్టినా వాణీజయరాం తలుపుతీయకపోవడంతో ఫోన్ చేసినా లిఫ్ట్ చేయకపోవడంతో అనుమానంవచ్చి పోలీసులకు సమాచారమివ్వగా అక్కడికి చేరుకున్న పోలీసులు తలుపులు బద్దలు కొట్టిలోనికి ప్రవేశించారు. అప్పటికే ఆమె స్పృహ కోల్పోయి పడిఉండటాన్ని గమనించారు. వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించగా చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. పనిమనిషి చెప్పిన వివరాల మేరకు అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బావా కాకాణి! ముందు నీ సిబిఐ కేసు చూడు!

**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** అధికార వైకాపా నుంచి దూరంగా జరగాల్సిన పరిస్థి తుల్లో నేను మౌనంగా ప్రతిపక్ష పార్టీలోకి వెళ్లాలనుకున్నట్లు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. అయితే, పార్టీకి చెందిన 13 మంది మంత్రులు, సలహాదారులు, ప్రాంతీయ కోఆర్డినేటర్లు తన వ్యక్తిత్వాన్ని అనుమానించే రీతిలో మాట్లాడుతుంటే తాను తప్పని పరిస్థితుల్లో స్పందిస్తున్నట్లు ఆయన చెప్పారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కార్యాలయంలో శనివారం ఉదయం పాత్రికేయులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ తన బావ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి, బోరుగడ్డ అనిల్ అనే వ్యక్తికి కౌంటర్ ఇచ్చారు. రా రా రా అని పిలిచినందుకే నాపై కేసు నమోదు అయ్యిందని ఎద్దేవా చేశారు.

**ఆనంకు వ్యతిరేకంగా ఎలా మాట్లాడుతున్నారు?...**
ప్రతిపక్ష నేత చంద్రబాబు ట్రాప్‌లో పడి అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారని తనపై మంత్రి కాకాణి చేసిన విమర్శలకు ఆయన ఘాటుగా సమాధానమిచ్చారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఎక్కడ ఉంటే అక్కడ విధేయుడిగా ఉంటారే తప్ప పక్కదారులు చూసే మనిషి కాదని, అధికార పక్షం నుంచి ప్రతిపక్షానికి వద్దామనుకుంటే నమ్మక ద్రోహమా?.. మరి మిమ్మల్ని జెడ్పీ చైర్మన్ చేసి రాజకీయ మెట్టు ఎక్కించిన ఆనంకు వ్యతిరేకంగా ఎలా మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. జగన్ ఓదార్పు యాత్ర సమయంలో పొదలకూరులో వైఎస్ విగ్రహం పెట్టకుండా మీరు అడ్డుకోలేదా? వైఎస్ కుటుంబానికి మీరు వీర విధేయుడైతే వైఎస్ విగ్రహాన్ని ఎందుకు మీ సొంత మండలంలో పెట్టేందుకు అడ్డుకున్నారు. బావా కాకాణి, విధేయత గురించి మీరు మాట్లాడుతుంటే నాకు చాలా జాలేస్తోంది. నన్ను తిడితే వైకాపా ప్రభుత్వంలో పదవులు వస్తాయనుకుని వరుస విమర్శలు చేస్తున్నారు. వైకాపాలో ఉండి చంద్రబాబు కాళ్లకు దండం పెట్టింది నీవు కాదా బావా కాకాణి?... నెల్లూరు కోర్టులో జరిగిన దస్త్రాల చోరీ కేసులో నకిలీ పత్రాలు ఎత్తుకెళ్లిన కేసులో బావా కాకాణి ముందు అది చూసుకోవాలని వ్యంగ్యంగా కోటంరెడ్డి వ్యాఖ్యానించారు.

**సజ్జలను విమర్శిస్తే ఆయనకు కోపం వచ్చినట్టుంది...**
మంత్రి పదవి ఇప్పించిన ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని విమర్శిస్తే ఆయనకు కోపం వచ్చినట్టుంది. నాకు బెదిరింపు కాల్స్ వచ్చినా భయపడకుండా అంతా వింటున్నా, రికార్డు చేస్తున్నారని తెలిసి మాట్లాడా.. నేను భయపడలేదు.. నన్ను, నా తమ్ముడిని కొట్టుకుంటూ తీసుకెళ్లారని ఎవరో కడప నుంచి బోరుగడ్డ అనిల్ అనే వ్యక్తితో ఫోన్ చేయించారు. సజ్జల కోటరీ నుంచే ఆ వ్యక్తి మాట్లాడినట్లు తెలిసింది. ఎవరో వ్యక్తితో మాట్లాడించిన సజ్జలకు నేను చెప్పేది ఒక్కటే. నేను అలాంటి వ్యక్తిని కాదు, అలాంటి ఫోన్ కాల్స్ మళ్లీ మళ్లీ నాకు నాకొస్తే నేను నెల్లూరు రూరల్ నుంచి వీడియో కాల్స్ మీకొస్తాయని సజ్జల గుర్తు పెట్టుకోవాలి. సలహాదారుగా ప్రభుత్వ పనులను మానేసి ఆపరేషన్ నెల్లూరు రూరల్ అనే విధంగా సజ్జల వ్యవహరిస్తున్నారని కోటంరెడ్డి హెచ్చరించారు.

**బెదిరింపు కాల్స్ వస్తున్నాయి:** ఆరోగ్యవంతమైన రాజకీయాలు చేయాలి, ఇలా ఫోన్లు చేయించి భయపెట్టాలని చూస్తే మాత్రం సహించేది లేదు. నేను భయపడతానని అనుకుంటే అది మీ అమాయకత్వమే అవుతుంది. నాకు గతంలో నెల్లూరు రూరల్ నుంచి ఫోన్ కాల్స్ వచ్చేవి. నేడు రాష్ట్ర వ్యాప్తంగా కాల్స్ వస్తున్నాయి. కొంతమంది బెదిరిస్తూ కాల్స్ చేస్తున్నారు. అందులో బోరుగడ్డ అనిల్ అనే వ్యక్తి కూడా ఉన్నారు. ఆయన రికార్డ్ చేసిన ఆ వాయిస్ బయటికొచ్చిందని కోటంరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సజ్జల రామకృష్ణారెడ్డికి గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. తనకు వచ్చే బెదిరింపు ఫోన్ కాల్స్ వెనుక సజ్జల రామకృష్ణారెడ్డి ఉన్నారని ఆయన ఆరోపించారు. తనకు ఇలానే బెదిరింపు కాల్స్ వస్తే, రూరల్ నియోజకవర్గం నుంచి కూడా సజ్జలకు వీడియో కాల్స్ వస్తాయని, సజ్జలకు ఇదే తన వార్నింగ్ అని తెలిపారు. సజ్జల తట్టుకోలేరన్నారు. సజ్జలకు ఇలాంటి అలవాటు ఉందని, ఆయన కోటరీ నుంచే ఇలాంటి ఫోన్ కాల్స్ వస్తున్నాయని ఆయన స్పష్టం చెప్పారు.

**నాపై పెట్టింది దొంగ కేసు...**
తనపై కిడ్నాప్ కేసు పెట్టారని, హత్యాయత్నం కేసు కూడా పెట్టామని అన్నారు. దొంగ కేసులు పెట్టాలనుకున్నప్పుడు ఒక కేసుతో ఎందుకు వదిలిపెట్టాలన్నారు. తాను ఏ కార్పొరేటర్ ఇంటికి వెళ్లి బెదిరించలేదని, అలా బెదిరిస్తే ఎవరూ బెదిరిపోరని, అనుబంధంతో ఎవరైనా తమతో ఉండాలన్నారు. విజయభాస్కర్‌రెడ్డి అనే కార్పొరేటర్ విషయంలో తాము ప్రత్యేక శ్రద్ధ తీసుకుని గట్టి పోటీ ఇచ్చిన అభ్యర్థి ఎర్రబోలు రాజేష్‌తో పోటీపడి 22వ డివిజన్‌లో గెలిపించామని, నిన్న గాక మొన్న అందరిముందు నేను మీతోనే, ఎవరు మీతో వచ్చినా రాకపోయినా మీతోనే ఉంటాను అన్న నా తమ్ముడు విజయభాస్కర్‌రెడ్డి చివరకు ఆయన ఇలా మారిపోయారని చెప్పారు. తమ్ముడు భాస్కర్ నాకు నీతో ఉన్న చనువుతోనే నీ ఇంటికి వచ్చా... నన్ను మీ ఇంటికి తీసుకెళ్లి నాకు టీ ఇచ్చి, నాతో కారు వరకు వచ్చి గట్టిగా ఆలింగని చేసుకుని ఏడ్చి నన్ను కారు ఎక్కించి పంపించావు. నేను నీ పట్ల ఎటువంటి దురుసు ప్రవర్తన చేయలేదు. అలా నీకు అనిపించి ఉంటే తమ్ముడు సారీ అని చెప్పారు.

**నాతో కార్పొరేటర్లు ఎందరుంటారో తెలియదు...**
తనతో పాటు ఎంతమంది కార్పొరేటర్లు సర్పంచులు, ఎంపీటీసీలు ఉంటారో నాకు తెలియదు. కానీ కార్యకర్తలు మాత్రం తనతోనే ఉంటారని చెప్పుకొచ్చారు. కార్యకర్తలంతా తనతోపాటే ఉన్నారన్నారు. కొందరు కార్పొరేటర్లు మాత్రం తమకు బిల్లులు రావాలని చెబుతున్నారని, వారిని తాను ఇబ్బంది పెట్టబోనని ఎమ్మెల్యే కోటంరెడ్డి తెలిపారు.

అధికారం కోసం తాను అరులు చాసేవాడిని కాదని, ఐదేళ్ల ప్రతిపక్షంలో ఉండగా టీడీపీలోకి వెళ్లలేదు కదా అని ప్రశ్నించారు. నేడు సంవత్సరం పైన అధికారం ఉండగా తాను ఎందుకు వెళ్లిపోతున్నానో ఆలోచించాలన్నారు. ప్రభుత్వంతో విభేదిస్తే ఏమవుతుందో అందరికి తెలుసున్నారు. రఘురామకృష్ణంరాజుకి ఏం జరిగిందో తెలుసు కదా అన్నారు. ప్రతిపక్ష నాయకులు విజయ్ నుంచి అచ్చెన్నాయుడి వరకు ఎలా ఇబ్బందులకు గురయ్యారో చూశాంగా, ప్రభుత్వంతో విభేదించిన రఘురామకృష్ణంరాజు ఇబ్బంది పడ్డారని చెప్పారు. తన జోలికి రాకపోతే తాను ఎవరి జోలికి రానని, తనను గెలుకుతానంటే మాత్రం తాను గెలకకుండా ఉండనని ప్రతి ఒక్కరికీ సమాధానం చెబుతూనే ఉంటానని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

## ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఛాలెంజ్

**అనంతపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిపై ఆరోపణలు చేస్తున్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్దన్‌రెడ్డి శనివారం ఓపెన్ ఛాలెంజ్ చేశారు. అనంతపురం పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు.. ఈ నెల 6వ తేదిన నెల్లూరు వస్తున్నాను.. నా ద్వారా సజ్జల రామకృష్ణారెడ్డి లబ్ది పొందలేదని నేను ప్రమాణం చేస్తా.. దమ్ము ధైర్యం ఉంటే నువ్వు ప్రమాణంచేస్తావా..? అని మంత్రి శ్రీధర్ రెడ్డికి సవాల్ చేశారు. మంత్రి పదవి రాలేదని కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆరోపణలు చేస్తున్నారు. కోటం రెడ్డి శ్రీధర్‌రెడ్డి పచ్చి అబద్దాల కోరు అని మంత్రి ఆరోపించారు. కోటంరెడ్డి టిడిపి ట్రాప్‌లో ఉన్నారు. టికెట్ రాదని భావించే నేతలే వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌ను వీడుతున్నారు అని ఆయన పేర్కొన్నారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి విశ్వాస ఘాతకుడు. ఒక పార్టీలో గెలిచి, మరో పార్టీకి వత్తాసు పలుకుతున్నారు. కోటంరెడ్డి తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే రకం అని మంత్రి ఆరోపించారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి జగన్ బిఫాం ఇవ్వకపోతే జన్మలో ఎమ్మెల్యే అయ్యేవాడు కాదు అని అభిప్రాయ పడ్డారు.

### వారం - వర్జ్యం

**5-2-2023 ఆదివారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
పూర్ణిమ రా.11-11; పుష్యమి ఉ.11-46
వర్జ్యం రా.01-56 ల 03-42
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్మూహూర్తం సా.4-24 ల 5-12

### వార్తాఫలం

**మేషం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**వృషభం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. కోర్టు వ్యవహారాలు అనుకూలం.

**కర్కాటకం:** అన్ని వ్యవహారాల్లో మీదే విజయం. సాహస నిర్ణయం అమలు.

**సింహం:** ఉద్యోగులకు స్థాన చలనం. సొంతింటి స్వప్నం సాకారమవుతుంది.

**కన్య:** వృధా కాలక్షేపం చేస్తారు. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**తుల:** నూతన వ్యక్తులతో పరిచయం. చిరు వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**వృశ్చికం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. దేశాంతర ప్రయాణ సూచన.

**ధనుస్సు:** శత్రువులు మిత్రులవుతారు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. స్వగృహ యోగం.

**మకరం:** విద్యార్థులకు శుభ యోగం. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కుంభం:** కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం. సంయమనం అవసరం.

**మీనం:** శుభ కార్యాలకు హాజరవుతారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:04/02/23

DAY - SINGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 546938
2nd Prize Rs.7000/- 12703
3rd Prize Rs.3500/-
06476 06696 08344 32391 38921
66354 72791 73043 77293 91822
4th Prize Rs.200/-
0531 1270 1362 2269 2957 4070 4288
4523 7152 9742
5th Prize Rs.100/-
0093 1448 3590 4095 5144 5676 5968
7078 7938 9880
6th Prize Rs.50/-
0000 1759 3716 4542 6372 7420 9309
0224 1865 3741 4899 6426 7534 9448
0375 1878 3924 4962 6512 7549 9460
0593 1898 3949 4964 6538 7596 9548
0762 2128 3996 4982 6578 7620 9624
0787 2226 3999 5064 6718 7748 9827
0950 2487 4008 5372 6764 8025 9837
0982 2529 4088 5391 6790 8123 9877
1013 2651 4110 5662 6977 8204 9971
1093 3057 4177 5881 7030 8261 9993
1251 3301 4196 5893 7241 8532
1395 3391 4264 5948 7273 8746
1430 3427 4291 5963 7311 8827
1483 3658 4300 6344 7346 8963
1629 3687 4480 6369 7401 9108

DAY - KUIL SERIES Dr No:172
1st Prize Rs.100000/- 893942
2nd Prize Rs.7000/- 98229
3rd Prize Rs.3500/-
11230 20561 21038 32777 34752
41746 44141 63134 76118 84440
4th Prize Rs.200/-
2988 3602 4442 5182 5885 5904 6195
7046 8660 9030
5th Prize Rs.100/-
0091 0476 1723 3272 4133 5776 6465
7667 8192 8205
6th Prize Rs.50/-
0140 1772 3492 4337 5829 7393 8748
0190 1809 3520 4368 5972 7626 8832
0207 1947 3663 4456 6007 7993 8958
0377 2198 3807 4495 6172 8015 9347
0856 2233 3809 4664 6325 8041 9372
0890 2243 3841 4709 6556 8069 9618
0922 2391 3845 4745 6625 8078 9737
1041 2486 3855 4809 6833 8090 9810
1060 2496 4003 4871 6874 8163 9857
1144 2519 4049 5046 7009 8168 9885
1254 2683 4105 5166 7116 8245
1342 2792 4124 5222 7185 8377
1511 2828 4179 5423 7194 8545
1730 2896 4194 5449 7245 8582
1731 3403 4302 5629 7331 8634

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:04/02/23

DAY - ROSA SERIES Dr No:172
1st Prize Rs.100000/- 327859
2nd Prize Rs.7000/- 95262
3rd Prize Rs.3500/-
04172 06233 06748 11308 14127
19831 27784 64525 66348 80185
4th Prize Rs.200/-
0694 1838 4412 6358 6543 7089 7299
7813 8215 9297
5th Prize Rs.100/-
1900 2299 2623 3188 3710 4157 4699
5005 5360 6360
6th Prize Rs.50/-
0023 1352 2352 4164 5870 7304 8952
0233 1416 2606 4178 5968 7340 9134
0277 1452 2616 4294 6281 7419 9188
0396 1478 2774 4333 6285 7567 9330
0600 1499 2930 4485 6320 7935 9396
0810 1580 3069 4648 6413 8036 9514
0812 1603 3215 4696 6580 8038 9739
0844 1643 3336 4775 6629 8101 9836
0845 1647 3390 4841 6632 8199 9930
0885 1654 3540 4849 6789 8305 9987
0886 1675 3707 4881 6839 8481
0951 1879 3780 5408 6860 8578
0984 1966 3908 5604 6864 8689
0991 2122 4030 5609 6877 8703
1065 2160 4089 5620 6980 8874

DAY - DEAR SERIES Dr No:172
1st Prize Rs.100000/- 425471
2nd Prize Rs.7000/- 89350
3rd Prize Rs.3500/-
18073 44442 53784 58047 61550
67933 77505 85178 90905 95682
4th Prize Rs.200/-
1559 3799 4380 5152 7593 7863 8072
8303 8448 9358
5th Prize Rs.100/-
1715 3920 4059 4227 4558 4966 5701
7860 9386 9431
6th Prize Rs.50/-
0192 1818 2808 4789 6494 7987 9065
0277 2006 2856 4837 6501 8028 9151
0324 2045 2918 4861 6532 8109 9222
0466 2053 2926 5123 6556 8120 9332
0603 2106 3270 5285 6568 8310 9457
0720 2210 3327 5443 6687 8397 9520
0807 2393 3376 5537 6712 8415 9552
1057 2446 3471 5637 6983 8446 9676
1179 2544 3495 5679 7080 8473 9773
1209 2612 3505 5801 7094 8565 9810
1312 2653 3986 6054 7127 8601
1397 2723 4013 6151 7165 8770
1481 2731 4047 6220 7358 8910
1569 2775 4127 6284 7432 8938
1589 2804 4338 6362 7796 8990

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:04/02/23

DAY - THANGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 634327
2nd Prize Rs.7000/- 08091
3rd Prize Rs.3500/-
02206 13801 23127 30231 45920
62811 63527 63749 83096 93829
4th Prize Rs.200/-
2432 4561 4992 5729 7077 7527 7619
8211 9264 9736
5th Prize Rs.100/-
0197 0765 1042 1637 1952 2717 5334
6126 6709 8697
6th Prize Rs.50/-
0090 1999 2642 3911 5942 7631 9257
0101 2053 2752 4112 6053 7652 9417
0178 2068 2776 4211 6191 7659 9460
0181 2072 2783 4275 6267 7973 9504
0366 2163 2841 4624 6271 8056 9513
0550 2193 2857 4695 6352 8198 9563
0649 2243 3104 4887 6373 8434 9602
0683 2277 3115 4952 6515 8731 9650
0954 2301 3243 5037 6753 8882 9700
1088 2318 3375 5044 6859 8920 9900
1196 2353 3487 5546 7027 9064
1394 2379 3728 5597 7228 9101
1666 2393 3789 5758 7534 9112
1679 2474 3854 5789 7544 9143
1953 2475 3890 5883 7564 9252

DAY - VAIRAM SERIES Dr No:31
1st Prize Rs.50000/- 526783
2nd Prize Rs.7000/- 18569
3rd Prize Rs.3500/-
03835 40283 40693 48380 49624
53086 69906 84281 84814 99734
4th Prize Rs.200/-
0006 0228 0369 0765 1426 3599 4574
4768 7672 9826
5th Prize Rs.100/-
0853 0973 1730 2672 3410 6477 7166
7612 8358 9612
6th Prize Rs.50/-
0043 1399 3466 5171 6602 8067 9226
0101 1755 3511 5180 6679 8070 9234
0244 1828 3630 5368 6770 8333 9249
0294 1833 3732 5380 7115 8343 9351
0379 1864 3801 5610 7138 8410 9353
0550 1957 3873 5985 7141 8516 9436
0559 1993 4188 6082 7452 8542 9450
0574 2346 4227 6214 7464 8550 9796
0595 2374 4263 6246 7478 8694 9889
1085 2473 4528 6390 7523 8712 9998
1149 2924 4685 6428 7602 8748
1235 2992 4754 6445 7698 8820
1292 3133 4959 6465 7906 9074
1343 3440 5096 6546 8025 9094
1345 3464 5163 6567 8047 9148

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:04/02/23

DAY - NALLANERAM SERIES Dr No:172
1st Prize Rs.50000/- 225426
2nd Prize Rs.7000/- 35220
3rd Prize Rs.3500/-
24532 38707 49505 49707 53287
61471 69857 77863 88745 90312
4th Prize Rs.200/-
0241 0564 1100 2505 2563 3318 3427
4363 6664 7843
5th Prize Rs.100/-
0511 1033 1821 2251 4092 5668 6528
7171 7438 9994
6th Prize Rs.50/-
0087 1293 3260 5161 6223 8029 9235
0147 1423 3282 5183 6230 8103 9261
0233 1444 3609 5199 6236 8109 9292
0252 1697 3659 5203 6438 8317 9328
0266 1778 3760 5228 6517 8357 9495
0322 1962 3968 5288 6537 8369 9517
0413 2135 4082 5306 6895 8466 9667
0575 2192 4139 5575 7008 8559 9781
0588 2265 4171 5745 7158 8677 9843
0646 2303 4226 5753 7416 8731 9873
0718 2576 4246 6039 7481 8817
0933 2862 4614 6092 7509 8932
1059 2939 4916 6100 7625 9003
1120 3185 4981 6149 7823 9027
1229 3192 4990 6194 7868 9066

DAY - MANI SERIES Dr No:31
1st Prize Rs.50000/- 151771
2nd Prize Rs.7000/- 37013
3rd Prize Rs.3500/-
16388 31505 38964 45341 53639
54701 59515 87869 90098 91888
4th Prize Rs.200/-
1048 3171 3477 3606 4093 8353 8515
8562 9304 9488
5th Prize Rs.100/-
1193 3880 5147 5450 5787 6192 6431
6980 7719 9739
6th Prize Rs.50/-
0036 1975 3524 5095 6282 7965 9404
0189 2066 3526 5226 6370 8073 9430
0264 2110 3562 5239 6381 8193 9466
0283 2210 3571 5262 6439 8273 9499
0403 2234 3635 5336 6478 8297 9510
0908 2397 3817 5499 6642 8371 9548
1093 2568 4141 5514 6682 8563 9569
1114 2619 4182 5521 7109 8592 9651
1215 2715 4195 5677 7155 8599 9883
1374 2968 4451 5708 7172 8650 9988
1429 3049 4460 5985 7201 8984
1539 3067 4658 6129 7264 9293
1542 3111 4926 6144 7265 9298
1582 3198 5034 6213 7818 9337
1857 3501 5039 6271 7949 9390

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:04/02/23

DAY - KUMARAN SERIES Dr No:172
1st Prize Rs.50000/- 924136
2nd Prize Rs.7000/- 37205
3rd Prize Rs.3500/-
00263 03419 12506 15562 28653
51939 58826 64695 77211 89465
4th Prize Rs.200/-
0403 0696 0755 1304 2144 3804 5152
5694 8163 8323
5th Prize Rs.100/-
2113 3068 3513 3583 3904 4984 6077
6719 7460 9799
6th Prize Rs.50/-
0109 2515 3684 4997 6329 7861 9314
0492 2569 3713 5000 6548 7893 9540
0570 2570 3728 5038 6801 7916 9610
0757 2780 3967 5210 6826 7968 9635
0976 3057 4069 5227 6902 7975 9686
1030 3059 4153 5404 6972 8006 9731
1106 3109 4288 5471 7030 8119 9772
1176 3390 4341 5603 7035 8195 9791
1560 3459 4358 5856 7184 8217 9891
1657 3504 4507 5944 7187 8294 9929
1726 3534 4513 6136 7219 8304
1768 3598 4609 6229 7500 8341
2078 3618 4782 6272 7503 8762
2359 3657 4803 6277 7542 8973
2496 3669 4931 6287 7775 9133

DAY - VISHNU SERIES Dr No:172
1st Prize Rs.50000/- 437400
2nd Prize Rs.7000/- 52271
3rd Prize Rs.3500/-
06966 15696 22025 26107 32092
34990 47084 50618 54257 77581
4th Prize Rs.200/-
0020 2163 2492 3490 5402 5458 6777
7787 8182 9430
5th Prize Rs.100/-
0350 0873 2354 3334 5997 6674 6888
7523 8157 9483
6th Prize Rs.50/-
0154 1727 3495 5679 7711 8432 9255
0385 1770 3498 5756 7745 8450 9256
0794 2028 3565 5810 7802 8482 9322
0894 2327 3618 5970 7817 8586 9427
0933 2388 3690 6119 7826 8662 9525
0952 2566 3698 6321 7859 8671 9541
1055 2581 3900 6434 7882 8674 9736
1238 2833 4159 6865 7926 8682 9751
1294 2876 4222 6931 7994 8683 9876
1322 3008 4314 7148 8001 8756 9930
1369 3120 4315 7166 8050 8836
1446 3189 4382 7202 8197 9001
1482 3218 4656 7306 8246 9041
1555 3319 5097 7452 8311 9044
1575 3437 5647 7540 8381 9192

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:04/02/23

SWARNALAXMI SERIES Dr No:172
1st Prize Rs.50000/- 728756
2nd Prize Rs.7000/- 41715
3rd Prize Rs.3500/-
17541 28262 39733 41244 52800
63601 74604 74912 85307 96121
4th Prize Rs.200/-
0563 1044 1148 1387 4137 7376 7621
7916 8344 9610
5th Prize Rs.100/-
0260 2016 2177 2242 3569 4364 5242
5280 7103 8969
6th Prize Rs.50/-
0035 2163 3935 4992 6676 7716 9113
0067 2333 3998 5142 6858 7857 9280
0228 2441 4056 5267 6863 7860 9372
0402 2488 4188 5464 6864 7900 9379
0548 2770 4207 5486 6907 7964 9590
0620 2776 4336 5540 6943 8129 9613
0906 2834 4350 5808 7030 8172 9620
1032 2841 4427 5834 7036 8601 9818
1134 2968 4478 5857 7133 8668 9894
1458 3000 4585 6003 7264 8725 9934
1704 3276 4751 6193 7347 8726
1760 3292 4783 6314 7398 8768
1816 3298 4787 6363 7401 8840
1883 3791 4807 6476 7538 8904
2159 3898 4951 6488 7639 9096

DAY - LION SERIES Dr No:31
1st Prize Rs.50000/- 816948
2nd Prize Rs.7000/- 95145
3rd Prize Rs.3500/-
16605 27656 38924 49551 51834
62586 62975 73908 84800 95845
4th Prize Rs.200/-
0059 2272 3221 4684 4859 5235 6305
8326 9204 9766
5th Prize Rs.100/-
0467 0810 1187 1646 1756 2323 3513
3769 4056 9224
6th Prize Rs.50/-
0112 2239 3818 5391 6718 7941 8976
0281 2313 3857 5445 6915 7969 9054
0402 2475 3952 5565 6947 7979 9228
0559 2490 4074 5568 7012 7986 9355
0719 2541 4223 5807 7311 8002 9362
1023 2622 4289 5831 7355 8037 9462
1193 2763 4304 5938 7389 8117 9483
1299 3008 4456 6004 7468 8174 9573
1531 3182 4469 6036 7494 8282 9597
1842 3189 4677 6386 7568 8322 9728
1872 3554 5087 6422 7696 8376
1996 3606 5104 6637 7745 8501
2024 3609 5263 6641 7746 8558
2120 3691 5276 6669 7829 8839
2123 3790 5354 6683 7901 8911

## బైక్‌ను ఢీకొన్న ఇన్నోవా
# ఇద్దరు మృతి, మరొకరికి తీవ్రగాయాలు



రాణా ప్రతాప్, గంగోడి వైష్టవి (ఫైల్)

**రాపూరు(నెల్లూరు), ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** మరికాసేపట్లో ఇంటికి చేరుతామనగా వేగంగా వస్తున్న ఇన్నోవా రూపంలో మృత్యువు తండ్రి, కుమార్తెను బలితీసుకోంది. రాపూరు ఎస్ఐ కాంతి కుమార్ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా రాపూరు మండలం గుండవోలు గ్రామానికి చెందిన గంగోడి రాణా ప్రతాఎకు భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె, కుమారుడికి రెండు రోజులుగా జ్వరంగా వుండటంతో చికిత్స నిమిత్తం శనివారం ఉదయం రాపూరుకు వారిని బైక్‌పై తీసుకోని వచ్చి వైద్యునికి చూపించి మందులు తీసుకోని తిరిగి ఇంటికి వెలుతుండగా మధ్యాహ్నం 1గంట సమయంలో జాతీయ రహదారిపై ఏపూరు గ్రామం వద్ద కర్నాటక నుంచి గూడూరుకు వస్తున్న ఇన్నోవా వాహనం వేగంగా వచ్చి బైక్‌ను ఢీకోంది. దీంతో బైక్‌పై వెలుతున్న గంగోడి రాణా ప్రతాప్(37), ఆయన కుమార్తె గంగోడి వైష్టవి(11), రోడ్డుపై పడి అక్కడికక్కడే మృతి చెందారు. కుమారుడు గంగోడి సిద్ధార్ధకు తీవ్రగాయాలు కావడంతో జాతీయ రహదారి 565 మెయింటెన్స్ అంబులెన్స్‌లో ప్రధమ చికిత్స నిమిత్తం రాపూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కాంతి కుమార్ తెలిపారు.ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి చెందడం, మరొకరు చావుబతుకల మధ్య వుండటంతో వారి స్వగ్రామమైన గుండవోలులో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుని భార్య చేస్తున్న రోదనలు గ్రామస్తులను కంట తడి పెట్టిస్తున్నాయి.



# 10న షార్ నుంచి ఎస్ఎస్ఎల్వి డి2 రాకెట్ ప్రయోగం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌ను విజయవంతం చేయడానికి మరో రాకెట్‌ను సిద్ధం చేసింది. ఎస్ఎస్ఎల్వి డి-2 పేరుతో నిర్మితమైన ఈ రాకెట్ శ్రీహరికోట నుంచి ఈ నెల 10న నింగికి ఎగరనుంది. చిన్న తరహా ఉపగ్రహాలను అంతరిక్షంలోని తక్కువ కక్ష్యకు చేర్చి ఎక్కువ ప్రయోజనాలు ఆర్జించడానికి ఇస్రో ఎస్ఎస్ఎల్వి సిరీస్‌ను సిద్ధం చేసింది. అయితే గత ఏడాది ఆగస్టు 7న షార్ నుంచి జరిగిన తొలి ఎస్ఎస్ఎల్వి ప్రయోగం విఫలమైంది. అప్పటి నుంచి శాస్త్రవేత్తలు ఈ తరహా మరో రాకెట్‌ను సిద్ధం చేశారు. ఎస్ఎస్ ఎల్విడి1 వైఫల్యాన్ని అధిగమించి మళ్లీ విజయ తీరాలకు చేరాలన్న లక్ష్యంతో ఎస్ఎస్ఎల్వి డి2ను ప్రయోగిస్తున్నారు. ఈ రాకెట్‌ద్వారా భారతీయ భూపరిశీలన ఉపగ్రహం ఇఓఎస్07తోపాటు మరో రెండుమైక్రోశాట్ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చనున్నారు.10ఉదయం 9గంటల18నిమిషాలకు జరగనున్న ఈ ప్రయోగ వీక్షణకు అప్పుడే విజిటర్స్‌గ్యాలరీని సిద్ధం చేస్తున్నారు.పగటి పూట ఈ ప్రయోగాన్ని వీక్షించేందుకు ఇప్పటికే విజిటర్స్ నమోదుకు ఇస్రో తమ వెబ్‌సైట్‌ను సిద్ధం చేసింది.


రాజవొమ్మంగి డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణకు అర్జీని ఇస్తున్న సిపిఎం నేతలు

# విషపూరిత కల్లు తాగి చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలి
## సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లోతా రామారావు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** విషపూరిత కల్లుతాగి అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ లోదొడ్డి గ్రామానికి చెందిన ఐదుగురు గిరిజనులు మరణించి ఫిబ్రవరి రెండో తేదీకి ఏడాదైనా నేటికీ ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి కూడా పరిహారం అందలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లోతా రామారావు అన్నారు.విషపుకల్లు వలన చనిపోయిన చదల సుగ్రీవుడు, వేమా లోవరాజు, బూసరి సన్యాసిరావు, పొత్తూరి గంగరాజు, కుడే ఏసుబాబులకు చెందిన ఐదు కుటుంబాల వారికి ప్రభుత్వ సహాయం అందించి ఆదుకోవాలని శనివారం రాజవొమ్మంగి తహశీల్దారుకార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారు అల్లు సత్యనారాయణకు వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కోండ్ల సూరిబాబు, కుంజం జగన్నాధం, మేలిన రమేష్, జర్తా రాజు పాల్గొన్నారు.

# వివేకా హత్య సమయంలో సిఎంగా ఉన్న చంద్రబాబు, డిజిపిపై సిబిఐ విచారణ జరపాలి: కొడాలి

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** నారా లోకేష్ తప్పని సరై చంద్రబాబు వత్తిడిపై పాదయాత్ర చేస్తున్నాడని ఏపీ మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు(నాని) ఎద్దేవా చేసారు.పాదయాత్ర చేయడం కంటే ఇంట్లో ప్రశాంతంగా పడుకోవడమే లోకేష్‌కు ఇష్టమన్నారు.శనివారం వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎంఎల్ఏగా గెలవలేని అసమర్ధుడు లోకేష్ సీఎం జగన్‌పై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు.అతనికి మాట్లాడటమే రాదు,రాజకీయాలు చేస్తాడంటా అన్నారు. లోకేష్ నడిచేది రోజుకు 10 కిలో మీటర్లు కూడా లేదన్నారు.అయినప్పటికి బిల్డప్‌కు తక్కువ లేదన్నారు.చంద్రబాబు పాదయాత్ర చేయలేక తనకొడుకును పంపాడన్నారు.జనంలేక లోకేష ఖాళీ కుర్చీలకు స్పీచ్‌లు ఇస్తున్నాడన్నారు.నిబంధనలు పాటించడమంటే పోలీసులను తిడు తున్నాడన్నారు. నారావారిపల్లె నుంచి వలసవెళ్ళిపోయింది చంద్రబాబేనన్నారు. దత్తపుత్రుడు కూడా హైదారాబాద్ వలస వెళ్ళిపోయాడు.లోకేష్ పిచ్చి,పిచ్చిగా మాట్లాడుతున్నాడన్నారు.పనికి మాలిన ముసలి సైకో చంద్రబాబు అన్నారు. నీ అయ్య దెబ్బకు నీ బాబాయ్ ఏమాయ్యాడో తెలియడం లేదన్నారు.పండుగకు నారా వారి పల్లెలో నీ బాబాయ్ ఎందుకు కనపడడు అని ప్రశ్నించారు.ముందు నీ బాబాయ్ ఎక్కడున్నాడో చూపించు అంటూ లోకేషన్ నాని నిలదీసారు. సీఎం జగన్‌తో మాట్లాడాలంటే అక్కడి సిబ్బందికే ఫోన్ చేయాలన్నారు. నవీన్‌కు అవినాష్‌రెడ్డి ఫోన్ చేసారంటూ ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. వివేకా హత్య జరిగినప్పుడు చంద్రబాబే సిఎంగా ఉన్నాడు.ఆ రోజు కడప జిల్లా నేతలు పోలీసులతో ఏం మాట్లాడారు.చంద్రబాబు ఫోన్ కాల్స్‌పై సీబీఐ విచారణ జరపాలన్నారు. అప్పటి డీజీపీ, టీడీపీ నేతల ఫోన్ కాల్స్‌పై విచారణ జరగాలన్నారు.

# నెల్లూరు బాలాజీనగర్ పోలీసుస్టేషన్ వద్ద ఉద్రిక్తత

**నెల్లూరు ఫిబ్రవరి 4, ప్రభాతవార్త-వైద్యం:** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని బాలాజీనగర్ పోలీసుస్టేషన్ పరిధిలో హైకోర్టు అక్రమ నిర్మాణాలు జరపకూడదని ఆదేశాలు ఇచ్చినప్పటికీ అనిల్ అండతో అక్రమణదారులు యధేచ్ఛగా పక్కా ఇంటి నిర్మాణాలు చేపడితే దానిని అడ్డుకున్న టీడీపీ నేతలను అరెస్టు చేస్తారాంటూ 6వ పట్టణ పోలీసులపై తెలుగుదేశంపార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ధ్వజమెత్తారు, శనివారం 13వ డివిజనులో కాలువ మీద నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిని అడ్డుకునేందుకు వెళ్ళిన టీడీపీ నేతలను బాలాజీనగర్ పోలీసుస్టేషన్ సిఐ నాయక్ అరెస్టు చేసి స్టేషన్‌కి తీసుకెళ్ళాడు. అక్కడ పోలీసులకు టీడీపీ నేతలకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ తరుణంలో సిఐ రాములునాయక్ టీడీపీ నేతలను బూతులు తిడుతున్న సమయంలో కోటం రెడ్డి.శ్రీనివాసులురెడ్డి పిఏ చైతన్య తన సెల్‌ఫోన్‌తో ఆ వీడియోలను చిత్రీకరిస్తుండగా సిఐ ఫోను లాక్కుని పగులకొట్టి అక్కడ ఉన్న అందరిని అరెస్టు చేశాడు. ఈ విషయం తెలుసుకున్న కోటంరెడ్డి హుటాహుటిన 6వ పట్టణ పోలీసుస్టేషన్‌కు చేరుకోవడంతో విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు పోలీసుస్టేషన్‌కు భారీ సంఖ్యలో చేరుకున్నారు. పోలీసుస్టేషన్‌లో కొద్దిసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది.

## భారత ప్రభుత్వం
## రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ
# ప్రకటన

న్యూ ఢిల్లీ 02, ఫిబ్రవరి 2023

S.O. 524(E) దిగువ షెడ్యులులో తెలిపిన సంక్షిప్త వివరణ గల భూమి ప్రజాహిత కార్యాలకు అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అనంతపురము జిల్లాలో కి.మీ. 0/000 నుండి కి.మీ. 7/750 వరకు (తాడిపత్రి బైపాస్) జాతీయ రహదారి సంఖ్య 67 అనగా జాతీయ రహదారి సంఖ్య 67 యొక్క కి.మీ. 467/000 వద్ద ప్రారంభమై జాతీయ రహదారి సంఖ్య 544డి యొక్క కి.మీ. 64/000 వద్ద ముగుస్తుంది. నిర్మాణం (వెడల్పు చేయుట / నాలుగు వరుసలు వగైరా) నిర్వహణ, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ కొరకు కావలసి ఉన్నదని భావించిన తర్వాత రహదార్ల చట్టం 1956 (48 ఆఫ్ 1956) (ఇకపై సదరు చట్టంగా పిలువబడుతుంది) యొక్క సెక్షన్ 3ఎ సబ్‌సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ కేంద్రప్రభుత్వం సదరు పని కోసం సదరు భూమిని సేకరించాలని యోచిస్తున్నట్లు ప్రకటిస్తోంది.

సదరు భూమి విషయంలో ఆసక్తిగల ఏ వ్యక్తి అయినా అధికారికి రాజపత్రంలో ఈ ప్రకటన వెలువడిన తేది నుంచి ఇరువై ఒక్క రోజుల్లోగా సదరు చట్టంలోని సెక్షన్ 3సి లో సబ్‌సెక్షన్ (1) క్రింద సదరు పనికోసం సదరు భూమి వాడకానికి ఆక్షేపణలను లేవనెత్తవచ్చును.

అట్టి ప్రతి ఆక్షేపణను వ్రాత పూర్వకంగా సమర్థప్రాధికారికి అంటే సంయుక్త కలెక్టర్, అనంతపురము వారికి తెలియచేయాలి. దాని కారణాలు పేర్కొనాలి. స్వయంగా లేదా లీగలు ప్రాక్టీషనర్ ద్వారా విచారించబడే అవకాశం సమర్థప్రాధికారి ఆక్షేపణదారుకు ఇస్తారు. అట్టి తదుపరి విచారణ, ఏమైనా ఉంటే తర్వాత, సమర్థప్రాధికారి అవసరమని భావించిన విధంగా ఉత్తర్వు ద్వారా ఆక్షేపణలను అనుమతించవచ్చును లేదా అనుమతించకపోవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 3సి సబ్సెక్షన్ (2) కింద సమర్థప్రాధికారి చేసిన ఏ ఉత్వర్వు అయినా తుది ఉత్తర్వుగా ఉంటుంది. ఈ ప్రకటన కిందకు వచ్చే భూమి ప్లాను, భూమి ఇతర వివరాలు లభిస్తాయి. వాటిని సమర్థప్రాధికారి కార్యాలయంలో అట్టి ఆసక్తి గల వ్యక్తులు తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యులు-3A

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురము జిల్లాలో కి.మీ.0/000 నుండి కి.మీ.7/750 వరకు (తాడిపత్రి బైపాస్) జాతీయ రహదారి సంఖ్య.67 అనగా జాతీయ రహదారి సంఖ్య.67 యొక్క కి.మీ.467/000 వద్ద ప్రారంభమై జాతీయ రహదారి సంఖ్య.544D యొక్క కి.మీ.64/000 వద్ద ముగుస్తుంది (వెడల్పు చేయుట/నాలుగు వరుసలు వగైరా) నిర్వహణ, మేనేజ్ మెంట్ మరియు ఆపరేషన్ గల ప్రతిపాదితదారిలో కట్టడంతో లేదాకట్టడం లేకుండా ఉన్న భూమి యొక్క సంక్షిప్త వివరణ.

| రాష్ట్రం: ఆంధ్ర ప్రదేశ్ | | | జిల్లా: అనంతపురము | | |
|---|---|---|---|---|---|
| క్రమ సంఖ్య | సర్వే / ప్లాట్ నెంబర్ | భూమిరకం | భూమియొక్క స్వభావం | సేకరించేవిస్తీర్ణం (ఎకరాలు) | సేకరించే విస్తీర్ణం (హెక్టార్లు) |
| తాలూకా: తాడిపత్రి | | | | | |
| గ్రామం: చుక్కలూరు | | | | | |
| 1 | 129-C1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0200000 (ఎకరాలు) | 0.0080939 |
| 2 | 130-I3B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0299999 (ఎకరాలు) | 0.0121408 |
| 3 | 130-J3B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0900000 (ఎకరాలు) | 0.0364225 |
| 4 | 132-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 2.2899990 (ఎకరాలు) | 0.9267503 |
| 5 | 133-B2B | ప్రభుత్వం | కెనాల్ | 0.1600000 (ఎకరాలు) | 0.0647511 |
| 6 | 133-C2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0600001 (ఎకరాలు) | 0.0242817 |
| 7 | 133-D2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2099999 (ఎకరాలు) | 0.0849858 |
| 8 | 133-E2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.9300004 (ఎకరాలు) | 0.3763658 |
| 9 | 133-F1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.8200013 (ఎకరాలు) | 0.3318495 |
| 10 | 133-F3B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0400001 (ఎకరాలు) | 0.0161878 |
| 11 | 133-G1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.6000008 (ఎకరాలు) | 0.2428167 |
| 12 | 133-G2A | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2400001 (ఎకరాలు) | 0.0971267 |
| 13 | 133-G3A | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 14 | 135-A1B | ప్రభుత్వం | వంక | 2.3900010 (ఎకరాలు) | 0.9672197 |
| 15 | 135-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1700001 (ఎకరాలు) | 0.0687981 |
| 16 | 142-1A | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2400001 (ఎకరాలు) | 0.0971267 |
| 17 | 884-A1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2099999 (ఎకరాలు) | 0.0849858 |
| 18 | 884-A2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1700001 (ఎకరాలు) | 0.0687981 |
| 19 | 884-A3B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3299996 (ఎకరాలు) | 0.1335492 |
| 20 | 884-A4B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3099993 (ఎకరాలు) | 0.1254553 |
| 21 | 884-B1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2000000 (ఎకరాలు) | 0.0809389 |
| 22 | 884-B2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1300001 (ఎకరాలు) | 0.0526103 |
| 23 | 884-B3B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1199999 (ఎకరాలు) | 0.0485633 |
| 24 | 884-B4B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3099993 (ఎకరాలు) | 0.1254553 |
| 25 | 885-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.6999997 (ఎకరాలు) | 0.2832861 |
| 26 | 886-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2200000 (ఎకరాలు) | 0.0890328 |
| 27 | 886-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2299999 (ఎకరాలు) | 0.0930797 |
| 28 | 886-C2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3299996 (ఎకరాలు) | 0.1335492 |
| 29 | 886-D2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1399999 (ఎకరాలు) | 0.0566572 |
| 30 | 887-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1199999 (ఎకరాలు) | 0.0485633 |
| 31 | 888-C2 | ప్రభుత్వం | తేపు | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 32 | 889-2 | ప్రభుత్వం | వాగు | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 33 | 894-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| గ్రామం: గంగాదేవి పల్లె | | | | | |
| 1 | 343-D2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 2 | 343-F2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0299999 (ఎకరాలు) | 0.0121408 |
| 3 | 343-H2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0499999 (ఎకరాలు) | 0.0202347 |
| 4 | 343-H3B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 5 | 345-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 6 | 345-B1A | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0200000 (ఎకరాలు) | 0.0080939 |
| 7 | 345-B2A | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0200000 (ఎకరాలు) | 0.0080939 |
| 8 | 345-B3A | ప్రభుత్వం | జి-పి. వి.ఎస్.పి | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| గ్రామం: కావేరి సముద్రం | | | | | |
| 1 | 216-A2B | ప్రైవేటు | జి-డి పట్టా | 1.0900000 (ఎకరాలు) | 0.4411170 |
| 2 | 216-B1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1199999 (ఎకరాలు) | 0.0485633 |
| 3 | 216-B2B | ప్రభుత్వం | కెనాల్ | 0.5199997 (ఎకరాలు) | 0.2104411 |
| 4 | 216-B3B | ప్రైవేటు | జి-డి పట్టా | 1.1500010 (ఎకరాలు) | 0.4653986 |
| 5 | 216-C1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.6599992 (ఎకరాలు) | 0.2670983 |
| 6 | 216-C2A | ప్రభుత్వం | కెనాల్ | 0.0900000 (ఎకరాలు) | 0.0364225 |
| 7 | 254-A1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0299999 (ఎకరాలు) | 0.0121408 |
| 8 | 255-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.5700004 (ఎకరాలు) | 0.2306758 |
| 9 | 256-1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3600000 (ఎకరాలు) | 0.1456900 |
| 10 | 257-A2 | ప్రభుత్వం | జి-పి రస్తా | 0.5400000 (ఎకరాలు) | 0.2185350 |
| 11 | 258-2 | ప్రైవేటు | దేవాదాయ భూమి | 1.0000010 (ఎకరాలు) | 0.4046945 |
| 12 | 259-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 2.2400010 (ఎకరాలు) | 0.9065156 |
| 13 | 259-B1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 14 | 260-1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2299999 (ఎకరాలు) | 0.0930797 |
| 15 | 261-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.9800011 (ఎకరాలు) | 0.3966010 |
| 16 | 280-2 | ప్రభుత్వం | రాళ్ళ గుట్ట | 0.4000005 (ఎకరాలు) | 0.1618778 |
| 17 | 280-4 | ప్రభుత్వం | రాళ్ళ గుట్ట | 1.0800000 (ఎకరాలు) | 0.4370700 |
| క్రమ సంఖ్య | సర్వే / ప్లాట్ నెంబర్ | భూమిరకం | భూమియొక్క స్వభావం | సేకరించేవిస్తీర్ణం (ఎకరాలు) | సేకరించే విస్తీర్ణం (హెక్టార్లు) |
| 18 | 281-A1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0299999 (ఎకరాలు) | 0.0121408 |
| 19 | 282-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 20 | 283-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 1.0000010 (ఎకరాలు) | 0.4046945 |
| 21 | 284-B1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1300001 (ఎకరాలు) | 0.0526103 |
| 22 | 284-B2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0900000 (ఎకరాలు) | 0.0364225 |
| 23 | 284-C2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.8499993 (ఎకరాలు) | 0.3439903 |
| 24 | 284-D1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3800003 (ఎకరాలు) | 0.1537839 |
| 25 | 285-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7099998 (ఎకరాలు) | 0.2873331 |
| 26 | 285-B1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.5800005 (ఎకరాలు) | 0.2347228 |
| 27 | 285-B2A | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0700000 (ఎకరాలు) | 0.0283286 |
| 28 | 285-C1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0600001 (ఎకరాలు) | 0.0242817 |
| 29 | 290-A1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2899990 (ఎకరాలు) | 0.1173614 |
| 30 | 661-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.6400014 (ఎకరాలు) | 0.2590049 |
| 31 | 661-B1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3099993 (ఎకరాలు) | 0.1254553 |
| 32 | 661-C1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1399999 (ఎకరాలు) | 0.0566572 |
| 33 | 662-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3700001 (ఎకరాలు) | 0.1497369 |
| 34 | 662-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 1.3500010 (ఎకరాలు) | 0.5463375 |
| 35 | 663-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.8299990 (ఎకరాలు) | 0.3358964 |
| 36 | 668-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 37 | 697-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.6400014 (ఎకరాలు) | 0.2590045 |
| 38 | 697-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 1.2199990 (ఎకరాలు) | 0.4937272 |
| 39 | 730-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 1.5000010 (ఎకరాలు) | 0.6070417 |
| 40 | 731-A1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1000001 (ఎకరాలు) | 0.0404695 |
| 41 | 731-A2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.6400014 (ఎకరాలు) | 0.2590045 |
| 42 | 731-A3B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7600005 (ఎకరాలు) | 0.3075678 |
| 43 | 731-B1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.4999994 (ఎకరాలు) | 0.2023472 |
| 44 | 732-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0800001 (ఎకరాలు) | 0.0323756 |
| 45 | 732-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7700007 (ఎకరాలు) | 0.3116147 |
| 46 | 732-C2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2600011 (ఎకరాలు) | 0.1052206 |
| 47 | 733-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1500001 (ఎకరాలు) | 0.0607042 |
| 48 | 758-D2 | ప్రైవేటు | జి-డి పట్టా | 1.7399990 (ఎకరాలు) | 0.7041684 |
| 49 | 759-2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.9600008 (ఎకరాలు) | 0.3885067 |
| 50 | 759-3B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 51 | 759-4B | ప్రైవేటు | జి-డి పట్టా | 1.6500000 (ఎకరాలు) | 0.6677459 |
| 52 | 759-5B | ప్రైవేటు | జి-డి పట్టా | 1.2300000 (ఎకరాలు) | 0.4977742 |
| క్రమ సంఖ్య | సర్వే / ప్లాట్ నెంబర్ | భూమిరకం | భూమియొక్క స్వభావం | సేకరించేవిస్తీర్ణం (ఎకరాలు) | సేకరించే విస్తీర్ణం (హెక్టార్లు) |
| 53 | 762-A1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.9700009 (ఎకరాలు) | 0.3925536 |
| 54 | 851-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7600005 (ఎకరాలు) | 0.3075678 |
| గ్రామం: పులి ప్రొద్దుటూరు | | | | | |
| 1 | 132-A1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0700000 (ఎకరాలు) | 0.0283286 |
| 2 | 132-A2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0200000 (ఎకరాలు) | 0.0080939 |
| 3 | 132-B1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0700000 (ఎకరాలు) | 0.0283286 |
| 4 | 132-B2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2400001 (ఎకరాలు) | 0.0971267 |
| 5 | 133-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.9000000 (ఎకరాలు) | 0.3642250 |
| 6 | 133-B1B | ప్రైవేటు | జి-డి పట్టా | 1.0000010 (ఎకరాలు) | 0.4046945 |
| 7 | 134-1A | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0400001 (ఎకరాలు) | 0.0161878 |
| 8 | 135-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 1.7000010 (ఎకరాలు) | 0.6879806 |
| 9 | 138-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.8799997 (ఎకరాలు) | 0.3561311 |
| 10 | 138-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.8799997 (ఎకరాలు) | 0.3561311 |
| 11 | 138-C2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.6799994 (ఎకరాలు) | 0.2751922 |
| 12 | 138-D1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0800001 (ఎకరాలు) | 0.0323756 |
| 13 | 149-2 | ప్రభుత్వం | కుంట | 0.0200000 (ఎకరాలు) | 0.0080939 |
| 14 | 150-2 | ప్రభుత్వం | కుంట | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 15 | 275-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.6599992 (ఎకరాలు) | 0.2670983 |
| 16 | 276-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7200000 (ఎకరాలు) | 0.2913800 |
| 17 | 276-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7300001 (ఎకరాలు) | 0.2954270 |
| 18 | 276-C2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.6799994 (ఎకరాలు) | 0.2751922 |
| 19 | 276-D2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7300001 (ఎకరాలు) | 0.2954270 |
| 20 | 280-A1A | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1199999 (ఎకరాలు) | 0.0485633 |
| 21 | 281-C2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7500004 (ఎకరాలు) | 0.3035208 |
| 22 | 281-C3B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.8299990 (ఎకరాలు) | 0.3358964 |
| 23 | 281-D2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1500001 (ఎకరాలు) | 0.0607042 |
| 24 | 281-E2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 25 | 281-F2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.4000005 (ఎకరాలు) | 0.1618778 |
| 26 | 281-G2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3800003 (ఎకరాలు) | 0.1537839 |
| 27 | 282-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2400001 (ఎకరాలు) | 0.0971267 |
| 28 | 284-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0499999 (ఎకరాలు) | 0.0202347 |
| 29 | 284-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2099999 (ఎకరాలు) | 0.0849858 |
| 30 | 284-C2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3600000 (ఎకరాలు) | 0.1456900 |
| 31 | 291-C2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3499999 (ఎకరాలు) | 0.1416431 |
| 32 | 291-D1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1399999 (ఎకరాలు) | 0.0566572 |
| 33 | 291-D2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1100000 (ఎకరాలు) | 0.0445164 |
| 34 | 292-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7200000 (ఎకరాలు) | 0.2913800 |
| 35 | 292-B1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3900004 (ఎకరాలు) | 0.1578308 |
| 36 | 292-B2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2999992 (ఎకరాలు) | 0.1214083 |
| 37 | 292-B3B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2700012 (ఎకరాలు) | 0.1092675 |
| గ్రామం: సజ్జలదిన్నె | | | | | |
| 1 | 1453-1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1600000 (ఎకరాలు) | 0.0647511 |
| 2 | 1462-2B1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 3 | 1463-2A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0299999 (ఎకరాలు) | 0.0121408 |
| 4 | 1469-2B1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0200000 (ఎకరాలు) | 0.0080939 |
| 5 | 1470-2B1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 6 | 1514-1A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 7 | 1515-1A1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1100000 (ఎకరాలు) | 0.0445164 |
| 8 | 1516-1A | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2500010 (ఎకరాలు) | 0.1011736 |
| 9 | 1517-1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3800003 (ఎకరాలు) | 0.1537839 |
| 10 | 1518-A1B | ప్రైవేటు | జి-డి పట్టా | 1.5000010 (ఎకరాలు) | 0.6070417 |
| 11 | 1519-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 1.1000000 (ఎకరాలు) | 0.4451639 |
| 12 | 1520-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 1.1400010 (ఎకరాలు) | 0.4613517 |
| 13 | 1523-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3299996 (ఎకరాలు) | 0.1335492 |
| 14 | 1524-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0700000 (ఎకరాలు) | 0.0283286 |
| 15 | 1524-C1A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.9100001 (ఎకరాలు) | 0.3682720 |
| 16 | 1524-D1A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3099993 (ఎకరాలు) | 0.1254553 |
| 17 | 1528-1A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0499999 (ఎకరాలు) | 0.0202347 |
| 18 | 1529-A1A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0299999 (ఎకరాలు) | 0.0121408 |
| 19 | 1530-1A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0200000 (ఎకరాలు) | 0.0080939 |
| 20 | 1531-B1A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0200000 (ఎకరాలు) | 0.0080939 |
| | | | మొత్తం | 67.2200 | 27.2036 |

[ఫైల్. సంఖ్య. RW/NH-12037/11/2022-23/AP/South-I, Date18.04.2022/3A]
రాజీవ్ గుప్తా, డైరెక్టర్

# అన్నదాతకు కరెంటు ఘోష

తెలంగాణలో అన్నదాతలను కరెంటు కష్టాలు వెంటాడుతున్నాయి. ప్రస్తుతం యాసంగి సాగులో బిజీగా ఉన్నరైతులకు ఒకవైపుకరెంటు కోతలు మరోవైపు అదనపు ఆర్థికభారాలవడ్డన, ఇంకోవైపు కాలిపోతున్న పంప్‌సెట్లు, పాడవుతున్న ట్రాన్స్ఫర్మర్లు, వంగిపోయిన స్తంభాలు, ఊగిసలాడే కరెంటు తీగలు రైతులను సమస్యల వలయంలోకి నెట్టివేస్తున్నాయి. వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను ఇస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా, క్షేత్రస్థాయిలో అధికారులు దాన్నిఅమలు చేయడంలేదు. రోజులో గంటల తరబడి వ్యవసాయానికి త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా చేయకుండా కోత పెడుతుండడంతో మోటార్ బోర్ల కింద నీరందక పంటలు ఎండిపోతున్నాయి. విద్యుత్ కోతలతో రాష్ట్రంలో యాసంగి పంటల సాగుకు ముప్పువాటిల్లే పరిస్థితులు ఉత్పన్నంకావడంతో వ్యవసాయానికి కోతలు లేకుండా విద్యుత్ ఇవ్వాలనే డిమాండ్ పెరుగుతోంది. క్షేత్రస్థాయిలో సమస్యలను అధికారులు పట్టించుకోకపోవడంతో కరెంటు కోతలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలో రైతులు పెద్దఎత్తున ధర్నాలు, రాస్తారోకో, విద్యుత్ కార్యాలయాల ముట్టడి, విద్యుత్‌శాఖ అధికారులను నిర్భంధించడం, ఆందోళనలు చేస్తున్నారు. కాగా వర్షాకాలంవస్తే విద్యుత్ తీగలతో ప్రజలు, జీవాల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. విద్యుత్ షాక్‌కు గురై ఏటా వందల సంఖ్యలో ప్రజలు, మూగజీవాలు మృత్యువాత పడుతూ వారి కుటుంబాల్లో తీవ్రవిషాదాన్ని మిగుల్చుతున్నాయి. ఇక విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. గుత్తేదారులదే ఇష్టారాజ్యం కావడంతో వారికి కాసులవర్షం కురిపిస్తోంది. సబ్‌స్టేషన్ల నిర్వహణ, మరమ్మత్తు పనులు, స్తంభాల ఏర్పాటులో ప్రమాణాలు పాటించకపో వడం వంటి వాటితో విద్యుత్ సంస్థల కంటే రైతులకే ఆర్థిక భారంగా ఎక్కువగా తయారైంది. బోరుబావులకు కరెంటు కనెక్షన్‌ల కోసం దరఖాస్తు చేసుకుని కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా ఫలితం మాత్రం కనిపించడం లేదు.

**సిహెచ్ వి వి రఘుబాబు**

రాష్ట్రంలో వ్యవసాయానికి సరఫరా చేసే విద్యుత్ పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది. సమర్థవంతంగా విద్యుత్‌ను సరఫరా చేయకపోవడం రైతుల పాలిట అశనిపాతమైంది. ప్రధానంగా ప్రస్తుతం యాసంగి సీజను ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో వేసవి ప్రారంభం కాకుండానే కరెంటు కోతలు రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కరెంటు కోతలతో పాటు, కాల్వల ద్వారా అందక, బావులు, బోరుబావుల్లో అడుగంటిన నీటి ఊటలు వెరసి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయి. పొలాలకు సరిపడా నీరు సరఫరాకాక పంటలు ఎండిపోతున్నాయి. ఈ పంటలు కాపాడుకునేందుకు అన్నదాతలు భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు. పంటలకు 24 గంటల పాటు కరెంటు సరఫరా చేస్తున్నట్లు ప్రకటిస్తున్నా క్షేత్రస్థాయిలో ఇష్టారాజ్యంగా కోత విధిస్తున్నారు. రాష్ట్రంలో పీక్ డిమాండ్ 17వేల మెగావాట్లు ఉన్నా కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామని ప్రకటించిన అధికారులు, ఇప్పుడు 12నుండి 13 వేల మెగావాట్ల డిమాండ్‌కే కోతలు పెడుతున్నారు. వివిధ జిల్లాల్లో ఎక్కడా 24 గంటల పాటు కరెంట్ సరఫరా కావడం లేదు. పలుప్రాంతాల్లో 6 నుండి 13 గంటలు, మరికొన్ని జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో పగటి పూట 5గంటలు మాత్రమే కరెంటు సరఫరా చేస్తున్నారు. రాత్రిపూట కూడా కలిపితే రోజుకు 8నుండి 10 గంటలు దాటడం లేదు. మరోపక్క విద్యుత్ అధికారులు జిల్లా, మండలవారీగా వాట్సాప్ గ్రూప్‌లు క్రియేట్ చేసి రోజూ ఏ సమయానికి, ఏ ఫీడర్‌కు కరెంటు ఇవ్వాలి, ఎప్పుడు బంద్ చేయాలి అనే సమాచారాన్ని అధికారులు మెసేజ్ చేస్తున్నారు. ఫోన్‌కు మెసేజ్ వస్తేనే కరెంట్ సరఫరా చేస్తున్నామని, సప్లయ్ బంద్ చేయాలని మెసేజ్ వస్తే బంద్ చేస్తున్నట్లు ఏఈలు, లైన్‌మెన్లు చెబుతున్నారు. దీంతో బోర్లు, పంపులు నడవక వరి, మిర్చి, మొక్కజొన్న, కూరగాయలు తదితర తోటలు ఎండిపోతున్నాయి. కరెంటు కోతలతో పంటలు ఎండిపోతున్న క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లోని రైతులు సబ్ స్టేషన్లముట్టడి, అధికారుల నిర్బంధం, రాస్తారోకో, ధర్నాలు చేస్తున్నారు. పంటలను కాపాడుకునేందుకు గత్యంతరం లేని పరిస్థితుల్లో విద్యుత్ అధికారులను నిర్బంధిస్తున్నారు. పంట చేలకు కరెంటు ఇవ్వాలని జగిత్యాల జిల్లాలో రైతులు ధర్నా, ఆందోళనలు చేశారు. పంటలకు కనీసం 8 గంటలు కూడా కరెంట్ సరఫరా చేయకపోవడంతో, కళ్లముందే పంటలు ఎండిపోతున్నా పట్టించుకోరా అంటూ ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలో రైతులు అంతరాష్ట్ర రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. గద్వాల జిల్లా గట్టుమండల సబ్ స్టేషన్‌ను రైతులు ముట్టడించారు. హన్మకొండ జిల్లా ఐనవోలు సబ్ స్టేషన్ ఎదుట రైతులు ధర్నాచేశారు. కొత్తగూడెంజిల్లా ఇల్లందు మండ



లంలోని కొమరారం సబ్‌స్టేషన్, రంగారెడ్డి జిల్లా తలకొండపల్లిలో రైతులు విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడించారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో పంటలకు సరిపోయినంతగా కరెంటు ఇవ్వకుండా బిల్లులకు ఎలా వస్తారంటూ విద్యుత్ అధికారులను నిర్బంధించారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో వ్యవసాయానికి ఇష్టారాజ్యంగా కోతలు పెడుతున్నారని, పొలాలు ఎండిపోతూ, మరోపక్క మోటార్లు కూడా కాలిపోతున్నాయని రైతులు విద్యుత్ కార్యాలయం ముందు బైఠాయించారు. ఇక వివిధ చార్జీల పేరుతో విద్యుత్ శాఖ రైతులపై భారాలు మోపుతోంది. కస్టమర్ సర్వీస్ చార్జీల పేరుతో వ్యవసాయ పంప్ సెట్లకు విద్యుత్ పంపిణీ సంస్థలకు (డిస్కంలు) చెందిన అధికారులు కరెంట్ సరఫరాను కట్ చేస్తున్నారు. అంతేకాకుండా వ్యవసాయ పంప్ సెట్‌ల వివరాలను సంబంధిత రైతుల ఇంటి కనెక్షన్‌ల వివరాలతో అనుసంధానం చేస్తున్నారు. పాత బకాయిలతో సహా చెల్లించకపోతే ఇంటికి వచ్చే కరెంట్ బిల్లుకు లింక్ చేసి బలవంతంగా వసూలు చేస్తున్నారు. బావుల దగ్గరికి వెళ్లి మోటర్ల ఫ్యూజులు పీక్కుపోతున్నారు. ట్రాన్‌ఫార్మర్ల వద్దకు కరెంట్ రాకుండా సబ్ స్టేషన్ల వద్దే ఫీడర్లను బంద్ చేస్తున్నారు. ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ పరిధిలో మొత్తం 27.13 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటికి గాను ఏడాదికి ఒక వ్యవసాయ మోటార్ పంప్ సెట్‌పై కస్టమర్ సర్వీసు చార్జీల కింద 360 రూపాయలు వసూలు చేయాల్సి ఉండగా, పలుజిల్లాల్లో ఇష్టారాజ్యంగా తీసుకుంటున్నారు. ఒక చోట 500 రూపాయలు, మరో చోట 600 రూపాయలు, ఇంకొన్ని చోట్ల 700 ఇలా లెక్కా పత్రం లేకుండా కొందరు సిబ్బంది సర్వీసు చార్జీలను వసూలు చేస్తున్నారు. వీటిని చెల్లించకుంటే వాటితో పాటు, సంబంధిత ఇంటి కరెంట్‌ను కూడా నిలుపుదల చేస్తున్నారు. కాగా విద్యుత్ తీగలతో ప్రజలు, జీవాల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. విద్యుత్‌షాక్‌కు గురై ఏటావందలసంఖ్యలో ప్రజలు, మూగజీవాలు మృత్యువాత పడుతూ వారి కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని మిగుల్చుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 2017 నుండి 2022 మధ్య కాలంలో దాదాపు 5,800 మూగ జీవాలు విద్యుత్ ప్రమాదాల్లో చనిపోయాయి. ఒక్క కొత్తగూడెం జిల్లాలోనే 2020-21 సంవత్సరంలో జరిగిన విద్యుత్ ప్రమాదాల్లో 79పశువులు, 29మంది వ్యక్తులు మృత్యువాత పడ్డారు. ఇదే సంవత్సరంలో ఎన్పీడీసీఎల్ పరిధిలోని 5 ఉమ్మడి జిల్లాల్లో విద్యుత్ తీగలు, స్తంభాలు విరిగిపోవడం, ఎర్తింగ్‌లు సక్రమంగా లేకపోవడం తదితర కారణాలతో 175 మంది రైతులు, ఇతరులు మరణించగా, మరో 471 మూగ జీవాలు బలియ్యాయి. కరెంట్ తీగలు తెగిపోవడం, స్తంభాలు విరిగిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం, ఎర్తింగ్‌లు సక్రమంగా లేకపోవడం వంటి లోపాలు ప్రతీరోజూ ఎక్కడో చోట ఏర్పడుతున్నాయి. పొలం పనులకు వెళితే విద్యుత్ స్తంభం ఎప్పుడుపడిపోతుందో, ఏ తీగలు తగిలి మృత్యువాత పడతారో తెలియని పరిస్థితి ఉంది. తక్కువ ఎత్తులో హైటెక్షన్, లోటెక్షన్ విద్యుత్ తీగలు వేలాడడం, తెగిపోవడం, స్తంభాలు వంగిపోవడం, విరిగిపోవడం, ఎర్తింగ్ నిర్వహణ సక్రమంగా లేకపోవడం, స్తంభాలకు సపోర్టుగా ఉండే స్టే వైర్లకు కరెంటు సరఫరా కావడం, రక్షణ లేని ట్రాన్స్‌ఫార్మర్లు వంటి వాటితో 70శాతానికి పైగా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. స్తంభాలు నేలకొరగడానికి సిద్ధంగా ఉన్నా పట్టించుకోవడం లేదు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సరఫరా చేసే ఎల్‌టీ తీగలు చేతికి అందే ఎత్తులో ఉండడంతో పరిసర ప్రాంత రైతులు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనన్న ఆందోళనతో బిక్కుబిక్కుమంటూ వ్యవసాయం చేస్తున్నారు. ఇక ముందస్తు చర్యలు లేకపోవడంతో హైదరాబాద్‌లో గాలివానలకు ప్రతీసారీ విద్యుత్ వ్యవస్థ వణికిపోతోంది. చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ తీగలు తెగిపోవడం, స్తంభాలు విరిగిపడిపోతున్నాయి. ఇక వ్యవసాయం నిమిత్తం బోరు బావులకు కరెంటు కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే కన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు ఉన్నావిద్యుత్ పంపిణీ సంస్థలు వాటిని పట్టించుకోవడం లేదు. దరఖాస్తు చేసుకుని కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వస్తోంది. కాగా విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. సబ్ స్టేషన్ల నిర్వహణ, మరమ్మతు పనులు, స్తంభాల ఏర్పాటులో ప్రమాణాలు పాటించకపోవడం వంటివాటితో అటు విద్యుత్ సంస్థకు, ఇటు రైతులకు ఆర్థిక భారంగా తయారైంది. రైతు నుండి సొమ్ము కట్టించుకుంటూ విద్యుత్ స్తంభాల ఏర్పాటు, నిర్వహణలో శాస్త్రీయ ప్రమాణాలను గాలికి వదలివేస్తున్నారు. స్తంభాలు వేసే సమయంలో 4.5 అడుగుల నుండి 5 అడుగుల లోతువరకూ గుంతలు తవ్వాలనే నిబంధనలు పాటించడం లేదు. నేల స్వభావాన్ని బట్టి అవసరమైతే సిమెంట్, కంకరతో గుంతలను పటిష్టంగా చేసి వాటిని పూడ్చాల్సి ఉన్నా వాటిని పట్టించుకోవడం లేదు. విద్యుత్ లైన్ల నిమిత్తం దరఖాస్తు చేసుకున్నప్పుడు అదనపు స్తంభాలు సరఫరా చేయకపోవడంతో ఉన్న వాటితోనే సరిపెట్టుతుండడంతో వాటి మధ్య దూరం పెరిగి తీగలు నేలకు వేలాడుతుండడం మామూలు అయిపోయింది. ఇష్టం వచ్చిన తీరులో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా తీగలను కూడా కిందికి వేలాడేలా వదలివేస్తున్నారు. ఫలితంగా స్వల్ప కాలంలోనే ప్రధానంగా స్తంభాలు వంగిపోవడం, తీగలు కిందికి వేలాడుతూ రైతులకు ఆర్థిక భారం పెరగడమే కాకుండా, విద్యుత్ ప్రమాదాలు జరిగి రైతుల ప్రాణాల మీదకు వస్తోంది. ప్రాణాలు కోల్పోతున్నారు. ●

---

కాశ్మీర్

# లాభం ఎంత?

నడక మారింది.. నడత కూడా మారింది. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేసిన సుదీర్ఘయాత్రతో రాహుల్‌గాంధీ ఆలోచనా విధానం కూడా చాలా మారినట్లే కనిపించింది. శ్రీనగర్‌లోని లాల్‌చౌక్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి బహిరంగ సభలో ప్రసంగించడంతో గత సోమవారం (30,జనవరి)తో ఆయన తలపెట్టిన యాత్ర పూర్తయింది. గత ఐదు నెలలుగా పన్నెండు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలతో కలిపి దాదాపు 4,100 కి.మీ సుదీర్ఘంగా నడక సాగించారు. కాశ్మీర్ దాకా ఆయన వచ్చేసరికి చాలామార్పు కనిపించిందనే చెప్పాలి. అయితే ఈ యాత్రవల్ల రాహుల్ ఇమేజ్ పెరిగిందా, కాంగ్రెస్ ఇమేజ్ పెరిగిందా? అన్నది ఆలోచించవలసి ఉంది. ఆయన సమస్యల గరించి పెద్దగా పట్టించుకోరనీ, కాంగ్రెస్ ఎన్నో కష్టాలలో ఉన్నప్పటికి దానిని కాపాడే చర్యలు ఆయన తీసుకోవడంలేదనీ గట్టిగా విమర్శించే వారున్నారు. అనారోగ్యంతో ఉన్నా, శ్రీమతి సోనియా గాంధీ తీసుకొనే చొరవకూడా రాహుల్‌లో కనిపించదనే విమర్శలు కూడా ఉన్నాయి. అయితే రాహుల్ జరిపిన ఈసుదీర్ఘ పాదయాత్రతో ఆ రెండు విమర్శలకు తొలుత ఆయన సమాధానం చెప్పినట్లయింది. భారత్‌జోడో యాత్రపేరుతో తాను జరిపిన ఈ పాదయాత్ర తనకెన్నో పాఠాలునేర్పిందనీ, అనేక రాష్ట్రాలలో స్థానికప్రజలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలను తాను అర్థంచేసుకోగలిగాననీ ఆయనే చెప్పడాన్ని బట్టి భవిష్యత్తులో ఆయనతీసుకొనే చర్యలకు, చేపట్టే కార్యక్రమాలకు ఇదిపునాది వేస్తుందని భావించవచ్చు. నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్, జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రిఅయిన షరూక్‌అబ్దుల్లా మరో అడుగు ముందుకువేసి రాహుల్‌ను ఆదిశంకరాచార్యతో పోల్చడంవిడ్డూరమే అయినా, దానిలో ఒకఅంశాన్ని మాత్రం ఒప్పుకోవలసి వస్తుంది.. రాహుల్ నడకపై కొన్ని సంస్థలు జరిపిన సర్వేల ప్రకారం పార్టీ ఇమేజ్ కంటె రాహుల్ ఇమేజ్ ఓ30 శాతందాకా పెరిగినట్లే కనిపి స్తుంది. పార్టీఇమేజ్ తగినంతగా పెరగలేదనే ఈ సర్వే లు చెబుతున్నాయి. రాహుల్ పాదయాత్ర మధ్యప్రదేశ్

**ఎ.వి.వి ప్రసాద్**

దాటి ముందుకు వచ్చేసరికి పార్టీలోని కుమ్ములాటలు బహిర్గతమయ్యాయి. తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఎపివరకు అంతా సజావుగానే సాగినా, మహారాష్ట్రలో కూడా అక్కడ క్కడ అపస్వరాలు విని పించాయి. రాజస్థాన్ చేరేసరికి అవి మరింత ఎక్కువయ్యాయి. రాజేష్ పైలట్, అశోక్ గెహ్లాట్ వర్గాలపోరు ప్రభావం రాహుల్ యాత్రపై కూడా కనిపించింది. అయితే పార్టీ ఇమేజ్‌కు మరింత దెబ్బ తగలకుండా ఆయన ఆ రాష్ట్రాన్ని దాటి ముందుకు వెళ్లారు. పార్టీలో పెరిగి



రాహుల్‌గాంధీ

పోయిన అంతర్గత కలహాల ప్రభావం ఇలా మరికొన్ని రాష్ట్రాలలో కూడా కనిపించింది. తొలుత పరిష్కరించవలసిన ప్రధాన సమస్య ఇది. రాహుల్ యాత్ర జరుగుతుండగా హిమాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ ఖాతాలోకి చేరింది. ఆ విజయంలో రాహుల్ పాత్ర ఎంతన్నది త్వరలో జరిగే మూడు రాష్ట్రాలు, తర్వాత మరోఆరురాష్ట్రాలలో జరిగే ఎన్నికల ఫలితా లనుబట్టి విశ్లేషించవలసి ఉంది. ఏపాదయాత్ర లక్ష్య మైనా, అంతిమంగా ఎన్నికల్లో గెలుపేగనుక, త్వరలో జరిగే ఎన్నికల ఫలితాలను బట్టి అంచనా వేయవలసి ఉంటుంది. రాహుల్ పార్టీని ఎంత సమైక్య పరచగలిగా రన్నదే ఈ యాత్ర నుంచి కలుగుతున్న సందేహం. ఆయన పర్యటనలో పార్టీయేతర వ్యక్తులు కనిపించి నట్లుగా, పార్టీనేతలు కనిపించలేదనే విమర్శ కూడా వినిపిస్తోంది. దానికి కారణం కూడా పార్టీలో పెరిగిన అంతర్గతకలహాలే అనిచెప్పాలి. రాహుల్‌తో పాటు ఆయా రాష్ట్రాలలో నడిచిన వారిలో కొన్నిచోట్ల సీని యర్‌నేతలు కనిపించినా, మరికొన్నిచోట్లజూనియర్ నేతలు మాత్రమే కనిపించారు. కొన్నిచోట్ల పార్టీయేతర ప్రముఖులు చేసిన హడావిడే ఎక్కువగా కనిపించింది.

అయితే కాశ్మీర్‌లో మాత్రం అనూహ్యమైన ప్రజాస్పందన కనిపించింది. దానిని చూసి రాహుల్, ప్రియాంకలే ఆశ్చర్యపోయినట్లు మీడియా కథనాలు వినిపించాయి. కానీ 14రాష్ట్రాలలోను రాహుల్ వెంట నడిచిన జనాన్ని బట్టిచూస్తే, ఆయన ఇలా ప్రజల మధ్యకు రావడం, వారితో కలిసి ఆటా, పాటలో పాల్గొనడం, సాధారణ ప్రజలతో కలిసి భోజనం చేయడం చాలా మందిలో ఆసక్తినిపెంచాయి. ఒక ఆరితేరిన రాజకీయ నాయకుని తరహాలో ఆయన జనంమధ్య మెలిగారనే అభిప్రాయం చాలామంది నుంచి వ్యక్తమైంది. ఇలా రాహుల్ ఇమేజ్ గతంలో కంటె ఓ 30 శాతం దాకా పెరిగిందనీ, దానివల్ల కాంగ్రెస్‌కు మరికొన్ని సీట్లు లభించినా, అధికారంలోకి రావడానికి ఈ ప్రయత్నం చాలదనీ విశ్లేషకుల నుంచి వినిపిస్తోంది. గత రెండు సాధారణ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అతి తక్కువ సీట్లు మాత్రమే పొందగలిగింది. 2014లో కేవలం 44సీట్లు మాత్రమేరాగా, 2019లో 52వరకేపెరిగాయి. ఈ పాదయాత్రవల్ల పార్టీ ఇమేజ్ బాగా పెరిగి ఉంటే సీట్ల సంఖ్య 100 వరకు వెళ్లేదనీ, కానీ ఆ పరిస్థితి కనిపించడం లేదనీ విశ్లేషకులు అంటున్నారు. పార్టీలోని అంతర్గత కుమ్ములాటలను నివారించడానికి రాహుల్ దృష్టిని కేంద్రీకరిస్తే తప్ప సీట్లుపెరిగే అవకాశం తక్కువ. పార్టీ నుంచి సీనియర్ నేతలు పెద్ద సంఖ్యలోనే జారిపోయారు. బిజెపి ఆకర్షణ వారిపై చాలా ఎక్కువే పనిచేస్తోంది. అందుకే కాంగ్రెస్‌కు సీట్లు పెరగాలంటే జనం మధ్య తిరగడంతోపాటు, పార్టీలో కమ్ములాటలను తగ్గించడానికి రాహుల్ ఎక్కువ కృషి చేయవలసి ఉంటుంది. ప్రతిపక్ష ఐక్యతకు రాహుల్ చేసిన యత్నాలు కూడా పెద్దగా ఫలించినట్లు లేదు. మొత్తం మీద రాహుల్ మొదటిసారి జరిపిన ఈ సుదీర్ఘ పాదయాత్ర ఆయన ఇమేజ్‌ను పెంచిందిగాని, పార్టీ ఇమేజ్‌ను తగినంత పెంచలేకపోయిందనే అభిప్రాయమే వినిపిస్తోంది. పార్టీ ఇమేజ్ పెంచాలంటే రాహుల్ మరింత వ్యూహాత్మకంగా ముందుకు కదలవలసి ఉంది. ●

---

బ్రిటన్

# 'సెంచరీ' దేశ్ ప్రధానికి ముందున్న సవాళ్లు!

ప్రపంచదేశాలను ఒకప్పుడు ఏలిన సామ్రాజ్యం ఇపుడు సంస్కరణల బాటపట్టి అంతర్గతంగా రాజకీయ అస్థిరతతో కొట్టుమిట్టాడుతోంది. ఆర్థికరంగ నిపుణుడు, మేథో సంపత్తి పుష్కలంగా ఉన్న వ్యక్తిని ఎన్నుకున్న బ్రిటన్‌లో ఇపుడు వేతనాలు చెల్లింపులు, తమకు బకాయిలు చెల్లించాలంటూ రోడ్డెక్కేపరిస్థితి తలెత్తింది. ఒకప్పుడు వలస రాజుల పేరిట బ్రిటన్ రాజరిక పాలకులు దేశాలకు దేశాలే ఏలిన వ్యవస్థలను కలిగి ఉన్నారు. ప్రపంచంలోని మూడొంతుల భాగాన్ని తమ గుప్పెట్లో సంధించుకుని పాలన సాగించిన ఘనత బ్రిటన్ రాజరిక వ్యవస్థకు ఉంది. ఎప్పుడయితే యూరోపియన్ కూటమి నుంచి వేరుపడి స్వతంత్ర దేశంగా భాసిల్లాలని బ్రిటన్ భావించిందో అప్పటినుంచి ఆ దేశంలో అంతర్గత సంక్షోభం మొదలయింది. డేవిడ్ కామెరూన్ ఆపై థెరిస్సా మే, ఆ తర్వాత బోరిస్‌జాన్సన్ వెనువెంటనే లిజ్‌ట్రస్ ఇపుడు భారతీయ మూలాలున్న రిషిసునక్‌లు ఇలా వరుసవెంబడి పాలన పగ్గాలు చేపట్టారు. బ్రిటన్ ఆర్థిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టడంతోపాటు దేశంలో కొన్ని సంస్కరణల ద్వారా పన్నులు తగ్గిస్తామని, పన్నుల్లో కోతలు విధిస్తామని చెప్పిన గత ప్రధాని లిజ్‌ట్రస్‌పట్ల పాలకపక్ష పార్టీ కన్సర్వేటివ్‌ల్లోనే అసంతృప్తి జ్వాలలు ఎగిసిపడ్డాయి. ఫలితంగా ఆమె తనంతతానుగానే రాజీనామా సమర్పించి ప్రధాని పదవిని వదులుకుంది. అసలు ప్రధాని ఎన్నికకు సుదీర్ఘ విధివిధానాలున్న బ్రిటన్‌లో ఇపుడు రాజకీయ అస్థిరతతోపాటు ఆర్థిక అస్థిరత కూడా చోటుచేసుకుంది. బ్రిటన్ కరెన్సీ పౌండ్ గణనీయంగా తగ్గుతున్నది. ఉక్రెయిన్ మద్దతుగా ప్రకటించిన తర్వాత బ్రిటన్ ఆర్థిక పరిస్థితి కొంతమేర బీటలు వారినట్లే భావించాలి. యూరోపియన్ కూటమి దేశాల్లో యుద్ధవాతావరణం, పౌండ్ విలువలు పడిపోవడం, ఎన్నికల్లో పార్టీ ఓటమి, ఆర్థిక సంక్షోభం వంటి సవాళ్లు ఉన్నా ప్రధాని పదవిని చేపట్టిన రిషిసునక్ దేశానికి సేవచేయడమే నాధర్మం అంటూ చెప్పుకొచ్చారు. అంతేకాకుండా పాలనా పగ్గాలు చేపట్టి వందరోజులు పూర్తిచేసుకున్న ఆయన

**గన్ని మోహన్**

ఇపుడు బ్రిటన్ ఆర్థికవ్యవస్థలోను, పాలనాపరంగాను సంస్కరణలవైపే మొగ్గుచూపిస్తున్నారు. బ్రెగ్జిట్ అనంతరం ఇపుడు బ్రిటన్‌కు సొంత పారిశ్రామిక విధానంతోపాటు పెట్టుబడుల సమీకరణ కూడా అవసరం. అలాగే ప్రత్యేకించి ఐరోపా కూటమితో ఉన్న సంబంధాలను కూడా పునరుద్ధరించుకోవాలి. గత వైభవాలు ఇప్పటికీ కొనసాగుతాయన్నది రిషిసునక్‌కు సందేహమే. అయినా కూడా ప్రధానిగా తన విద్యుక్త ధర్మం పాటించాల్సిందే. ప్రధాని అంటేనే ఇపుడున్న పరిస్థితుల్లో పీడకల ఉద్యోగం అయినా కూడా తాను ఒక వైవిధ్యంతో పనిచేసి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చగలనన్న నమ్మకం నాకుందని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం కన్సర్వేటివ్ పార్టీలోని ఇద్దరు అగ్రనేతల పన్నుల వ్యవహారాలపై వివాదాలు చెలరేగుతున్న సమయంలో



రిషిసునక్

రిషిసునక్ వైఖరికి ప్రాధాన్యత ఏర్పడింది. తన పన్ను వివరాలను వెల్లడించడానికి, తన ఆర్థిక వివరాలను పారదర్శకంగా ఉంచుతానని ఆయన స్పష్టం చేస్తూ ఇతర ఎంపిలను కూడా అదేతరహాలో వెళ్లాలన్న సంకేతాలిచ్చారు. దీనితో ఇపుడు కన్సర్వేటివ్ ఎంపిల్లో కొందరికి ఈ విధానం సుతరామూ ఇష్టంలేదు. గత ఏడాది అక్టోబరు 25న ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రిషిసునక్ వచ్చే ఏడాదికి ప్రధానంగా ఐదు లక్ష్యాలే తనముందున్నాయని ప్రకటించారు. ద్రవ్యోల్బణం కట్టడి, ఆర్థికరంగం వృద్ధి, రుణభారం తగ్గింపు, జాతీయ ఆరోగ్యసేవల నిరీక్షణ జాబితాను తగ్గించడం, అక్రమ వలసల నిరోధం వంటి అంశాలు వీటిలో ఉన్నాయి. అంతేకాకుండా బ్రిటన్‌లో ఉపాధి కల్పన పెంపు, విదేశీయులకు విద్యావకాశాలకు వీసాలను పెంచడం వంటి వాటితో రాబడులను పెంచుకోవడం కూడా ఆయన ముందున్న కర్తవ్యంగా నిలిచింది. బ్రిటన్ పార్లమెంటు హౌస్‌ఆఫ్ కామన్స్‌కు ఎంపిగా ఎన్నికైన సునక్ భగవద్గీతపై ప్రమాణం చేసారు. తనకు హిందూత్వంపై ఎంతో నమ్మకం ఉందని అన్నారు. ప్రజల్లో పారదర్శకతను పెంచేందుకు ముందు తానే పాటిస్తానని చెప్పారు. ముందు ఆరోగ్యరంగంలో పనిచేసే నర్సులకు జీతాలు పెంచాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా బ్రిటన్ కార్మికరంగం కూడా ఇపుడు రోడ్లపైకి వస్తోంది. తమకు జీతాలు పెంచాలని కొందరు, తమకు వేతనాలు చెల్లించడం లేదని మరికొంద రు రోడ్డెక్కారు. ఇలాంటి పరిస్థితులు సర్వసాధారణమే అయినప్పటికీ బ్రిటన్ ప్రజలకు ఎంతో సున్నితమైన అంశాలు. ప్రతిసారి బడ్జెట్‌లో ప్రజలకు ఏమేమి మౌలికసదుపాయాలు కల్పించారన్నదే అందరూ ఆసక్తితో చూస్తుంటారు. కరోనా సమయంలో ఆనాటి ఆర్థిక మంత్రిగా అమలుచేసిన ప్యాకేజీలు, ప్రోత్సాహకాలు, సబ్సిడీలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి. బ్రిటన్ వ్యవస్థలో అతిస్వల్ప కాలం అంటే కేవలం 45 రోజులు మాత్రమే పని చేసిన లిజ్‌ట్రస్ స్థానంలో అటు పార్టీ ఎంపిలు, ఇటు పౌరులు కూడా రిషిసునక్ అయితేనే సమంజసంగా ఉంటుందని భావించారు. ఎలాంటి పోటీలు ఎదురైనా కూడా కన్సర్వేటివ్ పార్టీ ఎంపిలు సమావేశంలో రిషిసునక్‌కే మొగ్గుచూపించారు. అంతేకాకుండా పార్టీపరంగా కూడా సుమారు మూడులక్షలకుపైగా ఉన్న కేడర్ రిషిసునక్ వైపే మొగ్గుచూపించింది. ఇపుడున్న విపత్కర పరిస్థితుల్లో రిషిసునక్ అమలు చేసే విధానాలే కీలకం కానున్నాయి. బ్రెగ్జిట్ అనంతర వ్యవస్థను పరిరక్షించుకోవడంతోపాటు పటిష్టమైన ఆర్థిక వ్యవస్థను రూపొందించి మళ్లీ ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా భాసిల్లాలంటే ఇపుడు ప్రధాని పదవిలో కొనసాగుతున్న భారతీయ మూలాలున్న ఆర్థిక మేధావి ముందడుగులే కీలకం అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ●

---

# పెరుగుతున్న ఆర్థిక అసమానతలు.. తరుగుతున్న జీవన ప్రమాణాలు

ప్రపంచంలో ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇది ఏ ఒక్క దేశానికో పరిమితం కాలేదు. అగ్రరాజ్యాల్లో కూడా ఇదేధోరణి కొనసాగుతున్నది. కొవిడ్ తర్వాత అనేక దేశాలు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధం ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేసింది. పేద, మధ్య తరగతి ప్రజలు చాలా దారుణమైన ఆర్థిక ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. ప్రజల్లో కొనుగోలు శక్తితగ్గిపోయింది. ద్రవ్యోల్బణం తీవ్రస్థాయికి చేరుకుంటున్నది. అనేక దేశాలు ఆహారసంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. అప్పులుపుట్టక కొన్నిదేశాలు అగచాట్లు పడుతున్నాయి. ఐ.ఎమ్.ఎఫ్ లాంటి సంస్థల చెంత దాసోహమంటున్నాయి. ఇంతటి తీవ్రమైన ఆర్థికసంక్షోభ సమయంలో ప్రజలంతా దిక్కుతోచని స్థితిలో గుప్పెడు మెతుకుల కోసం నానాఅగచాట్లు పడుతుంటే ప్రపంచంలో కుబేరుల సంఖ్యమాత్రం పెరిగిపోతున్నది. ఇది ఎలాసాధ్యమో అర్థంకావడం లేదు. తమ తెలివి తేటలే తమ వ్యాపారానికి పెట్టుబడిగా అభివర్ణించుకునే అతికొద్ది మంది స్వయం ప్రకటిత మేధావులు 800కోట్ల జనాభాను, విద్యాధికుల మేధా సంపత్తిని, యువశక్తిని ప్రశ్నార్థకం చేస్తున్నారు. ప్రపంచంలోని సంపదంతా కేవలం అతి కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కావడం రాబోవు విపత్కర పరిస్థితులను తేటతెల్లంచేస్తున్నది. 2020వ సంవత్సరం నుండి ఇప్పటివరకు పెరిగిన అదనపు సంపద 42 ట్రిలియన్ల డాలర్లకుపైగా ఉంది. ఈ సంపదంతా కేవలం ఒక్క శాతం మంది చేతిలో కేంద్రీకరించబడింది. ప్రపంచంలోని కుబేరులు చెల్లించే స్వల్పశాతం పన్నులతో దాదాపు200కోట్ల మంది ప్రజల పేదరికాన్ని పారద్రోలవచ్చని ఆక్స్‌ఫామ్ నివేదిక వెల్లడిస్తున్నది. 99 శాతం ప్రజల వద్ద ఉండవలసిన సంపదకేవలం ఒక శాతం కుబేరుల గుప్పెట్లో ఉండడం అత్యంత అమానుషత్వం. భారత దేశంలో కూడా ఇలాంటి పరిస్థితులే కానవస్తున్నాయి. వీటిని సరిదిద్ది ప్రజలను ఆర్థిక అసమానతల నుండి కాపాడాలి. భారత దేశం స్వాతంత్ర్యం సంపాదించి ఏడున్నర దశాబ్దాలు గడిచినా ఇంకా వర్ధమాన దేశంగానే పరిగణించబడుతున్నది. దేశంలో కుబేరుల సంఖ్య పెరుగుతున్నది. త్వరలో వీరి సంఖ్య 200లకు చేరుకునే అవకాశంఉంది. 140కోట్ల జనాభాకు సరిపడా సంపదలో అత్యధిక భాగం కేవలం ఒక్కశాతం మంది కుబేరుల భోషాణాల్లో మూలుగుతున్నది. భారతదేశంలో ట్రిలియన్ల కొద్దీసంపద పోగేసుకున్న కుబేరులు దేశానికి ఒరగబెడుతున్నదేమిటి? దేశ అభివృద్ధిలో వీరి భాగస్వామ్యమెంత? వీరుప్రభుత్వానికి కడుతున్న పన్నులు మూడుశాతానికి మించిలేవు. మూడొంతుల జనాభా పేదరికంలోకి జారిపోవడం ఆందోళన కలిగిస్తున్నది. కేంద్రప్రభుత్వానికి లభిస్తున్న పన్నుల్లో సగానికిపైగా పేదలు, మధ్య, దిగువ మధ్యతరగతి ప్రజలే భరిస్తున్నారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడల్లా పేదలే వివిధ రూపాల్లో అత్యధికంగా పన్నులు కడుతున్నారు. ప్రభుత్వాలు తమ తప్పిదాలతో ఆర్థికంగా దివాలా తీస్తే దానికి మూల్యం సామాన్య ప్రజలు చెల్లించవలసి వస్తున్నది. ప్రపంచంలో అత్యంత ధనికుల జాబితాలో మూడవస్థానం సంపాదించిన అదానిపై నిజాయితీగా పన్నులు వసూలు చేస్తే లక్షన్నర నుండి రెండు లక్షల కోట్ల సంపద సేకరించవచ్చునని తాజా నివేదికలు సూచిస్తున్నాయి. ఎల్.ఐ.సి వంటి ప్రభుత్వరంగ సంస్థలు కూడా అదానీ గ్రూపులో పెట్టుబడులు పెట్టిన సంగతి విదితమే. ప్రజలు పన్నుల రూపంలో కట్టే ధనమంతా వివిధ రూపాల్లో కుబేరుల హస్తగతం కావడం దురదృష్టకరం. ఒకవైపు అధికశాతం మంది ప్రజలు పేదరికంలో మగ్గిపోతున్నారు. సన్న, చిన్నకారు రైతులు అప్పుల బాధపడలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు రుణాల మాఫీచేస్తే నానా యాగీ చేస్తున్న ఆర్థిక మేధావులు కుబేరులకు అప్పనంగా లక్షల కోట్ల బాకీలను మాఫీ చేస్తుంటే నోరు మెదపరెందుకు? కార్పొరేట్ సంస్థలు దివాలా తీస్తున్నప్పుడల్లా వారికి రుణమాఫీలు, ప్రోత్సాహకాలు, వివిధ రూపాల్లో రాయితీలు కల్పించడం ఎంతవరకు సబబు?

**సుంకవల్లి సత్తిరాజు**

అడ్డదారుల్లో అడ్డగోలుగా సంపాదించడం, తమ కంపెనీ షేర్ల ధరలు పెరిగినట్లు కృత్రిమ వాతావరణం సృష్టించి వాటిని కొనేట్టు ఆర్థికవ్యూహాలు పన్ని తర్వాత షేర్లు పతనం కావడంతో షేరుహోల్డర్లు మునిగిపోవడం, మోసంచేసిన ప్రబుద్ధులు విదేశాలకు చెక్కేయడం సహజంగా జరిగే తంతు. భారతదేశానికి త్వరలో ముగియనున్న ఆర్థికసంవత్సరంలో ఇప్పటివరకు లభించిన జిఎస్టీ ఆదాయం సుమారు 15 లక్షల కోట్ల రూపాయల్లో



50 శాతం సామాన్యులు చెల్లించిన పన్నుల నుండే లభించింది. ఇందులో టాప్ 10కుబేరుల నుంచి లభించింది కేవలం మూడు శాతం మాత్రమే. ఇదేనా ఈ కుబేరులు దేశానికి చేస్తున్న సేవ? వీరు నిర్వహిస్తున్న వ్యాపార సౌధాల్లో పనిచేసే ఉద్యోగులకు చెల్లిస్తున్న వేతనమెంత? శ్రమదోపిడీ ఎంత? ప్రభుత్వానికి చెల్లించే పన్నులను కూడా ఎగవేసే వీరు కేవలం పేరుకు మాత్రమే కుబేరులు. మానసికంగా కుచేలురు అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. కృత్రిమ సంపద సృష్టించి ప్రజలను మాయచేసి, షేర్లను అధికధరలకు విక్రయించి, అంతిమంగా అమాయక ప్రజలను బలిచేసే క్రీడావిన్యాసం విశృంఖలంగా కొనసాగుతున్నది. పేకమేడ లాంటి వ్యాపార సామ్రాజ్యాలను చూసి భ్రమించి, బ్యాంకులు ఇబ్బడిముబ్బడిగా అప్పులివ్వడం ప్రభుత్వాలు అప్పనంగా వారి రుణాలను మాఫీచేయడం ప్రజల పన్నులతో సమకూరిన వేలాది కోట్ల రూపాయల సంపదను కుబేరుల హస్తగతం చేయడం, ప్రజల ఆర్థిక స్థితిగతులను గమనించకుండా ఎడాపెడా పన్నుల భారంమోపడం వలన దేశం ఏరకంగా ప్రగతి సాధిస్తుంది? ప్రజల కష్టాలు ఎలా తీరుతాయి? ఇది బిలియన్ డాలర్ల ప్రశ్న.కాదు, కాదు ట్రిలియన్ డాలర్ల ప్రశ్న. ట్రిలియన్ల కొద్దీ డాలర్లను సంపాదించిన కుబేరులు దేశంలో కూటికోసం నానా అగచాట్లు పడే సగటు జీవుల ఆక్రందనలు వినే వారెవరు? వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచే వారెవరు? కుబేరుల సంఖ్య పెరిగితే దేశంగాని, ప్రపంచ గాని అభివృద్ధి సాధించినట్లా? ప్రజలు జీవించడానికి కనీస సౌకర్యాలు లేనిపరిస్థితుల్లో విద్యకు, ఉపాధికి దూరమైన నేపథ్యంలో అభివృద్ధి ఎలాసాధ్యం? ఒకసారి మేధావులు ఆలోచించాలి. ప్రభుత్వ పెద్దలకు తగిన సూచనలు అందించాలి. నిజమైన సంపద సృష్టించడానికి ప్రయత్నించాలి. ప్రశ్నించే గొంతులను నులిమేస్తే చైతన్యాన్ని చంపేస్తే మరో 75ఏళ్ల గడిచినా దేశం జనాభాపరంగా ముందంజలో ఉండవచ్చునేమో కానీ అభివృద్ధిపరంగా అగ్రరాజ్యాల సరసన చేయడం అసాధ్యం. కృత్రిమ సంపద సృష్టించి, ప్రపంచ కుబేరుల్లో మూడవస్థానం సంపాదించి, తీరా లోగుట్టు తెలిసిన తర్వాత 11వ స్థానానికి దిగజారిపోయిన అదానీవంటి వారిని నమ్మి మోసపోవడం ప్రజల అమాయకత్వం కావచ్చు. కాని నిజానిజాలు గ్రహించకుండా అదానీ గ్రూపులో పెట్టుబడులు పెట్టడం ప్రభుత్వరంగ సంస్థ ఘోరమైన తప్పిదం. ఇకనైనా ఇలాంటి చర్యలకు పాల్పడే వారిని ఉపేక్షించరాదు. హవాలామార్గంలో విదేశాలకు తరలిస్తున్న నల్లధనం వెలికి తీయాలి. మనీ ల్యాండరింగ్‌కు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలి. కుబేరుల వద్ద మూలుగుతున్న సంపదకు సక్రమంగా పన్నులు వసూలు చేస్తే దేశంలో పేదరికం కొద్ది సంవత్సరాల్లోనే మాయమవుతుంది. ట్రిలియన్ల డాలర్లసంపదతో తులతూగుతున్న అక్రమార్జనపరుల సంపదతో దేశంలో అందరికీ విద్య, ఆరోగ్య సదుపాయాలు కల్పించవచ్చు. కేంద్రం 2023-24 సంవత్సరానికి నూతనంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులకు పెద్దగా ఆశాజనకంగా లేదు. రుణసహాయాన్ని పెంచడం మినహా ఒరిగింది శూన్యం. తెచ్చిన అప్పులు తీర్చే పరిస్థితులే లేని నేటి కర్షక జీవితంలో నూతన బడ్జెట్‌రైతులకు అనుకూలంగా ఉంటుందనిఆశించి, భంగపడిన మాటవాస్తవం. వ్యవసాయంలో యాంత్రీకరణ జరగాలని అనుకోవడంలో తప్పులేదు. యాంత్రీకరణ వలన పెరిగే ఖర్చులను తట్టుకునే శక్తి రైతులకులేదు. కార్పొరేట్ రంగాలకు ఎలా రాయితీలు కల్పిస్తున్నారో అదేవిధంగా కర్షకులకు భారీ ప్రోత్సహకాలు అందించాలి. వ్యవసాయరంగంలో వినూత్న పద్ధతులను ప్రవేశపెట్టే ముందు రైతులను బ్యాంకు రుణాల నుండి పూర్తిగా విముక్తి కలిగించాలి. ప్రస్తుతం రైతులకు ఇచ్చే కొద్దిపాటి సహాయం వలన ఎలాంటి ప్రయోజనం లేదు. ఆరు వేల నుంచి పదివేలు అంటూ ఊరిస్తూ చేసే ఇలాంటి సహాయాలు రైతులను అవమానించడమే. ఇకనైనా రైతాంగానికి చేసే సహాయాల్లో భారీతనం కనిపించాలి. ఒకవైపు వేలకోట్ల ప్రజాధనాన్ని కార్పొరేట్ రంగాలకు ధారబోస్తూ ఎందుకూ కొరగాని స్వల్ప విదిలింపులతో అన్నదాతకు ఏదో ఒరగబెడుతున్నామనే భావన ప్రజల్లోకల్పించవద్దు. ప్రపంచమంతా ఆర్థికమాంద్యంతో సతమతమవుతున్నా ఒక్కపూట పొట్టకోసం వివిధ దేశాల్లో అరాచక పరిస్థితులు ఏర్పడినా, ఆహార సంక్షోభంతో పలు దేశాలు అల్లాడుతున్నా, భారతదేశం మాత్రం ఇలాంటి పరిస్థితులను అధిగమిస్తూ చాలావరకు భద్రంగాఉందంటే దానికికారణం వ్యవసాయరంగం. ప్రజలకు ఆహార ధాన్యాలకు లోటు లేకుండా చేస్తూ, తాను ఆర్థికంగా చితికిపోయినా దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతను విస్మరించడం తగదు. ప్రభుత్వ విధానాలుమారాలి. కుబేరులకు కొమ్ముకాసే ధోరణి విడనాడాలి. ధరలను నియంత్రించాలి. పేదలపై పన్నుభారం తగ్గించాలి. విదేశాల్లో మూలుగుతున్న అవినీతి సంపదను వెలికి తీయాలి. ఆర్థిక అసమానతలు లేని భవిష్య భారతానికి రూపకల్పన చేయాలి. ●



# గుంటూరు వార్త



శివరాత్రి ఏర్పాట్లు, నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, అధికారులు

# గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా జడ్పీ నిధుల కేటాయింపు

**-జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా**

**గుంటూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి గుంటూరుజిల్లా ప్రజాపరిషత్2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అంచనా బడ్జెట్ రాబడులు కింద రూ.1154,47,42,000, వ్యయములు కింద రూ.1152,96,71,000 గానూ, మిగులు బడ్జెట్‌గారూ.1,50,71,000లను జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా అధ్యక్షతన జరిగిన జిల్లా ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ సమావేశం ఆమోదించింది..శనివారం జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్‌కు సంబంధించి 2022-23 సవరణ బడ్జెట్ , 2023-24 అంచనాల బడ్జెట్ ఆమోదం కోసం జడ్పీచైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది.. సమావేశంలో ఎమ్మెల్సీ చీఫ్‌విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, పల్నాడు జిల్లా సంయుక్త కలెక్టర్ శ్యాం ప్రసాద్, శాసనమండలిసభ్యులు కెఎస్ లక్ష్మణరావు, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పాల్గొనానరు. సమావేశంలో మొదటి స్టాండింగ్ కమిటీలో ఆమోదించిన 2022-23 సంవత్సరానికి సవరణ బడ్జెట్ రాబడుల కింద రూ.1098,24,36,000 లు గానూ, వ్యయముల కింద రూ.1096,97,36,000 లు గాను, మిగులు బడ్జెట్‌గా రూ.1,27,00,000 గాను, మరియు 2023-24 సంవత్సరానికి అంచనా బడ్జెట్‌గా రాబడుల కింద రూ,1154,47,42,000 గాను వ్యయముల కింద రూ.1152,96,71,000 తాను మిగులు బడ్జెట్‌గా రూ,1,50,71,000 తదితర వివరాలను ప్రవేశపెట్టారు. దీనిపై చర్చించి సభ్యులు ఆమోదం తెలిపారు. ఈసందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా మాట్లాడుతూ, సమగ్ర గ్రామీణ అభివృద్ధి లక్ష్యంగా ఉమ్మడి గుంటూరుజిల్లాలో వివిధగ్రామాల్లో 117 పనులకు రూ.6.37 కోట్లతో చేపట్టామన్నారు.. జడ్పీటీసీలు తెలిపిన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రాధాన్యత క్రమంలో రూ.5లక్షల నుంచి రూ.10లక్షలు వరకు నిధులు కేటాయించటం జరిగింద న్నారు. 16వ ఆర్థికసంఘం నిధులు మంజూరు చేసిన వెంటనే మరిన్ని నిధులు అందిస్తా మన్నారు.. శివరాత్రి పర్వదినం సందర్భంగా కోటప్పకొండలో నిర్వహించే తిరునాళ్ల రాష్ట్ర ప్రభుత్వం పండుగకు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖమంత్రి విడదల రజనీ , నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వినతిమేరకు జడ్పీ నుంచిరూ. 60లక్షల నిధులుఅందించటం జరిగిందన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో జడ్పీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న36,000 మంది విద్యార్థులకు రూ.61లక్షల ఖర్చుతో స్టడీమెటీరియల్ అందించామని తెలిపారు.పాఠశాలల్లో టెన్త్ స్టడీ తరగతులకు హాజరయ్యే విద్యార్థులకుఫిబ్రవరి 15 నుంచి అల్పాహారం అందించనున్నామని తెలిపారు.. రానున్న వేసవి దృష్ట్యా మంచినీటి కొరత ఉన్న గ్రామాల్లో తీసుకోవాల్సినచర్యలపై ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ప్రతిపాదనలు అందించితే పరిశీలించినిధులు మంజూరు చేస్తామన్నారు. వరికపూడిశిల ప్రాజెక్టుకు కేంద్ర అటవీ పర్యావరణ శాఖ నుంచి అటవీ శాఖ భూములకు సాంకేతిక అనుమతుల విషయంలో సిఎం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సమావేశంలో తీర్మానం చేస్తున్నామని ప్రకటించారు. జడ్పీకి చెందిన ఆస్తుల పరిరక్షణతోపాటు వాటి లీజుల ద్వారా జడ్పీకి మరింత ఆదాయం వచ్చేలా జడ్పీటీసీలు పూర్తిసహకారం అందించాలన్నారు. వివిధ అంశాలపై సభ్యులు మాట్లాడారు. సమావేశంలో జడ్పీ సిఇఒ జె.మోహనరావు, బాపట్ల జిల్లా డిఆర్వో లక్ష్మీశివజ్యోతి, ఉమ్మడి గుంటూరుజిల్లా జడ్పీటిసీలు, ఎంపిపిలు, గుంటూరు,పల్నాడు, బాపట్ల జిల్లాల అధికారులు పాల్గొన్నారు.





# మహాశివరాత్రి తిరునాళ్ళ ఏర్పాట్లు వేగవంతం

**- అధికారులతో నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే**

**నరసరావుపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండ వద్ద నిర్వహించే త్రికోటేశ్వరస్వామి తిరునాళ్ళ ఏర్పాట్లను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివిధశాఖల అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. డిఎస్పీ సి.హెచ్.విజయభాస్కర్, సి.ఐ. భక్తవత్సలరెడ్డి, ఆలయ ఈఓ వేమూరి గోపి, ఆర్‌అండ్‌బి, పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్‌తో కలిసి తిరునాళ్ళ ఏర్పాట్లను, నిర్మాణ పనులను ఎమ్మెల్యే గోపిరెడ్డి ఏ స్థాయిలో ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది 20 లక్షల మందికి పైగా భక్తులు తిరునాళ్ళకు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. అందుకు తగిన విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. 10వతేదీ నాటికి అన్ని పనులు పూర్తి చేసి 18వతేదీ తిరునాళ్ళకు పూర్తిస్థాయిలో భక్తులకు సౌకర్యాలను కల్పిస్తామన్నారు. 14వతేదీ నాటికి కోటప్పకొండకు వచ్చే రోడ్డు మార్గాలు అన్ని పూర్తవుతాయన్నారు. సామాన్య భక్తులకు మంచి దర్శనం కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. త్రికోటేశ్వరస్వామి దర్శనానికి మూడు లక్షల వరకు భక్తులు కొండపైకి వస్తారని అంచనా వేసి క్యూలైన్లు సిద్ధం చేస్తున్నామన్నారు. అన్నదాన కళ్యాణ మండపం ఈ నెల 16న తొలి ఏకాదశికి సిద్ధమవుతుందన్నారు. భక్తులు తిరునాళ్ళకు సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని సహకారం అందించాలన్నారు.



## క్రీడా ప్రాంగణంలో సిమెంట్‌బల్లలు ఏర్పాటు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి4, ప్రభాతవార్త:** వర్సిటీలోని క్రీడా ప్రాంగణంలో సిమెంట్ బల్లలు ఏర్పాటుచేశారు. వ్యాయామవిద్య డైరెక్టర్ ఆచార్య పి.జాన్సన్ భార్య ఉండవల్లి హైమావతి జ్ఞాపకార్థం 5సిమెంట్ బల్లలు బహుకరణ చేశారు. సుమారు రూ.20వేల ఖర్చుతో వీటిని ఏర్పాటుచేశారు. శనివారం వీటిని వీసి ఆచార్య రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంలో దాత డా॥ జాన్సన్, యోగా కోఆర్డినేటర్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఇంజనీరింగ్ కళాశాలలో మౌలిక సదుపాయాలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి4, ప్రభాతవార్త:** వర్సిటీలోని ఇంజనీరింగ్, ఇతర కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వీసి ఆచార్య పి.రాజశేఖర్ తెలిపారు. ఇందులో భాగంగా ఇంజనీరింగ్ కళాశాలలోని సివిల్ అండ్ మెకానికల్ బ్లాక్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన లిఫ్ట్‌ను వీసి ప్రారంభించారు. ఇందులో భాగంగానే అన్ని భవనాలను పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ చైర్‌లో జాతీయసదస్సు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి4, ప్రభాతవార్త:** వర్సిటీలోని సెంటర్ ఫర్ డా॥ అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో డా॥అంబేద్కర్ విజన్ ఆన్ ఎడ్యుకేషన్ రిఫ్లెక్షన్ ఇన్ న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 2020 అనే అంశంపై రెండు రోజుల జాతీయ



సదస్సు నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్‌కుమార్ తెలిపారు. సదస్సు బ్రోచర్‌ను శనివారం వీసి ఆచార్య పి.రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఈనెల 16,17 తేదీల్లో నిర్వహించే ఈసదస్సుకు అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు తమ పరిశోధనా పత్రాలను 11వ తేదీలోగా పంపాలని సూచించారు. ఈ సందర్భంలో ఓఎస్‌డి ఆచార్య సునీత , ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిద్దయ్య, జాతీయ సదస్సు కమిటీ సభ్యులు ఆచార్య వి.వెంకటేశ్వర్లు, ఆచార్య ఎం.త్రిమూర్తిరావు, పరిశోధకులు పాల్గొన్నారు.

## సరికొత్త వడ్డింపుల్లేని జనరంజక బడ్జెట్

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కొత్తబడ్జెట్ సరికొత్త వడ్డింపులేమి లేకుండా ఒకింత జనరంజకంగా ఉందని అవగాహన సంస్థ సభ్యులు నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న మేధావులు,విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.అర్థశాస్త్ర అధ్యాపకులు సి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆయా రాష్ట్రాల్లో జరగబోయే ఎన్నికలు,వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ రూపొందించిన విషయం స్పష్టంగా తెలుస్తుందన్నారు.వ్యక్తిగత ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని 3లక్షలకు పెంచటం వీటిలో ప్రధానమైందన్నారు. ఇంజనీర్ ఘనశ్యామాచార్యులు మాట్లాడుతూ ఆర్థిక క్రమశిక్షణ కట్టు తప ్పకుండానే మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలు తీరే ్చందుకు నిర్మల ఈ బడ్జెట్ ద్వారా ఎంతోకొంత ప్రయత్నించారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు మాత్రం గతంలోలా మొండిచెయ్యి చూపించారని విమర్శించారు.చర్చలో విద్యావేత్త చంద్రయ్య,విశ్లేషకులు సదాశివమ్,చంద్రశేఖర్‌రావు,తదితరులు ప్రసంగించారు.

# పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**ఆదిమూలపు సురేష్**

**మాచర్ల (పల్నాడుజిల్లా), ఫిబ్రవరి 4. ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పట్టణాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఆదిమూలపు సురేష్, శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిలు అన్నారు. ఇందుకోసం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. పట్టణం లోని పురపాలక సంఘ కార్యాలయం లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇంటింటికి తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైసీపీతోనే సాధ్యమవుతుందన్నారు. ముందుగా పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు వీరు శంకుస్థాపన చేశారు. పురపాలక సంఘం పంపుహౌస్ వద్ద రూ. 96 లక్షలతో ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్‌ను ప్రారంభించారు. అలాగే మాచర్ల నుంచి దాచేపల్లి వరకు రూ. 403.22 కోట్లతో ఏర్పాటు చేయనున్న హైవే పనులకు, ఫైర్ స్టేషన్‌లో రూ. కోటితో నిర్మించనున్న ఓవర్ హెడ్ ట్యాంకు, బుగ్గవాగు రిజర్వాయర్ ద్వారా పట్టణానికి రూ. 80.52 కోట్లతో ఏర్పాటు చేయనున్న పైపులైన్ పథకానికి సంబంధించిన పైలాన్‌ను అంబేద్కర్ పార్కు వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్, ఎమ్మెల్యే పీఆర్కేను వైసీపీ శ్రేణులు పూలమాలలు, దుశ్శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివశంకర్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మాజీ చైర్మన్ తురకా కిషోర్, చిన ఏసోబు, సంతోష్, లెనిన్‌బాబు, కలివెల సురేష్ పాల్గొన్నారు.



మంత్రి సురేష్, ఎమ్మెల్యే పీఆర్కేను సన్మానిస్తున్న వైసీపీ నేతలు

రానున్న ఎన్నికల్లో తెదేపా ఎన్ని తలకిందులుగా తపస్సు చేసినా గెలిచే అవకాశమే లేదని రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. శనివారం మాచర్ల పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయం వద్ద మంత్రి విలేకరులతో మాట్లాడారు. టీడీపీ నేతలు తమ ప్రజాప్రతినిధులను ట్రాప్ చేస్తున్నారని ఆరోపించారు. ఫోన్ రికార్డుకు, ఫోన్ ట్యాప్‌కు తేడా తెలియని వ్యక్తి కోటంరెడ్డి అంటూ మండిపడ్డారు. ఎన్ని కుయుక్తులు పన్నినా రానున్నది వైసీపీ ప్రభుత్వమేనన్నారు. యువగళం పాదయాత్రలో లోకేష్‌కు జనాధరణ కరువైందన్నారు. ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కోటంరెడ్డి, 'ఆనం'లు పూర్తిగా టీడీపీ ట్రాప్‌లో పడిపోయారన్నారు. అటువంటి వారి వల్ల తమ పార్టీకి ఎటువంటి నష్టం లేదన్నారు.



అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో మంత్రి సురేష్, ఎమ్మెల్యే పీఆర్కే

## 6న టెన్నిస్ జిల్లా జట్ల ఎంపికలు

**గుంటూరు స్పోర్ట్స్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** ఫిబ్రవరి 6వ తేదీన నరసరావుపేటలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో అండర్-14,17బాలబాలికలకు టెన్నిస్ జిల్లా జట్ల ఎంపికలు నిర్వహించబడతాయని పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సి.హెచ్.కోటేశ్వరరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్గొనదలచిన క్రీడాకారులు స్టడీ సర్టిఫికేట్,ఆధార్‌కార్డు,డేట్ ఆఫ్ బర్త్ జిరాక్స్‌కాపీ తీసుకొని రావాలని అన్నారు.

## "కృతి" సంస్థ సామాజిక సేవలు అభినందనీయం

**-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ జి.శివరామకృష్ణప్రసాద్**

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** భారతదేశం స్వాతంత్ర్యం సాధించి ఏడు దశాబ్దాలు గడిచి అనేక రంగాల్లో అభివృద్ధి సాధించినప్పటికీ ఇప్పటికీ తిండి,బట్ట,నివాసం లేని కోట్లాదిమందికి "కృతి" లాంటి స్వచ్ఛంధ సంస్థల ఆలంబన ఎంతైనా అవసరం ఉందని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.శివరామకృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.శనివారం వింజనంపాడు కేకేఆర్ అండ్ కె ఎస్సార్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్(కిట్స్) కళాశాలలో తేజస్వి ఫౌండేషన్,విఎస్‌ఆర్ ఫౌండేషన్,గుంటూరు లై బ్రేరియన్స్ ఫోరం,గౌతమ సొసైటీ ఫర్ సోషల్ సర్వీస్ సంయుక్తాధ్వర్యంలో కృతి స్వచ్ఛంద సంస్థ ద్వారా విద్యార్థుల చైతన్య క్రమం నిర్వహించారు.జ్యోతి ప్రజ్వలన చేసి ముఖ్యఅతిథూ పాల్గొన్న జస్టిస్ శివరామకృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఆకలి తర్వాత మనిషికి అత్యవసరమైంది దుస్తులని ఎండకి ఎండుతూ వానకు తడుస్తూ చలికి తట్టుకోలేని అభాగ్యులు లక్షలాదిమంది ఈదేశంలో ఉన్నారని చెప్పారు.ప్రపంచంలో అనేక దేశాలతో పాటు ఉత్తర భారతదేశంలో చలికి తట్టుకోలేని లక్షలాదిమందికి ఉన్ని దుస్తులు ఇవ్వడం ఉద్యమంగా చేస్తున్నారన్నారు.కృతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర పి.వి.మల్లేశ్వర్ మాట్లాడుతూ గత దశాబ్దాలు కాలంగా ఫౌండేషన్ ద్వారా కళాశాల,పాఠశాల స్థాయి విద్యార్థులకు లక్ష్యాల్య నిర్దేశిత కార్యక్రమాలతో పాటు వారిలో సేవాభావం కలిగేలా అనేక కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు.కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ స్వయంపాలిత కళాశాలగా ఉన్న కిట్స్ నాణ్యమైన విద్యాబోధనతోపాటు విద్యార్థుల్లో సామాజిక స్పృహ,సేవాభావం,ప్రేరణ కలిగేలా కార్యక్రమాలు అమలు పరుస్తున్నట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమకు పనికిరాని దుస్తులను సేకరించి అవసరమైనవారికి అందించే లాగున ప్రత్యేక బ్యాగులను అతిథుల చేత విద్యార్థులకు అంజేశారు.జస్టిస్ శివరామకృష్ణప్రసాద్‌ను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి కోయి శేఖర్,డైరెక్టర్ డాక్టర్ హరిబాబు,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు,లైబ్రేరియన్ షేక్ రజియా,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.




## కామ్రేడ్ డేవిడ్‌ను పరామర్శిస్తున్న చిన కామ్రేడ్ దోనేపూడి శంకర్

**ఎ కొండూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడి చికిత్స పొందుతున్న ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి మేకల డేవిడ్‌ను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ దోనేపూడి శంకర్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బట్టి రాయప్ప దళిత హక్కుల పోరాట సమితి విజయవాడ నగర అధ్యక్షుడు సంగుల పేరయ్య, ప్రజా సంఘాల జెఎసి గద్దల ఆదాం ప్రజా సంఘాల జెఎసి గద్దల ఆదాం ప్రజా సంఘాల జెఎసి కార్యదర్శి ఎం.రంజిత్ కుమార్ శనివారం చీమలపాడులో పరామర్శించారు. త్వరగా కోలుకొని ప్రజా సమస్యలపై హక్కులపై పోరాటం చేస్తూ పార్టీని అన్ని విధాల ముందుకు తీసుకొని వెళ్లాలని వీరు మనోధైర్యం కల్పించారు. తిరువూరు నియోజకవర్గ మండల సిపిఐ సీనియర్ నాయకుడు దాడి ఆదినారాయణ పంచి మోహన్‌రావు, ఎస్‌కె కరీముల్లా తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.



## రక్తదానం మరొకరికి ప్రాణదానం

**ఎ కొండూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** రక్తదానం ఇవ్వటం ద్వారా మరొకరికి ప్రాణదానం చేసినట్లేనని ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ ప్రెసిడెంట్ వాళ్ల సురేష్ అన్నారు. నడి తిరువూరుకు చెందిన కదారి మాణిక్యంకు అత్యవసరంగా ఎ పాజిటివ్ బ్లడ్ అవసరం కాగా మాణిక్యం కుటుంబ సభ్యులు స్థానికంగా ఎంవిఎస్ హాస్పిటల్ నుండి చరవాణి ద్వారా వాళ్ల సురేష్‌ను సంప్రదించిన వెంటనే స్పందించి హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యుడు ఎ కొండూరు మండలం పోలిశెట్టిపాడు గ్రామానికి చెందిన గొల్లమందల మహేష్‌కు ఎ+గ్రూప్ బ్లడ్ అవసరమని తెలుపగా వెంటనే మహేష్ ఎంవిఎస్ హాస్పిటల్‌కు వెళ్లి బ్లడ్ డొనేట్ చేసి ఒకరికి ప్రాణదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులు బివిఆర్, మద్దిబోయిన నరేష్, తాళ్లూరి అర్జున్ తదితరులు పాల్గొన్నారు. రోగి మాణిక్యం కుటుంబ సభ్యులు హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్‌కు కృతజ్ఞతలు తెలిపారు.




**బహిరంగ ప్రకటన**

నా క్లయింట్ అయిన శ్రీమతి గుత్తా రాజేశ్వరి భర్త రంగారావు,భట్టిప్రోలు మండలం పెదపులివర్రు గ్రామ సర్వే నెంబర్551/12లోని 464-1/4 చ.గ ఇంటి స్థలమును ది.12.08.2010వ తేదీన శ్రీయుత సబ్‌రిజిస్ట్రర్ అధికారి వారి కార్యాలయం నందు దస్తవేజ్ నెంబర్ 1684/2010 ద్వారా శ్రీ గుత్తా నరసింహారావు వద్ద క్రయము పొంది అనుభవించు ఆస్తి అయి ఉన్నది. ఈ ఆస్తిపై ఎవ్వరికైన ఎటువంటి అభ్యంతరాలు/ క్లెయిమ్స్ ఉన్నయెడల 7 రోజుల్లో ఈ క్రింది తెలిపిన చిరునామాకు తెలియజేయగలరు. ఫోన్‌నెంబర్: 9676761999

బొర్రా వెంకటేశ్వరరావు, అడ్వకేట్, రేపల్లె,ఫోన్: 994979001

# అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

## -ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి

**మంగళగిరి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** నగరంలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని నగరపాలక సంస్థ అధికారులు కూడా ఎప్పటికప్పుడు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ కాంట్రాక్టర్లకు తగు సూచనలు ఇవ్వాలని ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి అన్నారు.పాతమంగళగిరి అంజుమన్ స్మశాన వాటికలో చేపట్టిన పలు అభివృద్ధి నిర్మాణ పనులను శనివారం ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవిలతో కలసి ఎమ్మెల్యే ఆర్కే పరిశీలించారు.కార్యక్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్ మునగాల మల్లేశ్వరరావు,ఎండి ఇక్బాల్ అహ్మద్,ఎండి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.



**--పెద్దకోనేరు అభివృద్ధి పనులు పరిశీలన**

నగరంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన పెద్దకోనేరు (కళ్యాణ పుష్కరిణి) అభివృద్ధి పనులను శనివారం ఎమ్మెల్యే ఆర్కే,ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవిలతో కలసి పరిశీలించి దేవస్థాన అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో దేవస్థాన ఈవో రామకోటిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు

**-మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందుల కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆర్కే సూచించారు.శనివారం నగరంలోని శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవిలతో కలసి స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించి అనంతరం మహాశివరాత్రి ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు.తర్వాత జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులు,పాలకవర్గ సభ్యులకు సూచించారు.కార్యక్రమంలో ఆలయ ఈవో అన్నపరెడ్డి రామకోటిరెడ్డి,ఆలయ కమిటీ చైర్‌పర్సన్ నేరేళ్ళ లక్ష్మీరాధికతో పాటు పలువురు పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

**-ఎమ్మెల్యే ఆర్కేకు బార్ అసోసియేషన్ సభ్యుల కృతజ్ఞతలు**

నగరంలోని ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో శనివారం అసోసియేషన్ సభ్యులు,న్యాయవాదులు ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు.మంగళగిరి ప్రాంత ప్రజల,న్యాయవాదుల చిరకాల కోరికగా మిగిలిన అదనపు కోర్టు మంజూరుకు ఎమ్మెల్యే ఆర్కే విశేష కృషిచేశారని కొనియాడారు.ఈ సందర్భంగా న్యాయవాదులు,ఎమ్మెల్యే ఆర్కే,ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి లకు జీవో కాపీ,పూలమొక్కను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

# తాడేపల్లిలో కొనసాగుతున్న హాత్ సే హాత్ జోడో యాత్ర

**తాడేపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** దేశంలో పెట్రోల్,డీజిల్,గ్యాస్ నిత్యావసర సరుకులు అదుపులోనికి రావాలంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రావాలని కాంగ్రెస్ పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ సలీం అన్నారు.శనివారం తాడేపల్లిలో కాంగ్రెస్ పాదయాత్ర రెండోరోజుకు చేరుకుంది.తాడేపల్లి సాయి బాబా గుడివద్ద నుండి సలాం సెంటర్,మున్సిపల్ కార్యాలయం,నెహ్రూబొమ్మ సెంటర్,కొత్తూరు మీదుగా అమరారెడ్డినగర్ కు చేరుకుంది.ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాల వలన ప్రజలు విసుగుచెందారన్నారు.ప్రభుత్వ సంస్థలన్నింటినీ కేంద్ర ప్రభుత్వం ప్రైవేటుపరం చేస్తుందన్నారు.దేశంలో నిరుద్యోగం బాగా పెరిగిందన్నారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోనికి తీసుకురావడానికి కృషిచేయాలన్నారు.రాహుల్‌గాంధీ నాయకత్వంలో భారత్ జోడోయాత్ర విజయవంతమైందన్నారు.కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దర్శనపు శామ్యూల్,సీనియర్ నాయకులు గోలి సాంబశివరావు చౌదరి,శారద,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# వాలీబాల్ జాతీయస్థాయి పోటీలకు నిడమర్రు విద్యార్థి ఎంపిక

**మంగళగిరి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** నిడమర్రు జిల్లా పరిషత్ హైస్కూలుకు చెందిన పదో తరగతి విద్యార్థి కట్టెపోగు మహేంద్ర జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం.శివనాగేశ్వరరావు శనివారం తెలిపారు.యూత్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గత 28,29,30తేదీల్లో హర్యాన రాష్ట్రంలో జరిగిన వాలీబాల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంనుంచి వాలీబాల్ పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబరిచాడు.ప్రతిభకు గోల్డ్‌మెడల్‌ను అందించారు.ఈ సందర్భంగా మహేంద్రను హెచ్ఎం శివనాగేశ్వరరావు,పడి నూతక్కి రవి,పిఎంసీ చైర్మన్ బి.రాంబాబు,ఉపాధ్యాయులు,గ్రామపెద్దలు అభినందించారు.



# ఇంటర్ కళాశాలల క్రికెట్ టోర్నమెంట్‌లో బీఈసీ విజయం

**బాపట్లరూరల్,జనవరి04,ప్రభాతవార్త :**

అచార్య నాగార్జున యూనివర్శిటీ ఇంటర్ కళాశాలల క్రికెట్‌టోర్నమెంట్‌లో బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల విజయం సాధించిందని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పనేని శ్రీనివాసరావు అన్నారు. స్థానిక బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఇంటర్ కళాశాలల క్రికెట్‌టోర్నమెంట్‌ను ఆయన ప్రారంబించారు.ఈ సందర్భంగా ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ మొదటిరోజు జరిగిన క్రికెట్ పోటీలలో బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల చెబ్రోలు హనుమయ్య ఫార్మశీ కళాశాలపై నాల్గు వికెట్ల తేడాతో విజయంసాధించిందన్నారు. హనుమయ్య కళాశాల 18 ఓవర్లలో 96 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్‌కు దిగిన బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల 12 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 97 పరుగులు చేసి విజయం సాదించిందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి మానం నాగేశ్వరరావు,ఉపాధ్యక్షులు దోప్పల పూడి రామమోహన్‌రావు,దిలీప్‌కుమార్,జాయింట్ సెక్రటరీ హరిపద్మప్రసాద్,ప్రిన్సిపల్ షేక్ నజీర్,కళాశా ఫిజికల్ డైరెక్టర్ అంకమ్మ చౌదరి,క్రిడాకారులు,తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ,ఎస్టీ స్మశాన వాటికలకు స్థల సేకరణ వేగవంతం చేయాలి

**బాపట్ల,పిబ్రవరి,4,ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్టీ,ఎస్సీ కాలనీలలో స్మశాన వాటికల సమస్యలు లేకుండా చూడాలని అదేశించారని ఎంపిపి చిన్నపోతుల హరిబాబు అన్నారు. .స్థానిక ఎంపిడివో కార్యాలంలో శనివారం జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీఎస్సీ స్మశానాల స్థల సేకరణకు వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల కోసం ప్రజలు ఎదుర్కొన సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం సమకూర్చే నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చెపట్టాలన్నారు. అనంతరం ఎంపిడివో రాధాకృష్ణ మాట్లాడుతూ జనరల్ బాడీ సమావేశంలో అన్ని ప్రభుత్వ శాఖల నుంచి మండలస్థాయి అదికారులు తప్పని సరిగా పాల్గొనాలన్నారు. నవరత్నాల పథకాలతో పాటు రోడ్లు ,భవణాలు,ఉపాది హామీ పనులు,ఇతర సంక్షేమ పదకాలు అమలులో చిత్తశుద్దితో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఈవోపిఆర్డి పులిశరత్‌బాబు,పరిపాలనాధికారి రజనీ,వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు,ఎంపిటీసి సభ్యులు,గ్రామ సర్పంచ్‌లు పంచాయితి కార్యదర్శులు,పాల్గొన్నారు.



బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# పలు స్థలాలు పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**పొన్నూరు, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** సుమారు రెండు దశాబ్దాలుగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణానికి స్థలం దొరకక భవనాల నిర్మాణం ప్రారంభం కాలేదు. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని వల్లభరావుపాలెం గ్రామానికి చెందిన వైసీపి నాయకుడు, ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు కళాశాలకు స్థలాన్ని ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. సదరు స్థలాన్ని పరిశీలించేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ గనియ రాజకుమారి పొన్నూరు వచ్చారు. పట్టణంలో సబ్ కోర్టు నిర్మాణానికి స్థలం అవసరం అయివున్నందున జిల్లా ఆర్టీసి డిపోకు చెందిన స్థలం య.0.35సెంట్లను పరిశీలించారు. పట్టణంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రభుత్వ భవనంలో నిర్వహిస్తుండగా, అదనపు కోర్టును దేవాదాయధర్మాదాయశాఖకు చెందిన సత్రంలో అద్దెకు నిర్వహిస్తున్నారు. ఈ రెండు కోర్టులు కాక పట్టణానికి సబ్‌కోర్టు కూడా మంజూరు కావడంతో స్థలం అవసరం ఉంది. దీంతో గతంలో జిల్లా జడ్జి పొన్నూరు వచ్చి స్థలాన్ని పరిశీలించారు. పట్టణంలో కోర్టుల భవన నిర్మాణానికి స్థలం అవసరమని ప్రభుత్వానికి నివేదిక పంపడంతో జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి స్థలాలను పరిశీలించేందుకు వచ్చారు. జాయింట్ కలెక్టర్ వెంట తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, ఇన్‌చార్జి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుంకర కోటయ్య, దాత దాసరి నారాయణరావు తదితరులున్నారు.



# విజ్ఞాన్స్‌లో ఘనంగా వర్టెక్స్

**పొన్నూరు, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో విజ్ఞాన్ ఆన్‌లైన్ కార్యకలాపాలు ప్రారంభించి ఒక సంవత్సరం పూర్తైన సందర్భంగా వర్టెక్స్(విజ్ఞాన్ ఆన్‌లైన్ రిక్రీయేషనల్ అండ్ ట్రాన్స్‌ఫర్మేషనల్ ఎక్స్‌పిరియన్స్ అనే కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజ్ఞాన్ ఆన్‌లైన్ ద్వారా బీబీఏ(జనరల్), ఎంబీఏ(హెచ్ఆర్), ఎంబీఏ(ఫైనాన్స్), ఎంబీఏ(జనరల్), బీసీఏ, ఎంసిఏ విభాగాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థులందరూ ఈ కార్యక్రమం ద్వారా ఆత్మీయంగా కలుసుకున్నారు. విద్యార్థుల కోసం వీవోఎక్స్(విజ్ఞాన్ ఆన్‌లైన్ ఎక్స్‌పిరీయన్స్) అనే ప్లాట్‌ఫామ్‌ను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీపుల్, స్ట్రాటజీ, కల్చర్ అండ్ హ్యాపినెస్ అట్ లిట్మస్7 హెడ్ అరవింద్ వారియర్ మాట్లాడుతూ వీవోఎక్స్ వల్ల విద్యార్థులకు ఇండస్ట్రీ ఎక్స్‌పర్ట్‌లతో పాటు ప్రముఖ విద్యావేత్తల నుంచి గైడెన్స్‌తో కూడిన మెంటర్‌షిప్ పొందే అవకాశం ఉందన్నారు. దీని వల్ల విద్యార్థులు పరిపూర్ణమైన అభివృద్ధి సాధించడంతో పాటు వారితో సంభాషించడం, వారి విజయ ప్రయాణం గురించి తెలుసుకోవడానికి అవకాశం లభిస్తుందన్నారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ 21వ శతాబ్దంలో విద్యార్థులు ఉపాధ్యాయులపైనే ఆధారపడకూడదన్నారు. ఎవరైతే స్వయం శిక్షణ(సెల్ఫ్ లెర్నింగ్) చేస్తారో వాళ్ళకే నిజమైన భవిష్యత్తు ఉంటుందన్నారు. నేటి డిజిటల్ యుగంలో ఈ రోజు ఉన్నవి రేపటి రోజున ఉంటాయో లేదో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. క్షణ క్షణం విషయం మారిపోవటం, కొత్త ఆవిష్కరణలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతిదానికి కళాశాలకు వెళ్ళి నేర్చుకంటామంటే కుదిరే పని కాదన్నారు. ఎప్పటికప్పుడు విద్యార్థులు అంతర్జాలంలోకి వెళ్ళి నేర్చుకునేందుకు అలవాటుపడాలన్నారు. విజ్ఞాన్ ఆన్‌లైన్ సీఈఓ నందిగం శ్రీకాంత్ మాట్లాడుతూ విజ్ఞాన్ ఆన్‌లైన్ ద్వారా అడ్మిషన్ పొంది ఈ-లెర్నింగ్‌లో కోర్సును అభ్యసిస్తున్న విద్యార్థులందరినీ వర్టెక్స్ కార్యక్రమం ద్వారా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కేవలం ఒక్క సంవత్సర కాల వ్యవధిలో విజ్ఞాన్ ఆన్‌లైన్ ద్వారా భారీ సంఖ్యలో విద్యార్థులు నమోదు చేసుకునేందుకు కృషి చేసిన అధ్యాపక బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, వీసి, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, సీఈఓ డైరెక్టర్ డాక్టర్ ఎన్.వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# చదువులమ్మ కొలువులో విద్యావాణి విగ్రహావిష్కరణ అభినందనీయం

**తెనాలి, ఫిబ్రవరి 4, ప్రభాత వార్త :** మున్సిపల్ పురపాలక సంఘ పాఠశాలల్లో దొడ్డపనేని ఇందిరా బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతి సంవత్సరం విశేష ప్రతిభను చాటుకుంటున్న నేపథ్యంలో ప్రముఖ రంగస్థల నటులు నూరేళ్ళ రంగస్థలి రచయిత నేతిపరమేశ్వర శర్మ జ్ఞాపకార్థం చదువులమ్మ కొలువులో విద్యావాణి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు దోహదపడిందని పరమేశ్వరశర్మ కుటుంబ సభ్యులు అభినందనీయులని ఎమ్మెల్యే శివకుమార్ అన్నారు. స్థానిక కొత్తపేటలోని దొడ్డపనేని ఇందిరా మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో నూరేళ్ళ రంగస్థలి రచయిత నేతి పరమేశ్వరశర్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు సరస్వతి మాత విగ్రహాన్ని స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేయగా శనివారం ఎమ్మెల్యే శివకుమార్ ఆత్మీయ అతిథిగా పాల్గొని సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. పాఠశాలలో చదువులమ్మ సరస్వతిమాత విగ్రహాన్ని ఏర్పాటు చేసిన పరమేశ్వరశర్మ కుటుంబ సభ్యులను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, పరమేశ్వరశర్మ కుటుంబ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అన్నదమ్ముల కొట్లాటలో తమ్ముడికి రిమాండ్

**తెనాలి, ఫిబవరి 4, ప్రభాత వార్త :** మండలంలోని ఖాజీపేట గ్రామానికి చెందిన కాళిశెట్టి వెంకటేశ్వరరావు అతని సోదరుడు శ్రీనివాసరావుల మధ్య గత నెల 29వ తేదిన చోటు చేసుకున్న కుటుంబ కలహాల ఘర్షణకు దారి తీశాయి. రూరల్ సిఐ దర్యాప్తులోకాళిశెట్టి వెంకటేశ్వరరావు తీవ్రమైన గాయాలు కావడంతో శ్రీనివాసరావును అరెస్టు చేశారు. శనివారం సెకెండ్ ఎఎంఎం న్యాయమూర్తి సీతాదేవి ముందు హాజరు పరచగా 14రోజులు రిమాండ్ విధించినట్లు సిఐ తెలిపారు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఘర్షణలకు తావు లేకుండా శాంతియుతంగా సమస్యలను పరిష్కరించునే విధానాన్ని అవలంభించాలని సిఐ కోరారు.

# అంకెల గారపడి పథకాలతో బడుగులను కుంగదీస్తున్న వైకాపా పాలన

**తెనాలి, ఫిబ్రవరి 4, ప్రభాత వార్త :**

అంకెల గారడి పథకాలతో బడుగు, బలహీన వర్గాల ఉద్ధరిస్తున్నట్లుగా ప్రచారానికి పరిమితమవుతూ వివిధ అంశాల్లో ప్రజలపై బాదుడు ప్రయోగిస్తున్న జగన్ పాలన పట్ల జనం విసిగెత్తిపోయారని సైకో పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. 17వ వార్డులో శనివారం నిర్వహించిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పార్టీ శ్రేణులతో వార్డులో పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి ఈ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకునే ప్రయత్నంలో ప్రజల నుండి డ్లికరేషన్లు పూర్తి చేయించారు. పలుచోట్ల ప్రజల నుండి వచ్చిన అభ్యంతరాలను ప్రస్తావిస్తూ నమ్మి ఓటు వేసి గెలిపించినందుకు సామాన్య, మధ్య తరగతి కుటుంబాలను నట్టేట ముంచుతున్నారని, ప్రజలు తమ ఇబ్బందులను ఎకరువుపెట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అన్నం పిన్నారావు, కావేటి సామ్రాజ్యం, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు పాల్గొన్నారు.



# అవాంతరాలు అధిగమిస్తూ పథకాలు అమలు చేస్తున్న సిఎం

**తెనాలి, ఫిబ్రవరి 4, ప్రభాత వార్త :** సార్వత్రిక ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను నవరత్నాల ద్వారా అమలు చేయడంలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా వాటిని అధిగమిస్తూ అర్హులైన పేదలందరికి సంక్షేమాన్ని పంపిణీ చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి దేశ వ్యాప్తంగా ఉన్న అనేక రాష్ట్రాల పాలకులకు ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే శివకుమార్ అన్నారు. పట్టణ పరిధిలో 29వ వార్డులోని సుగాలీ కాలనీలో శనివారం 3వ రోజులుగా ఎమ్మెల్యే శివకుమార్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో గడప గడపకు జగన్ ప్రభుత్వం కార్యక్రమాన్ని కొనసాగించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్,29వ వార్డు కౌన్సిలర్ రమావత్తు కవితాబాయి, వైఎస్ఆర్‌సిపి నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీలోని ప్రతి ఇంటికి గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చేరుతున్న తీరును ప్రతి గడపలో అడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుక పెంపుదల, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేదోడు, వైఎస్ఆర్ భరోసా ఇలా నవరత్నాల్లోని పదకాల పంపిణీ తీరును తెలుసుకున్న ఎమ్మెల్యే శివకుమార్ మీడియాతో మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఖచ్చితమైన నిర్ణయాలతో సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరువ చేస్తున్నందనే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుందన్నారు. గత ప్రభుత్వం వదలివెళ్ళిన అప్పులు, ప్రకృతి భీభత్సాన్ని సైతం తట్టుకుని ప్రజలకు మేలు చేస్తున్న జగనన్న మంచి మనస్సు, దూరదృష్టి మరెవ్వరికి ఉండదని శివకుమార్ సిఎం జగన్‌కు కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



# అంకెల గారపడి పథకాలతో బడుగులను కుంగదీస్తున్న వైకాపా

**తెనాలి, ఫిబ్రవరి 4, ప్రభాత వార్త :** అంకెల గారడి పథకాలతో బడుగు, బలహీన వర్గాల ఉద్ధరిస్తున్నట్లుగా ప్రచారానికి పరిమితమవుతూ వివిధ అంశాల్లో ప్రజలపై బాదుడు ప్రయోగిస్తున్న జగన్ పాలన పట్ల జనం విసిగెత్తిపోయారని సైకో పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. 17వ వార్డులో శనివారం నిర్వహించిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పార్టీ శ్రేణులతో వార్డులో పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి ఈ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకునే ప్రయత్నంలో ప్రజల నుండి డ్లికరేషన్లు పూర్తి చేయించారు. పలుచోట్ల ప్రజల నుండి వచ్చిన అభ్యంతరాలను ప్రస్తావిస్తూ నమ్మి ఓటు వేసి గెలిపించినందుకు సామాన్య, మధ్య తరగతి కుటుంబాలను నట్టేట ముంచుతున్నారని, ప్రజలు తమ ఇబ్బందులను ఎకరువుపెట్టారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అన్నం పిన్నారావు, కావేటి సామ్రాజ్యం, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# జగనన్న విదేశీ విద్యాదీవెన సువర్ణ అధ్యాయమా?

**తెనాలి, ఫిబ్రవరి 4, ప్రభాత వార్త :** జనాన్ని నమ్మించి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గడచిన మూడు సంవత్సరాలుగా అంబేద్కర్ విదేశీ విద్యాదీవెన పథకానికి తూట్లు పొడిచి తాజాగా జగనన్న విదేశీ విద్యాదీవెన సువర్ణ అధ్యాయమని ఆర్భాటంగా ప్రచారం చేసుకోవడం హాస్యస్పదంగా ఉందని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు ఎద్దేవ చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మల్లవరపు విజయ్ మాట్లాడుతూముఖ్యమంత్రి జగన్ నిద్రపోతున్నాడా ప్రజలు నిద్రపోతున్నారా అర్థం కాని విధంగా ఆర్భాటపు అసత్య ప్రచారాలు ప్రజలు గమనించాలన్నారు. 2016నుండి 19వరకు తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో అంబేద్కర్ విదేశీ విద్యా విధానం పేద, బడుగు, బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలకు ఉపయుక్తంగా ఉందని జగన్ అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనకు తూట్లు పొడిచారన్నారు. నాటి ప్రభుత్వం ఐదేళ్ళ కాలంలో 364కోట్లు వ్యయంతో 1926మందికి అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన ద్వారా అవకాశాలు కల్పిస్తే నేటి ప్రభుత్వం జగనన్న విదేశీ విద్యాదీవెన ప్రకటించడం హాస్పస్పదం అన్నారు. రాజ్యాంగ సూర్తి ప్రధాన బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును తొలగించి తన పేరు మీద విదేశీ విద్యాదీవెన పెట్టుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ పథకంలో కేవలం 219మందికి రూ.19.95కోట్లు కేటాయించారని చెబుతూ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో ఇదో తరహా ప్రచారంలా ఉంది కాని, వాస్తవంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు ఒరిగేది ఏమీ లేదన్నారు. ఎస్టీలకు అయితే జగనన్న విదేశీ విద్యాదీవెనలో అవకాశమే లేకపోవడం ప్రజలు గమనించాల్సిన అంశమన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు కంచర్ల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు వేగేశన వితరణ

**బాపట్లరూరల్,ఫిబ్రవరి,04,ప్రభాతవార్త :** బాధితులకు సేవా సహాయాన్ని అందించటంలో వేగేశన పౌండేషన్ ఎప్పుడు ముందంజలో ఉంటుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్,వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. పట్టణంలోని 12 వార్డు వెంగళవిహార్,పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామ పంచాయితిలో నదిముల్లా యపాలెం లో ప్రమాదవశాత్తు ఆగ్నికి రెండు పూరి గృహాలు దగ్గమైయ్యాయి.విషయం తెలుసు కున్న టిడిపి ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు.బాదిత కుటుంబాలను పరామర్శించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సేవలను.,సహాయసహాకారాలను అందిచంటం వేగేశన ఫౌండేషన్ లక్ష్యమన్నారు.అనేక సంవత్సరాలుగా నియోజకవర్గ పరిదిలోని అనేక మంది బాదితులకు వేగేశన పౌండేషన్ ద్వారా సహాయ సహాకారాలు అందించటం జరిగిందన్నారు. దానిలో భాగంగానే నదిముల్లాయపాలెంలోని షేక్ అధాంకు చెందిన పశువుల పాక, ,వెంగళవిహార్‌కు చెందిన చింతా సుదేవ్‌ల పూరిళ్లు పూర్తిగా కాలిపోవడంతో బాదితులు రోడ్డున పడ్డారన్నారు. ఈ ప్రమాదంలో వస్తువులన్ని పూర్తిగా దగ్గమయ్యాయన్నారు.బాదితులకు తమ వంతు సహాయంగా ఆర్థిక సహాయాన్ని అందించామన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,బీమా లీలాకృష్ణ,విన్నకోట వీరయ్యానాయుడు,తదితరులు పాల్గొన్నారు.



# గాయత్రి మహిళా సంగీత సన్మండలి రజతోత్సవ సభ

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై గాయత్రి మహిళా సంగీత సన్మండలి రజతోత్సవ సభల సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఎం.వై.శేషురాణి ఆధ్వర్యంలో శనివారం విదూషి విష్ణుబొట్ల శ్రీపూర్ణ గాయత్రి శివాని,హైదరాబాద్ వారికి అతిధులు గాయత్రి యువ సంగీతరత్న బిరుదు ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నంబూరు ఛిట్‌ఫండ్ (ప్రై)లిమిటెడ్,గుంటూరు,ఎండి కొండా కోటిరెడ్డి,తిరుప్పావై అమృతవర్షిణి ఆర్షవిద్య విశారద డాక్టర్ కోగంటి వెంకట శ్రీరంగ నాయకి పాల్గొని జ్యోతిప్రజ్వల గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం పూర్ణ గాయత్రి వయోలిన్ సోలో శాస్త్రీయ సంగీత కచేరి మోహనవర్ణంతో ప్రారంభించి సిద్ధి వినాయకం,భావములోన అంటూ పలు కీర్తనలను వీనుల విందుగా వాయులీనంపై పలికించారు.వీరికి మృదంగం పై కె.అరవింద్,హైదరాబాద్, ఘటంపై సరస్వతుల హనుమంతరావు,తాడేపల్లి గూడెం,చక్కటి వాయిద్య సహాకారాన్ని అందించారు.కార్యక్రమాలను కార్యదర్శి మంగాదేవి,లలిత పర్యవేక్షించారు.



# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పతనానిక చేర్చిన వైకాపా

**యరపతినేని శ్రీనివాసరావు**

**పిడుగురాళ్ళ,పిబ్రవరి 4, ప్రభాతవార్త:** వైసిపి అధికారంలో వచ్చాక రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పతనావ్యవస్థకి చేర్చిందని గురజాల మాజీ శాసనసభయలు యరపతినేని అన్నారు.శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చాక రాష్ట్రాన్ని అదోగతిపాలు చేసిందని,ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఆయన పేర్కొన్నారు.



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెట్టుబడుదారులు ఇతర రాష్ట్రాలకు వెళ్ళిపోయారని అన్నారు.వైసిపి ప్రభుత్వంకు ఒక్కసారి అవకాశం ఇస్తే కరెంటు తీగలను పట్టుకున్నట్లేనని ఆనాడే తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు చెప్పారని అన్నారు.రాష్ట్ర ప్రజల బాగోగులు చూడాల్సిన భాధ్యత నాయకులపై ఉందని కానీ వైసిపి అన్ని విధాలుగా ప్రజలను దోచుకంటుందని పేర్కొన్నారు.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఆస్తులన్నింటిని తాకట్టు పెట్టిందని రాష్ట్రంలోని పోర్టులు అన్నింటిని అమ్మేశారని తెలపారు.రాష్ట్రాన్ని దివాలా తీయించిందని అన్నారు.వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు వత్తాసు పలుకటం చాలా సిగ్గుచేటన్నారు.వైసిపి అధికారంలోకి వచ్చాక 70వేసుల్లో ఐఏఎస్ అధికారులు కోర్టులో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పండిందని పేర్కొన్నారు.లోకేష్ పాదయాత్రలో అడుగడుగున అటంకాలు కల్పిస్తూ పాదయాత్రను రాకుండా చూడాలని జగన్ చూస్తున్నారని ఇది చాలా సిగ్గుచేటు అన్నారు.తెలుగుదేశం ప్రభుత్వంలో ఇప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఓదార్పు యాత్ర చేస్తుంటే చంద్రబాబు నాయుడు సెక్యూరిటి కల్పించి అవకాశం ఇచ్చారన్నారు.అంతే కాకుండా ఆయన తండ్రి రాజశేఖర్‌రెడ్డి కూడా పాదయాత్ర చేసారని అప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉందని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సెక్యూరిటీ కల్పించి పాదయాత్ర చేసుకునే అవకాశం కల్పించడం చంద్రబాబు హుందాతనానికి నిదర్శనం అన్నారు.కానీ ఈనాడు లోకేష్ పాదయాత్ర చేస్తుంటే జగన్ గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయన్నారు.వైసిపి నాయకులు జగన్ పులివెందుల పులి అనుకుంటున్నారని కానీ ఆయన పులివెందుల పిల్లి అని అన్నారు.రాష్ట్రంలో 36 మంది వైసిపి ఎమ్మెల్యేలు తొమ్మిది మంది ఎంపీలు తెలుగుదేశం టచ్‌లో ఉన్నారని తెలిపారు.జగన్మోహన్‌రెడ్డి ఫ్రస్టేషన్లో ఉన్నారని తన ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నాడని పేరో ్కన్నారు.రాష్ట్రంలో లిక్కర్,ఇసుక దొంగతోట్లు వ్యాపారం ఎక్కువైపోయిందన్నారు.రాబోయే ఎన్నికల్లో వైసిపి నాయకులు దొంగ నోట్లను ప్రజలకు అంటగడతారని ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు.వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యాక్రమంలో తేదేపా నేతుల తదితరులు పాల్గొన్నారు.

# ఛైర్‌పర్సన్‌గా భాధ్యతలు చేపట్టిన కొప్పుల సుబ్బమ్మసాంబయ్య

**దాచేపల్లి, పిబ్రవరి 4, ప్రభాతవార్త:** దాచేపల్లి నగరపంచాయితీ ఛైర్‌పర్సన్‌గా కొప్పుల సుబ్బమ్మసాంబయ్య శనివారం భాద్యతలు చేపట్టారు.ఈ సందర్బంగా నగరపంచాయితీ కౌన్సిలర్లు,నగరపంచాయితీ సిబ్బంది,మండలంలోని వివిధ హోదాల్లో వున్న వైసిపి నాయకులు ఛైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మసాంబయ్యకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం



ఛైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మసాంబయ్య మిడియాతో మాట్లాడుతూ దాచేపల్లి నగరపంచాయితిని శాసనసభ్యులు కాసుమహేషరెడ్డి,ఎంపి శ్రీకృష్ణదేవరాయలు ఆశిస్సులతో మరిన్ని నిధులు తీసుకొచ్చి దాచేపల్లి నగరపంచాయితీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని 2024 ఎన్నికలలో మరళా గురజాల శాసనసభ్యులు కాసుమహేష్‌రెడ్డి గెలిచే విధంగా కృషి చేస్తామని అన్నారు.

# పెదగార్లపాడులో ఉచిత మెగా వైద్య శిబిరం

**పిడుగురాళ్ళ, పిబ్రవరి 4, ప్రభాతవార్త:** ఉన్నం చారిటబుల ట్రస్ట్ ఉన్నం హస్పిటల్ వారి సౌజన్యంతో ఆదివారం పెదగార్లపాడు గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యులు ఉన్నం నాగ మల్లిఖార్జునరావు శనివరం తెలిపారు.ఈ వైద్య శిబిరంలో ఎముకలు,కీళ్ళు ,వెన్నుపూస,నడుమునొప్పి,మోకాళ్ళనొప్పితోపాటు స్త్రీలలో వచ్చే నెలసరి సమస్యలు గర్బ సంబంధిత వ్యాధులు,కడుపునొప్పి మొదలగు వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు డాక్టర్ ఉన్నం నాగ మల్లిఖార్జునరావు తెలిపారు.ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా ఆపరేషన్‌లు చేయబడునని ఈ అవకాశాన్ని పరిసరప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.శ్రీనివాసరావు అన్నారు. శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విద్యార్థులు గంజాయి, కొకైన్, హెరాయిన్ వంటి మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలన్నారు. ఆంధ్రప్రదేశ్ సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేయాలనే దృఢ సంకల్పంతో ఆ వైపుగా అడుగులు వేస్తున్నారన్నారు. డ్రగ్స్ వినియోగిస్తే జీవితం చిన్నాభిన్నం అవుతుందన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన నేరాలను ప్రోత్సహిస్తే 10-20 సంవత్సరాలు శిక్ష పడుతుందన్నారు. డ్రగ్స్ తీసుకుంటే మరణం జరగవచ్చుని, డ్రగ్స్‌కు బానిస కావద్దన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకొని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలియజేశారు.

# కాపు యువసేన అధ్యక్షునిగా రవికిరణ్

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కాపు యువసేన ఉపాధ్యక్షునిగా కంచుపర్తి రవికిరణ్‌ను శనివారం నియమించారు. పల్నాడు జిల్లా పరిధిలోని కాపులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కాపులకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కులస్తుల అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తానన్నారు. తన పదవి కాలం మూడేళ్ళ పాటు కొనసాగుతుందని తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన యువసేన రాష్ట్ర అధ్యక్షులు కర్ణా శ్రీనివాసరావుకు ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు రవికిరణ్ కృతజ్ఞతలు తెలిపారు.



# జగనన్న లబ్దిదారులకు రూ.5 లక్షలు ఇవ్వాలి : సిపిఐ

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** జగనన్న లబ్దిదారులకు రూ.5 లక్షలు ఇవ్వాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ నెల 6న పార్టీ నాయకులు జంగాల అజయ్‌కుమార్, ఎ.మారుతీవరప్రసాద్, కాసా రాంబాబు తదితరుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామన్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలు చాలవన్నారు. ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు ప్రభుత్వం 30 లక్షల మందికి ఇంటి స్థలాలు, ఇళ్ళు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఆ హామీ నెరవేరలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఇళ్ళకు రూ.5 లక్షలు ఇవ్వాలని ఆందోళనలు చేస్తున్నామని ఈ సందర్భంగా సిపిఐ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హుస్సేన్, శ్రీనివాసరావు, రాము, రమణారెడ్డి, నిర్మలా, ఇర్మియా తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంరెడ్డి కళాశాల ఆధ్వర్యంలో ర్యాలీ

**నరసరావుపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** ఏఎంరెడ్డి కళాశాల ఆధ్వర్యంలో పట్టణంలో అవగాహన ర్యాలీని శనివారం నిర్వహించారు. కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. ఆరోగ్యం ప్రతి ఒక్కరికీ ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి ఏడాది ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ డేను జరుపుతారని తెలిపారు. క్యాన్సర్ భారిన పడేవారిలో మహిళలు ఎక్కువగా ఉంటున్నారని తెలిపారు. పట్టణంలో ర్యాలీ




నిర్వహించిన ఫార్మసీ విద్యార్థులను అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి అభినందించారు. విద్యార్థులు ఉప్పలపాడు, పెట్లూరివారిపాలెం, పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, మల్లమ్మసెంటర్ తదితర ప్రాంతాలలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు జి.చంద్రశేఖర్, డాక్టర్ కిరణ్, డాక్టర్ భార్గవ్ భూషణ్‌రావు, డాక్టర్ లక్ష్మిసురేఖ తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# త్రికోటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** మహాశివరాత్రి తిరునాళ్ళ ఏర్పాట్లలో భాగంగా త్రికోటేశ్వరస్వామిని శనివారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు స్వామివారి దీవెనలతో పాటు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ స్వామివారి కృపతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. తిరునాళ్ళను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా స్వామివారిని దర్శించుకోవడంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆయన వెంట పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, ఆలయ ఈఓ వేమూరి గోపి తదితరులు పాల్గొన్నారు.



# అశ్వూర్ హాస్పటల్‌లో అధునాతన వైద్యసేవలు

**నరసరావుపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** పట్టణంలోని అశ్వూర్ హాస్పటల్‌లో అధునాతన వైద్యసేవలను అందిస్తున్నట్లు, ముఖ్యంగా గ్యాస్ట్రో, లివర్ అండ్ ఎండోస్కోపి సెంటర్‌గా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఛైర్మన్ డాక్టర్ యండమూరి నిఖిలేష్ శనివారం తెలిపారు. ఉస్మానియా వైద్యశాలలో వైద్య శిక్షణ తీసుకోవడం జరిగిందన్నారు. రెండు వేలకు పైగా ఎండోస్కోపిలు, 500లకు పైగా కొలనోస్కోపిలు, 50 కి పైగా ఇఆర్‌సిపి, 500లకు పైగా లివర్ సిర్రోసిస్‌లకు చికిత్స చేసిన అనుభవం ఉందని ఆయన తెలియజేశారు. వైద్యశాలలో కడుపులో నొప్పి, మంట, ఉబ్బరం, విరోచనాలు, మలబద్ధకం, రక్తపు వాంతులు, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం, కడుపులో అల్సర్, యాసిడ్ మింగిన వారికి చికిత్స అందించబడుతుందన్నారు. దీంతో పాటు లివర్‌కు సంబంధించి పచ్చకామెర్లు, మద్యపానంతో వచ్చే సమస్యలు, లివర్‌లో చీము, ఫ్యాటీలివర్, లివర్ సిర్రోసిస్ వంటి ఆరోగ్య సమస్యలకు ప్రత్యేక వైద్యసేవలను అందిస్తున్నట్లు తెలిపారు. పల్నాడు జిల్లా ప్రజలతో పాటు ప్రకాశం, గుంటూరు జిల్లాల ప్రజలు అశ్వూర్ హాస్పటల్ ఆధ్వర్యంలో అందిస్తున్న వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# హత్యలు, దాడులతో పల్నాడులో ప్రశాంతత కరువు

**నరసరావుపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** హత్యలు, దాడులతో పల్నాడులో ప్రశాంతత కరువైందని మాజీ ఎంపిపి, పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు. రొంపిచర్ల మండల టిడిపి అధ్యక్షులు వెన్నా బాలకోటిరెడ్డిపై జరిగిన హత్య ప్రయత్నాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఏకంగా తుపాకీతో బాలకోటిరెడ్డిపై, తమ పార్టీ నాయకునిపై కాల్పులు జరపడం దారుణమన్నారు. ఇది పూర్తిగా అధికారపార్టీ, పోలీసుల చేతకానితనం, వైఫల్యం అన్నారు. ప్రతిరోజు పల్నాడులో ఎక్కడో ఒక చోట అమాయకులపై, ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై దాడులు జరగడం సర్వసాధారణం అయ్యిందన్నారు. ఇంత జరుగుతున్నా పోలీసులు పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. బాలకోటిరెడ్డిపై ఒకసారి హత్య ప్రయత్నం జరిగిందని దీనిపై తెలుగుదేశంపార్టీ పోలీసులకు ఫిర్యాదు చేసి రక్షణ కల్పించాలని కోరిందన్నారు. అయితే పోలీసులు మాత్రం పూర్తిగా నిర్లక్ష్యం వహించారని, ఆయనకు రక్షణ కల్పించడంలో ఏ మాత్రం శ్రద్ధ చూపలేదన్నారు. ఈ కారణంగానే ఆయనపై ఏకంగా తుపాకీతో కాల్పులు జరిపే పరిస్థితి వచ్చిందని నాగోతు శౌరయ్య తెలిపారు.

# జాతీయ తైక్వాండో పోటీలలో ఎస్‌ఎస్‌ఎన్ కళాశాలకు రజిత పతకం

**నరసరావుపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** స్థానిక ఎస్‌ఎస్‌ఎన్ కళాశాల విద్యార్థిని ఎం.ఎం.అంజలిసాయిలక్ష్మి జూనియర్ జాతీయ తైక్వాండో పోటీలలో రజిత పతకం సాధించింది. సాయిలక్ష్మిని శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తాలు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 27 నుండి 29 వరకు జరిగిన ఛాంపియన్‌షిప్ పోటీలలో మన రాష్ట్రం తరపున 44 కేజీల విభాగంలో సాయిలక్ష్మి పోటీ పడిందన్నారు. రజిత పతకం సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావడం జరిగిందన్నారు. తమ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించడం పట్ల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తాలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మల్లయ్య, వ్యాయామ అధ్యాపకులు వై.మధుసూదనరావు, పాలకవర్గ సభ్యులు బత్తుల మురళి తదితరులు ఉన్నారు.



# టిడ్కో లబ్దిదారులకు అన్యాయం జరిగితే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం

**నరసరావుపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** టిడ్కో లబ్దిదారులకు అన్యాయం జరిగితే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు ఆయన టిడ్కో లబ్దిదారుల తరపున వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి టిడిపి హయాంలో నిర్మించిన గృహాలకు సంబంధించి రూ.50 వేల డీడీని అందజేయడం జరిగిందన్నారు. దీనిలో తిరిగి రూ.25 వేలు వెనక్కి ఇవ్వాలని కేంద్రం సూచన చేసిందన్నారు. తమ పార్టీ హయాంలోనే టిడ్కో ఇళ్ళను పూర్తి చేసి రోడ్లు, కాలువలు కట్టడం జరిగిందన్నారు. వర్షాలకు అవి పాడైపోయాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కొందరు లబ్దిదారుల పేర్లను తొలగించడం జరిగిందన్నారు. వారికి అన్యాయం జరిగిందన్నారు. ఇళ్ళులేని నిరుపేదలు ఎంతో మంది వాటి కోసం ఎదురు చూస్తున్నారన్నారు. అవినీతిలో మునిగితేలుతున్న అధికారపార్టీ నాయకులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి అమ్మఒడి వంటి పథకాలతో పాటు టిడ్కో ఇళ్ళను ఉగాది నాటికి ఇవ్వాలన్నారు. లేకుంటే తెలుగుదేశం పార్టీ ఆందోళన చేస్తుందని డాక్టర్ అరవింద్‌బాబు హెచ్చరించారు.



# ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ పట్టేటి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త : చిత్రాల్లో కళకోసం తపనపడే వాళ్ళుంటారని కళనే చిత్రాలుగా మలచిన ఆధునిక శిల్పి కె.విశ్వనాద్ అని దశాబ్దాలకు పూర్వమే నిక్కమైన పానిండియా దర్శకుడు "కళాతపస్వి కె.విశ్వనాథ్" అని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ పట్టేటి పేర్కొన్నారు.ఆయన తీసిన ప్రతిచిత్రం ఆణిముత్యాలని కులమన్న వ్యాకులతను మనస్సులోనింపుకొని,కులటగా మారా ్చలనుకునే కుటిల మానవులకు మనుషులంతా ఒక్కటేనని "శంకరాభరణం'తో చెప్పారని గుర్తుచేశారు. తదనంతరం శంకరాభరణం చలనచిత్రానిన ప్రదర్శింపచేసి వీక్షించి సందేశాత్మకమైన ఇతర భాషల్లోని దేశీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన చలనచిత్రాలు ప్రతీ శనివారం విశ్వవిద్యాలయంలో ప్రదర్శింపచేస్తామని విద్యార్థులు సామాజిక చైతన్యం పెంపొందించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్కిటెక్చర్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడిడ,సిడిసి డీన్ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.



# నేడు రవ్వారం శ్రీ కొండగురునాధస్వామి తిరునాళ్ళ

**నూజెండ్ల,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** నేడు మండలంలోని రవ్వారం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కొండగురునాధస్వామి తిరునాళ్ళ ఫ ంనంగా నిర్వహించనున్నారు. తిరునాళ్ళ సందర్భంగా వచ్చే భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయానికి రంగులు వేసి శోభాయమానంగా తీర్చిదిద్దారు. శనివారం స్వామివారికి మెట్ల పూజ సందర్భంగా స్వామివారిని ప్రత్యేక అలంకరణ చేసి పూజాధికార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో ఊరేగింపుతో స్వామివారి నాగాభరణాలు స్వామివారి కొండమీదకు తీసుకువెళ్ళడం జరిగింది. తిరునాళ్ళకు రవ్వారం గ్రామంతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, ఇతర జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలోనే విచ్చేయనున్నారు. తిరునాళ్ళలో భాగంగా వివిధ రాజకీయ పార్టీలు, గ్రామస్తులు 12 భారీ విద్యుత్ ప్రభలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు.



# ఘనంగా కృష్ణవేణి జూనియర్ కాలేజి వార్షికోత్సవం

**వినుకొండ,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** స్థానిక కృష్ణవేణి జూనియర్ కాలేజి 21వ వార్షికోత్సవ వేడుకలు పట్టణంలోని గంగినేని కళ్యాణి మండపం నందు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు అన్ని రంగాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇష్టమైన రంగాన్ని ఎంపిక చేసుకొని కష్టపడితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ దస్తగిరి సతీమణి, కౌన్సిలర్ షకీలా, ఎంపిపి జయశ్రీ వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపిపి రామతులసిరెడ్డి, ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రిన్సిపల్ ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.



# గాయపడిన మహిళకు ఎమ్మెల్యే బొల్లా పరామర్శ

**వినుకొండ,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** విద్యుత్ ప్రమాదంలో గాయపడి వినుకొండ పట్టణంలోని ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న నూజెండ్ల గ్రామానికి చెందిన మహిళా రైతు కూలీ కాటం శేషారత్నంను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు శనివారం పరామర్శించారు. ప్రమాద వివరాలు అడిగి తెలుసుకొని ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆయన వెంట పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.



# రాజుపాలెం మండలంలో జోడో యాత్ర

**రాజుపాలెం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** రాజుపాలెం మండలంలో శనివారం మండల అధ్యక్షులు పఠాన్ ఆలీఖాన్ ఆధ్వర్యంలో జోడో అభియాన్ యాత్రను నిర్వహిం చారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి చుక్క చంద్రపాల్ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పట్టణ అధ్యక్షులు జ్యాన్‌రాజ్‌పాల్, ఎం .వేదాద్రి, జానీఖాజావలి, తుమ్మల కుంట రాధాకృష్ణమూర్తి, జి.వెంకటేశ్వర్లు, మంగలపూడి శివశంకర్, షేక్.ఆలీ, ఆనంద్, శేఖర్, అమీర్ పాల్గొన్నారు. కాంగ్రెస్‌పార్టీ భవిష్యత్తులో ఏపికి ప్రత్యేక హోదా ఇస్తుందన్నారు. రైతులకు రూ.3 లక్షలు రుణమాఫీ చేస్తుందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తవుతుందన్నారు. అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు, మహిళా సాధికారికత, డీజిల్, పెట్రోల్ ధరలను తగ్గించడం కాంగ్రెస్ పార్టీ చేస్తుందని వారు తెలిపారు.



# కోదండరామాలయ పున: ప్రతిష్ఠ మహోత్సవాలు

**పెదకూరపాడు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలోని 75 తాళ్ళూరు గ్రామంలో కోదండ రామాలయ పున: ప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. పాంచహ్నిక క్రతువులో భాగంగా నాల్గవ రోజు బిందె తీర్థం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచన, పంచసూక్త, పాయాస్తాన హోమాలు, ప్రతిష్ఠించనున్న శిలామూర్తులకు, ధ్వజములకు పుష్ప, ధాన్య, జలధివాసము నిర్వహించారు. సాయంత్రం వెంకటేశ్వర వైభవం, విష్ణు సహస్రనామ పూజ జరిపారు. అధిక సంఖ్యలో దంపతులు, సువాసినిలు హోమ పూజల్లో పాల్గొన్నారు. సుమూహూర్తమునకు కీర్తి ధ్వజ ప్రతిష్ఠ చేశారు. ఆదివారం ఉదయం సీతారామ లక్ష్మణ, ఆంజనేయ జీవ ధ్వజ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశామన్నారు.



# కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులకు వైద్య పరీక్షలు

**రాజుపాలెం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** రాజుపాలెం కస్తూర్భాగాంధీ బాలికా విద్యాలయంలోని బాలికలకు రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవితేజ నాయక్ మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్‌లో బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించారు. అనారోగ్యంతో ఉన్న వారికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. అనంతరం వారికి ఎలాంటి పోషకాహారం తీసుకోవాలి, వ్యక్తిగత పరిశుభ్రత, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కాచి చల్లార్చిన నీటిని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మల్లిఖార్జునశర్మ, ఆరోగ్య పర్యవేక్షకులు జీవనరావు, ఉదయలక్ష్మి, ఎంఎల్‌ఎచ్‌పిలు జ్యోత్స్న, శిరీష బాయ్, ఆరోగ్య కార్యకర్తలు సుమా, రాజ్యలక్ష్మి, లక్ష్మి తిరుపతమ్మ, ఆశా కార్యకర్తలు పద్మ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



# పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందజేత

**దాచేపల్లి, పిబ్రవరి 4, ప్రభాతవార్త:**

చెట్టినాడ్ తుమ్మలచెరువు నుండి చెట్టినాడ్ సిమెంటు కర్మాగారంకు వెళ్ళే వాహనాలు వలన



రహదారి పక్కన గల పంట పోలాలలో దుమ్ము పేరుకు పోవడం వలన పంటలు నష్టపోవడం జరిగింది.నష్టపోయిన రైతులు ఫ్యాక్టరీ యాజమాన్యం దృష్టికి రైతులు తీసుకురాగా యాజమాన్యంతో మాట్లాడి సామాజిక సేవా కార్యాక్రమాల్లో భాగంగా పంటలు నష్టపోయిన రైతులకు శనివారం చెట్టినాడ్ అతిథి గృహంలో ఫ్యాక్టరీ జెపి సీతారాములు తుమ్మలచెరువు సర్పంచ్ కుమారి,ఎంపిటిసి పిచ్చిరెడ్డిలకు రూ.6.65 లక్షల చెక్కునుఅందజేసారు.ఈ కార్యాక్రమాల్లో ఫ్యాక్టరీ హెచ్‌ఆర్ మేనేజర్ షేక్ అన్వర్‌గ్రామ నాయకులు కె.రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనుభవం ఉన్న మెకానిక్‌తోనే మరమ్మత్తులు చేయించాలి

**దుర్గి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**



విద్యుత్ మరమ్మత్తులను అనుభవం ఉన్న మెకానిక్‌లతోనే మరమ్మత్తులు చేయించుకోవాలని ట్రాన్స్‌కో మాచర్ల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.హరిబాబు తెలిపారు. శనివారం ధర్మవరంలో విద్యుత్‌షాక్‌కు రైతు చిరుమామిళ్ళ రామారావు మృతి చెందటం దురదృష్టకరమన్నారు. విచారణ జరిపిన ఈఈ హరిబాబు మృతుడు విద్యుత్ మోటార్ స్టాటర్ దగ్గర రిపేరు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగిందన్నారు. రైతులు తమ పొలాల్లో గానీ ఇండ్ల వద్ద గానీ విద్యుత్ మరమ్మత్తులను అనుభవం వున్న మెకానిక్‌లతోనే మరమ్మత్తులు చేయించుకోవాలని తమ సొంత ఆలోచనలతో మరమ్మత్తులు చేయవద్దని కోరారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న నూతన స్కీం క్రింద రైతు సోదరులకు నాణ్యమైన తీగలతో పాటు స్టాటర్ బాక్స్, ఎర్త్ పైపు, కెపాసిటర్ ఇవ్వటం జరుగుతుందన్నారు. రైతులు నాణ్యమైన విద్యుత్ పరికరాలను వినియోగించి సొంతంగా రిపేరు చేసుకోకుండా అనుభవం ఉన్న మెకానిక్‌లతోనే మరమ్మత్తులు చేయించుకోవాలని కోరారు.

## విద్యుత్‌షాక్‌కు రైతు మృతి

**దుర్గి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** విద్యుత్‌షాక్‌కు రైతు మృతి చెందిన సంఘటన ధర్మవరంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చిరుమామిళ్ళ రామారావు(45) ఉదయం తన పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లాడు. విద్యుత్ మోటార్‌కు స్విచ్ వేయటానికి వెళ్లాడు. అయితే అది పనిచేయకపోవటంతో అక ్కడున్న ప్యానెల్ బోర్డును పరిశీలిస్తుండగా విద్యుత్‌షాక్‌కు గురై అకడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## గురుకుల కళాశాలకు రూ.3.50 లక్షల ఖరీదు చేసే సామాగ్రి వితరణ

**విజయపురిసౌత్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** ఏపి రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలకు శనివారం కళాశాల పూర్వ విద్యార్ధి, జి.ఎస్.టి.కమిషనర్ రవికిరణ్ రూ.3.50 లక్షల ఖరీదు చేసే సామాగ్రిని అందజేశారు. ప్రిన్సిపాల్ రంగాచార్యులు వివరాలు తెలియజేశారు. రూ.1.80 లక్షల విలువ చేసే సోలార్ ల్యాంప్‌లు, రూ.50 వేల ఖరీదు చేసే జనరేటర్, కళాశాల వాహనానికి రూ.51 వేలు, స్పోర్ట్స్ కిట్లు, మెడికల్ కిట్లు, మ్యూజికల్ బ్యాండ్ సిస్టమ్, ఎన్ఎస్ఎస్ యూనిట్ పరికరాలు అందించారు. పూర్వ విద్యార్ధిగా కళాశాల అవసరాలను గుర్తించి అవి అందించడం ఎంతో సంతోషంగా ఉందని ప్రిన్సిపాల్ రంగాచార్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్ధి రమేష్ నాయుడు, అధ్యాపకులు హేమాంబరెడ్డి, శరత్‌బాబు, వేణుగోపాల్, సరోజిని, సుబ్బారెడ్డి, రాజశేఖర్, లింగేశ్వరరావు, జగదీష్ పాల్గొన్నారు.



## లోకేష్ యువగళం పాదయాత్రంటే వైసిపి నాయకులు ఎందుకు భయపడుతున్నారు?

### మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, పిబ్రవరి4, ప్రభాతవార్త:** లోకేష్ యువగళం పాదయాత్రంటే వైసిపి నాయకులు ఎందుకు భయపడుతున్నారు అని మాజీమంత్రి ప్రత్తిపాటి ప్రశ్నించారు. శనివారం ప్రత్తిపాటి తన నివాసంలో ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యువగళం పాదయాత్ర 100కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా ముందుగా నారా లోకేష్‌కు మాజీమంత్రి, రాష్ట్రటిడిపి ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభం కాక మునుపే తాడేపల్లి ప్యాలెస్ నుంచి అదేశాలతో అధికారులపై ఒత్తిడి పెరిగిందని, వారి ఒత్తిడికి తలొగ్గి ఉద్దేశ్యపూర్వకంగానే పోలీసులు పాదయాత్రకు అనుమతులు ఇవ్వటంలో ఆలస్యం చేశారన్నారు లోకేష్ పాదయాత్ర అంటేనే ప్రభుత్వం భయపడుతున్నదని, పోలీసులు కూడా ఓవర్‌యాక్షన్ చేస్తున్నారన్నారు. పాదయా త్ర నిన్నటికి 100 కిలోమీటర్లు పూర్తయిందని, ఈసందర్భంగా అభినందించేందుకు వచ్చిన వేలాదిమంది అభిమానులతో మాట్లాడేందుకు నారాలోకేష్ వాహనంపై ఎక్కుతున్న సమయంలో అనుమతులు లేవని వాహనాన్ని సీజ్ చేశారన్నారు.ఇంటిమీదికి ఎక్కి మాట్లాడు తూ ఉన్న సమయంలో అడ్డుకునేందుకు పోలీసులు అతి ఉత్సాహం ప్రదర్శించారన్నారు. నారాలోకేష్,మరియు టిడిపి నాయకులపై పోలీసులు307హత్యారారోపణ కేసులు పెట్టటం చాలా దురదృష్టకరమన్నారు. వైసిపి ప్రభుత్వం చెప్పిన మాటలు విని కొంతమంది పోలీసులు వైసిపి కార్యకర్తలకన్నా ఎక్కువగా అతిచేస్తూ ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని, రాజ్యంగ వ్యవస్థను నాశనం చేస్తున్నారని ప్రత్తిపాటి మండిపడ్డారు. యువగళం పాదయాత్రకి వస్తున్న విశేష స్పందన చూడలేక భయంతో జగన్ కుట్రలు పన్నుతున్నారన్నారు. ఎన్నికుట్రలు పన్నినా పాదయాత్ర జరగటం తథ్యమన్నారు. పాదయాత్ర చేసే హక్కు లోకేష్‌కు ఉంద న్నారు. పాదయాత్ర ప్రారంభం నండే వైసిపి మంత్రులు, సలహాదారులు పదేపదే మాట్లాడుతున్నారంటే పాదయాత్ర గురించి భయపడుతున్నారని రాష్ట్ర ప్రజలకు అర్ధమైందన్నారు. పాదయాత్రకు రోజురోజుకు ప్రజాదరణ పెరుగుతుంది అనటానికి నిదర్శనమన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, అధికారులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా పాదయాత్ర ఆగదు అన్నారు. అధికారులు నిభంధనలకు లోబడి పనిచేయాలని లేకుంటే ఎక్కడున్నా అటువంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తేలేదని ప్రత్తిపాటి హెచ్చరించారు.



## గన్నవరం టిడిపి ఇన్‌చార్జి బచ్చుల అర్జునుడికి ఆసుపత్రిలో పరామర్శ

**చిలకలూరిపేట, పిబ్రవరి4, ప్రభాతవార్త:** గన్నవరం ఇన్‌చార్జి బచ్చుల ఆర్జునుడు విజయవాడలోని రమేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా శుక్రవారం మాజీమంత్రి, రాష్ట్రటిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు రమేష్ ఆసుప త్రికి వెళ్లి చికిత్స పొందుతున్న గన్నవరం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బచ్చుల అర్జునుడి ని పరామర్శించారు. అర్జునుడి ఆరోగ్యం వెంటనే కుదుటపడాలని ఆయన కోరారు. అనంతరం వారి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి చిటపత్తిని చిట్టిబాబు, తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి మద్దిబోయిన శివ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గంగా శ్రీనివాసరావు, రాష్ట్ర సాధికార సమితి కన్వీనర్ తుపాకుల అప్పారావు, ఆళ్ల సీతారామిరెడ్డి, రాష్ట్ర సాధికారసమితి కార్యదర్శి చింతకాయల వెంకటకోటయ్య, పట్టణ బిసి సెల్ అధ్యక్షుడు తన్నీరు పుల్లారావు, ఇక్కుర్తి వెంకి తదితరులు పాల్గొని పరామర్శించారు.



## గణపవరం గ్రామ టిడిపి అధ్యక్షుడు కాట్రు సుధాకరరావు మృతి

**నాదెండ్ల, పిబ్రవరి4, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాట్రు సుధాకరరావు (68) శుక్రవారం గుండెపోటుతో మృతిచెందారు. కాగా మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు గురువారం ఆయన చికిత్స పొందుతున్న గుంటూరులోని రమేష్ ఆసుప త్రికి వెళ్లి పరామర్శిం చారు. శుక్రవారానికి ఆరోగ్యపరిస్థితి విషమించడంతో కాట్రు సుధాకరరావు మృతి చెందారు.

## పసుమర్రు జగనన్న కాలనీలో గృహాల పరిశీలన

**చిలకలూరిపేట, పిబ్రవరి4, ప్రభాతవార్త:**

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఆదేశాల మేరకు శుక్రవారం పసుమర్రు జగనన్న కాలనీలో నిరి ్మస్తున్న గృహాలను మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, కమీషనర్ చుక్కల గోవిందరావుల పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, హౌసింగ్ డిఈ,15వ ఆర్ధికసంఘం సభ్యుడు కోటానాయక్, 10వ వార్డ్ కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, 38వ వార్డు ఇన్‌చార్జి సుజాత, మరియు ఎలక్ట్రికల్ ఎఈ, మెప్మాసిబ్బంది పాల్గొని పరిశీలించారు.



## సీఎంఓ ఆదేశాల మేరకు తక్షణమే ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలి

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**

రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న మండల,డివిజన్,జిల్లా స్థాయి అధికారుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ముఖ్యమంత్రి కార్యాలయం ది.31-01-2023నోట్ నెంబర్ 156ద్వారా ముఖ్యమంత్రి కార్యదర్శి ముత్యాలరాజు ఆదేశాలు విడుదల చేయడం హర్షణీయమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు అన్నారు.శనివారం ఆయన గుంటూరులో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో మండలస్థాయి,డివిజనల్‌స్థాయి,జిల్లాస్థాయి అధికారులు పోస్టులు ఏళ్ళతరబడి ఖాళీగా ఉన్నాయని ఆ పోస్టులను ఇన్‌చార్జీలతోనూ,ఎఫ్ఎసి విధానంతోను నడిపించడం జరుగుతుందన్నారు.ఇందువల్ల ప్రభుత్వ శాఖల్లో సక్రమంగా పనులు జరగక ప్రజలు ఇబ ్బంది పడుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించిందన్నారు.తక్షణమే ఇన్‌చార్జీ ఎఫ్ఎసీలతో నడుస్తున్న పోస్టులు భర్తీ చేయాలని,ఒకవేళ కోర్టు కేసులు ఉన్నప్పటికీ వాటి తుది తీర్పుకు లోబడి అడ్‌హాక్ పద్దతిలో ప్రమోషన్స్ కల్పించాలని పేర్కొనడం జరిగిందని పేర్కొన్నారు.సీఎంఓ ఆదేశాలను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయం కూడా తేది.01-02-2023 నోట్ నెంబర్ 27ప్రొసీడింగ్స్ విడుదల చేసిందన్నారు.ఆయా హెడ్ ఆఫ్‌ద డిపార్ట్‌మెంట్ మరియు జిల్లా కలెక్టర్లు తమ తమ పరిధిలో ఉన్న మండల,డివిజన్,జిల్లాస్థాయి అధికారుల ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని ఆదేశించాలన్నారు.కావున సీఎంఓ మరియు చీఫ్ సెక్రటరీ ఆదేశం మేరకు అన్ని శాఖల్లో ఏళ ్ళ తరబడి ఖాళీగా ఉంటూ ఇన్‌చార్జ్,ఎఫ్ఎసి ద్వారా నడుస్తున్న పోస్టుల భర్తీకి అన్ని శాఖ అధికారులు చర్యలు తీసుకొని సీఎంఓ ఆదేశాలను తక్షణమే అమలుకు చర్యలు తీసుకోవాలని వినుకొండ రాజారావు విజ్ఞప్తి చేశారు.



## అంతర్జాతీయ స్థాయిలో ఏఎన్‌యు పురోభివృద్ధి

### --ఐసిఎమ్మార్ డైరెక్టర్ ఆచార్య విష్ణువర్ధనరావు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** దేశీయ అంతర్జాతీయ స్థాయిలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పురోభివృద్ధి చెందుతున్నాదని విశ్వవిద్యాలయం అనేక జాతీయ అంతర్జాతీయ ర్యాంకులు సాధించడం అభినందనీయమని ఐసిఎమ్మార్ డైరెక్టర్ ఆచార్య ఎమ్.విష్ణువర్ధనరావు పేర్కొన్నారు.విశ్వవిద్యాలయంలోని సాంఖ్యక శాస్త్ర విభాగంలో జరిగిన దత్తాంశ విశ్లేషణ-నాణ్యతా ప్రమాణాలు అనే అంశంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ లో గణాంకశాస్త్ర సంచాలకులు ఎమ్.విష్ణువర ్ధనరావు విశదీకరించారు.భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్,పలు సాంఖ్యాక శాస్త్ర విభాగాల సమన్వయంతో దత్తాంశ విశ్లేషణ నాణ్యతా ప్రమాణాలు అనే అంశంపై ఒక సంపుటిని తీసుకొచ్చి ఆ ప్రతిని సాంఖ్యక శాస్త్ర విభాగాధిపతి ఆచార్చ బి.సత్యనారాయణకు అందజేశారు.సాంఖ్యాఖ శాస్త్ర పద ్ధతులను దత్తాంశ విశ్లేషణలో అత్యంత జాగ్రత్తగా వాడాలని దత్తాంశ సేకరణ వంటి విషయాలను పూర్తి శాస్త్రీయతతో చేయాలని ఆయన విద్యార్థులకు తెలియజేశారు.తదనంతరం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పట్టేటి రాజశేఖర్, విష్ణువర్ధనరావును సన్మానించారు.కార్యక్రమంలో పదవీ విరమణ చేసిన సాంఖ్యక శాస్త్ర అధ్యాపకులు ఆచార్య జివిఎస్ఆర్ ఆంజనేయులు,డాక్టర్ చందన,సాంఖ్యక శాస్త్ర అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## సిఎంపై కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వ్యాఖ్యలు సహేతుకం కాదు

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** సీఎం జగన్ ప్రజాబలాన్ని తట్టుకోలేని చంద్రబాబు,వైసీపీ ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేస్తున్నారని,రాష్ట్ర ముఖ్యమంత్రిపై కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వ్యాఖ్యలు కాదని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరుగడ్డ అనిల్ కుమార్ పేర్కొన్నారు.అనిల్‌కుమార్ గృహ సముదాయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు...రాబోయే రోజుల్లో ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన జగన్ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరని అన్నారు.నమ్మకద్రోహులు ఎంతమంది వచ్చినా సీఎం జగన్‌ను ఏమి చేయలేరంటూ ఆయన వ్యాఖ్యానించారు.జగనో ్మహనరెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజలకు కావలసిన సంక్షేమం అందిస్తూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తూ ప్రజల ఆశీర్వాదాలు కోరుతున్న దమ్మున్న నాయకుడు జగన్మోహనరెడ్డి మాత్రమేనని,అటువంటి నాయకుని పై లేనిపోని అవాకులు చవాకులు పేలుస్తూ బురదజల్లే ప్రయత్నం చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు.అటువంటి వ్యాఖ్యలు చేస్తేచూస్తూ ఊరుకునేది లేదని బోరుగడ్డ అనిల్‌కుమార్ హెచ్చరించారు.

## పుస్తక తపస్వి - లంకా సూర్యనారాయణ

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**

పుస్తకాలను చదవడం,సేకరించడం,ధ్యాసగా,శ్వాసగా భావిస్తూ లక్షలాది పుస్తకాలతో పుస్తక భాండాగారాన్ని భవిష్యత్ తరాల కోసం ఏర్పాటుచేసిన పుస్తకతపస్వీ లంకా సూర్యనారాయణ అని అజో విభో ఫౌండేషన్ వ్యవస్థాపకులు అప్పాజ్యోస్యుల సత్యనారాయణ పేర్కొన్నారు.బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం అన్నమయ్య కళావేదికపై అన్నమయ్య గ్రంధాలయం వ్యవస్థాపకులు లంకా సూర్యనారాయణ దశాబ్ధాల సుదీర్ఘ సేవలను గుర్తించి ఫౌండేషన్ ఛైర్మన్ బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి రూ.2లక్షల నగదు పురస్కారంతోపాటు "గ్రంధాళ్వార్" విశిష్టసేవా పురస్కారంతో ఘనంగా సత్కరించారు.విశిష్ట అతిధిగా పాల్గొన్న ప్రొఫెసర్ ఆరేటి కృష్ణకుమారి మాట్లాడుతూ సూర్యనారాయణ గ్రంధాలయ సేవలు వర్తమాన,భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయం అన్నారు.ఆలయ కమిటీ చైర్మన్ చిట్టిపోతు మస్తానయ్య అధ్యక్షత వహించగా బొల్లేపల్లి సత్యనారాయణ కార్యదర్శి ఉమామహేశ్వరరావు గ్రంధాలయ అభిమానులు సాహిత్యవేత్తలు తదితరులు పాల్గొన్నారు.



## కళాత్మక చిత్రాలకు చిరునామాగా నిల్చిన విశ్వనాథ్

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**

యావత్ తెలుగుజాతికి,భారత దేశానికి తన చిత్రాలతో రససిద్ధి కలిగించి,పునీతం చేసిన కళాతపస్వీ కె.విశ్వనాథ్ మరణం కళాభిమానులకు,సినీ ప్రేక్షకులందరికీ తీరని లోటని అవగాహన సంస్థ నివాళులర్పిస్తుంది.శంకరాభరణం,సాగరసంగమం,స్వాతిముత్యం,శ్రుతిలయలు లాంటి ఆణిముత్యాల్లాంటి సినిమాలతో చిరంజీవిగా నిలిచిపోయిన కె.విశ్వనాథ్ భౌతికంగా దూరమైనా తెలుగువారి మనస్సుల్లో ఎప్పటికీ ఆరాధ్యుడుగానే నిలిచిపోతాడని అవగాహన సంస్థ నీరాజనాలర్పిస్తుంది.దాదాపు ఏడున్నర దశాబ్దాల పాటు కళాత్మక చిత్రాలకు చిరునామాగా నిలిచి తెలుగు సినిమా ఖ్యాతిని ఖండాంతరాలుగా వ్యాపింపచేసిన విశ్వనాథ్ లేని లోటు తీర్చలేనిదని అవగాహన సంస్థ సంతాపం తెలియజేస్తుంది.

## సిఏ ఫౌండేషన్ ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థులు ప్రభంజనం

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 3న ప్రకటించిన సి.ఏ.ఫౌండేషన్ ఫలితాల్లో శ్రీ మేధ విద్యార్థులు అఖిలభారత స్థాయిలో అత్యుత్తమ మార్కులతోపాటు అత్యధిక ఉత్తీర్ణతశాతం సాధించారని సంస్థ ఛైర్మన్ సి.ఏ.అన్నా నందకిషోర్ తెలిపారు.విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థి 400మార్కులకూను బి.ఫణీంద్ర (354), డి.సత్యసాయి దుర్గ(342), ఏ.ఉమేష్(322) ఎండి. అసద్(317), ఎస్‌కె నజీరుద్దీన్ (310), బి.లక్ష్మీలహరి (310), బి.థెరిసా పూజిత(306) మార్కులు సాధించారని పేర్కొన్నారు.అత్యుత్తమ మార్కులు సాధించడానికి కారణమైన శ్రీమేధ అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది సహకారం ఎంతగానో ఉందన్నారు.సిఏ ఫౌండేషన్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సిఏ ఇంటర్ క్లాసులు,సిఏ ఫౌండేషన్ ఉత్తీర్ణులు కాని విద్యార్థులకు ఈనెల 6నుంచి క్లాసులు మొదలుకానున్నాయని తెలిపారు.టాపర్లను,ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సంస్థ ఛైర్మన్ సిఏ అన్నా నందకిషోర్,డైరెక్టర్ శ్రీలక్ష్మీ,అధ్యాపక,అధ్యాపకేత బృందం అభినందించారు.



## బాపూజి వృద్ధాశ్రమంలో అన్నదానం

**చిలకలూరిపేట, పిబ్రవరి4, ప్రభాతవార్త:**



పట్టణానికి చెందిన తోట వెంకటేశ్వర్లు వర్ధంతి పురస్కరించుకొని చీరాల రోడ్‌లో ఉన్న బాపూజి వృద్ధాశ్రమంలో ఆయన కుమారుడు వృద్దులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా తోట రమేష్ మాట్లాడుతూ తనతండ్రి తమ మద్యలేకపోయినా మా మనుసుల్లో ఆయన జ్ఞాపకాలు చెరపలేనివని, ఆయన పేరుమీద వృద్దులకు అన్నదానం చేయటం సంతోషంగా ఉందన్నారు. వృద్దాశ్రమ నిర్వాహకులు ప్రసాద్ మాట్లాడుతూ తోట వెంకటేశ్వర్లుగారి పేరుమీద ప్రతిసంవత్సరం ఆయన కుమారుడు రమేష్ వృద్దులకు అన్నదానం చేయటం అభినందించదగిన కార్యక్రమం అని ఆశ్రమానికి చేస్తున్న సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో తోటవృద్వి, ఉయ్యూరు నరసింహరావు, కుర్శేఖర్, తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యాదర్శి మద్దిబోయిన శివ, టిడిపి బిసి రాష్ట్ర సాధికారసమితి నాయకులు చింతకాయల కోటేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు ఆళ్ల సీతారామిరెడ్డి, పట్టణ బిసి సెల్ అధ్యక్షుడు తన్నీరు పుల్లారావు, సిరమా బుజ్జి, ఇక్కుర్తి వెంకి, నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు పిల్లికోటి తదితరులు పాల్గొని ఆయనకు నివాళులు అర్పించారు.

## రోడ్డు ప్రమాదంలో మున్సిపల్ కాంట్రాక్టర్ శనివారపు సాంబశివరావుకు తీవ్రగాయాలు

**చిలకలూరిపేటటౌన్, పిబ్రవరి4, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన మున్సిపల్ కాంట్రాక్టర్ శనివారపు సాంబశివరావు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. శుక్రవారం నరసరావుపేట సెంటర్‌లో స్కూటిపై వెళుతుండగా స్కూటి జారి కిందపడటంతో అతని తలకు తీవ్రగాయాలు అయ్యాయి. అతనిని108 సిబ్బంది శోభన్‌బాబు, రాములు ప్రాథమిక చికిత్సచేసి పట్టణంలోని సూపర్‌స్పెషాలిటి ఆసుప త్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు.

## జగనన్న కాలనీ ఇళ్లు నిర్మాణనిమిత్తం లబ్దిదారులకు రూ5లక్షలు ఇవ్వాలి

### : సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ

**చిలకలూరిపేట, పిబ్రవరి4, ప్రభాతవార్త:** జగనన్న కాలనీలో ఇళ్లు నిరి ్మంచుకునేందుకు లబ్దిదారులకు రూ5లక్షలు ప్రభుత ్వం ఇవ్వాలని, పట్టణాలలో 3సెంట్లు, గ్రమాలలో 2సెంట్లు ఇళ్లస్థలాలు కేటాయించాలని సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ డిమాండ్‌చేశారు. శుక్రవారం రాత్రి మండలంలోని వేలూరు గ్రామంలో జగనన్న కాలనీ లబ్దిదారులకు కరపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా నాగబైరు సుబ్బాయమ్మ మాట్లాడుతూ ఇళ్లు నిర్మించుకునేందుకు సిమెంట్, ఇటుక, స్టీల్ తదితర నిర్మాణ సామాగ్రి ధరలు అన్ని విపరీతంగా పెరిగాయని, ప్రభుత్వం ఇచ్చే 1లక్ష 80వేలు సరిపోవని అన్నారు. పిబ్రవరి 6వతేదీ జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయం వద్ద ప్రజా సమస్యలపై ధర్నాచేస్తున్నట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా పిబ్రవరి 22వతేదీన విజయవాడలో మహాధర్నా ఉంటుందని లబ్దిదారలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతుసంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు తాళ్లూరి బాబూరావు, ఏఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు పేలూరి రామారావు, దాసరి వరహాలు, వేలూరు గ్రామ సిపిఐ కార్యదర్శి కందిమళ్ల వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు సురభిరాజు, బొంతాచైతన్య,తంగిరాల జీవరత్నం, బొంత కోటి, ఎలుక శ్రీను, గ్రామసర్పంచ్ బొంత తిరుపతయ్య, బొంతా శేషయ్య, బొంతా రాజారావు, అఖిలభారత యువజన సమాఖ్య నాయకలు బొంత రాజేష్, బొంతా భగత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## కె విశ్వనాధ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి

**చిలకలూరిపేట, పిబ్రవరి4, ప్రభాతవార్త:**

పట్టణంలోని శాఖా గ్రంధాలయంలో ప్రముఖ సినీ దర్శకుడు కె విశ్వనాధ్ చిత్రపటానికి శనివారం రంగస్థల,సినిమా, టివి నటులు,ప్రముఖ సాహితీవేత్త, నీహరిక ఫౌండేషన్ అధ్యక్షుడు విడదల సాంబశివరావు పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కె విశ్వనాధ్ మరణం తెలుగు సినీరంగానికి తీరనిలోటని, సినిమా రంగం ఒక మంచి దర్శకుని కోల్పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి యుం రాధాకృష్ణ, దార్ల బుజ్జిబాబు, ఉప్పాల భాస్కరరావు, కస్తూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## కేసీఆర్ భేషరతుగా క్షమాపణ చెప్పాలి

### --జైఆంధ్ర డెమోక్రటిక్ ఫోరం అధ్యక్షులు మేడా శ్రీనివాస్

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కల్వకుంట చంద్రశేఖరరావు జాతీయ నాయకుడిగా ఏపి రాజకీయ ప్రస్థానం చేసే ముందు రాష్ట్ర ప్రజలకు భేషరుతుగా క్షమాపణ చెప్పి ముకు ్క నేలకు రాయాలని ఆంధ్ర డెమోక్రటిక్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మేడా శ్రీనివాస్ డిమాండ్ చేశారు.శనివారం స్థానిక బ్రాడీపేట ఎస్‌హెచ్ఓ సమావేశ మందిరంలో జై ఆంధ్ర డెమోక్రటిక్ ఫోరం ఆధ్వర్యంలో వివిధ స్వచ్ఛంద సంస్థలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర ్భంగా జై ఆంధ్ర డెమోక్రటిక్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మేడా శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఏ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాల్లో కేసిఆర్ ఆంధ్రులను అవమానించిన విధంగా చరి త్రలో జరగలేదన్నారు.కేసిఆర్ వంటి కుటిల రాజకీయ నాయకుడి రాజకీయాలు ఆంధ్రలో ప్రతి పౌరుషం ఉన్న పౌరుడు తీవ్రంగా వ్యతిరేకిస్తాడని చెప్పారు.ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో కేసిఆర్ వాడిన భాష ఎప్పటికీ ఆంధ్రుల హృదయాల్లో మారుమోగుతూనే ఉందన్నారు.సభకు అధ్యక్షత వహించిన అవధానుల హరి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆంధ్రుల మనోభావాలను గౌరవించేలా పోలవరం ప్రాజెక్టు 45.7అడుగుల ఎత్తుకు ఆమోదిస్తూ భవిష్యత్తుగా కేంద్రానికి లేక రాయాలని డిమాండ్‌చేశారు.అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ షెడ్యూల్ 9,10చట్టంలోని ఉమ్మడి ఆస్తుల వాటాలో ఆంధ్రప్రదేశ్‌కు లక్షా 62కోట్ల రూపాయలు రావలసిన డబ్బును సుప్రీంకోర్టు జనాభా ప్రాతిపదికన వెంటనే కేంద్ర ప్రభుత్వం మధ్యవర్తిత్వంలో రాష్ట్రానికి దక్కేలా చూడాలని డిమాండ్ చేశారు.డాక్టర్ తాత సేవాకుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కృష్ణాజిల్లాలపై కొత్త వివాదాలు సృష్టించకుండా బచావత్ ట్రిబ్యూనల్ అవార్డు 2017చట్టం మేరకు తెలంగాణ అధికారులు అంగీకరించేలా ఒప్పించాలని కోరారు.ఆంధ్ర మేధావుల ఫోరం నాయకులు పిఎస్ మూర్తి మాట్లాడుతూ 1959వరకు తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల్లో భాగమైన భద్రాచలం రెవెన్యూ డివిజన్ తిరిగి ఆంధ్రలో కలపడానికి కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్య క్షులు చెవుల ఆంజనేయులు,జై ఆం ధ్ర డెమోక్రటిక్ ఫోరం రా ష్ట్ర ఉపాధ్యక్షులు బి.రామ్మోహన్,ఆప్ పార్టీ నాయకులు ఫణీంద్ర,వల్లూరి సదాశివరావు,జొన్నలగడ్డ రామారావు,అచ్యుత ఇందుశేఖర్,హైకోర్టు న్యాయవాది ముప్పాళ్ళ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి బ్రహ్మోత్సవముల వాల్ పోస్టరు ఆవిష్కరణ

**పెదకాకాని. ఫిబ్రవరి4, ప్రభాతవార్త:** పెదకాకాని శివలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవము ఏర్పాట్లపై దేవస్థాన కళ్యాణమండపము నందు శనివారం పొన్నూరుశాసనసభ్యులు కిలారి వెంకటరోశయ్య అధ్యక్షతనసాయంత్రం 4.30లకు వివిధ శాఖల అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ట్రాఫిక్ క్రమబద్ధీకరణ,ఆలయము నందు ప్రతే ్యక బద్రత చర్యలు తీసుకొవలసినదిగాపోలీసుశాఖ వారికి సూచనలు ఛేశారు. పంచాయితీ,అగ్నిమాపక,వైద్య,విద్యుత్ తదితర విభాగముల వారు ఏ విధామైన లోపము లేకుండా అందరు సమన్వయముతో పనిచేసి దేవస్థానమునకు విచ్చేయు భక్తులకుఅసౌకర్యము కలుగకుండ చర్యలు తీసుకొనవలసినదిగా అదేశించారు. అనంతరము ఆలయసహాయకమీషనర్ మరియు ఇతర ఆధికారులు,ప్రజప్రతినిధులతో కలిసి శివరాత్రి బ్రహ్మోత్సవము ఆహ్వాన పత్రిక,బుక్‌లెట్,వాల్‌పోస్టరును శాసనసభ్యులు కిలారి వెంకటరోశయ్య అవిష్కరించినారు, ఈకార్యక్రమంలో సహాయకమీషనర్ యన్.శ్రీనివాసరెడ్డి,పెదకాకాని తాహశీల్‌దారు,పంచాయతీ అధికారి సాంబశివరావు,పోలీసుశాఖ,అగ్నిమాపకశాఖ,వైద్యశాఖ ప్రజప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సింగపూర్‌కు తరలి వెళుతున్న చైనా సంపన్నులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** అలీ బాబా గ్రూప్ అధినేత జాక్‌మా చైనా కుబేరుల్లో ఒకరు. చైనా కమ్యూనిస్టు ప్రభుత్వంపై మాట తూలినందుకు అక్కడి ప్రభుత్వం కక్షగట్టింది. ఆయన వ్యాపారాలపై ఉక్కుపాదం మోపింది. దీంతో భారీగా సంపదను కోల్పోవడమే గాక పరాయి దేశమైన జపాన్‌లో తలదాచుకోవాల్సి వచ్చింది. రేపు ఇదే పరిస్థితి తమకెందుకని చైనా కుబేరులు సందేహిస్తున్నారు. దీంతో సింగపూర్‌కు మకాం మార్చేస్తున్నారు. వ్యాపారాల్లో ఇన్నాళ్లు కూడబెట్టుకున్న సంపదను కాపాడుకునేందుకు సింగపూర్‌కు వెళ్లిపోతున్నారు. ఇటీవల చైనాకు చెందిన సంపన్న వర్గాలు సింగపూర్ తరలిపోతున్న ఉదంతాలు వెలుగుచూస్తున్నాయి. టెక్ బిలియనీర్లు, కుబేరులపై అక్కడి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుండడం, అణచివేతలకు పాల్పడుతుండడం, మూడేళ్ల జీరో కొవిడ్ పాలసీ కారణంగా వారు పన్నుల స్వర్గధామంగా ఉన్న సింగపూర్‌కు పయన మవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పలువురు సింగపూర్కుఉ టికెట్లు బుక్ చేసుకున్నారని తెలిసింది.

సింగపూర్‌లో గత ఆరు దశాబ్దా లుగా ఒకే ప్రభుత్వం అధికారంలో ఉంది. అక్కడ కార్మిక సమ్మెలు, వీధుల్లో ఆందోళ నలపై నిషేధం ఉంది. పన్నుల శాతం కూడా చాలా తక్కువ. దీనికి తోడు చైనా వాసులే ఎక్కువగా సింగపూర్‌లో నివసిస్తుండడం కలిసొచ్చే అంశం. దీంతో ఎక్కువ మంది సంపన్నులు సింగపూర్‌ను గమ్యస్థానంగా మార్చుకుంటున్నారట. సింగపూర్‌లో ఖరీదైన గృహాల్లో నివసిస్తూ, ఖరీదైన కార్లలో తిరుగుతూ విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేస్తున్నారని సింగపూర్‌లోని కొందరు వ్యాపారులు చెబుతున్నారు. చైనా కమ్యూనిస్టు ప్రభుత్వంపై అక్కడి బిలియనీర్లకు నమ్మకం లేకపోవడమే సింగపూర్ తరలిపోవడానికి ముఖ్య కారణమంటున్నారు. జాక్‌మా వంటి పరిస్థితి తమకొద్దని రాబోయే తరాల వారికి సంపదను అందించిన వారమవుతామని చైనా సంపన్నులు భావిస్తున్నారు. నేను ఇక్కడే ఉంటే నా సొమ్ము నాదే అవుతుంది అని ఓ చైనా సంపన్నుడు వ్యాఖ్యానించడం బట్టి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. చైనాకు చెందిన అతిపెద్ద హాట్‌పాట్ చైనా హైదిలావ్ వ్యవస్థాపకుల్లో ఒకరు ఇటీవలే సింగపూర్‌లో కుటుంబ కార్యాలయాన్ని తెరిచారు. సాధారణంగా కోట్ల రూపాయల వ్యాపారాలు చేసే సంపన్న కుటుంబాలు, తమ కోసం ఏర్పాటు చేసుకునే ప్రైవేట్ వెల్త్ మెనేజ్‌మెంట్ కంపెనీలనే కుటుంబ కార్యాలయాలుగా పేర్కొంటారు. ఆ కుటుంబానికి దేశ, విదేశాల్లో ఉన్న పెట్టుబడులను ఈ కార్యాలయం పర్యవేక్షిస్తుంది. కుటుంబ సంపదను మరింత పెంచి తర్వాతి తరాలకు అందించటం వీటి ఆసలు లక్ష్యం. 2020లో సింగపూర్‌లో 400 కుటుంబ కార్యాలయాలు ఉండగా, 2021 నాటికి ఆ సంఖ్య 700కు చేరింది. త్వరలోనే ఈ సంఖ్య 1500కు చేరబోతోందని సింగపూర్‌లోని ఓ ప్రైవేట్ వెల్త్ మెనేజ్‌మెంట్ కో హెడ్ అంచనా వేశారు. కొత్తగా ఏర్పాటయ్యే ప్రతి రెండు కుటుంబ కార్యాలయాల్లో ఒకటి చైనాకు చెందిన సంపన్నులే ఏర్పాటు చేసినా తాను ఆశ్చర్యపోనని పేర్కొన్నారు. మరోవైపు చైనా, వాషింగ్టన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు సైతం చైనా కుబేరులను కలవరపెడుతున్నాయని పలువురు ఆర్థికవేత్తలు పేర్కొంటున్నారు.

# బాల్యవివాహాలపై అసోం ఉక్కుపాదం

## 2259 మంది అరెస్టు, నాలుగువేలకు పైగా కేసులు నమోదు




**గువాహతి, ఫిబ్రవరి 4:** బాల్యవివాహాలపై అస్సోం ప్రభుత్వం ఉక్కుపాదం మోపి భారీ ఎత్తున అరెస్టుచేస్తుండటంతో ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తం అయింది. ఇప్పటివరక 2250 మందిని పోలీసులు అరెస్టులుచేసారు. ధుబ్రిజిల్లాలోమరింత ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. మహిళలే పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలుచేపట్టారు. వెంటనే అరెస్టుచేసిన తమ భర్తలు, కుమారులను విడుదలచేయాలనివారు పట్టుబట్టారు. తమర్హపోలీస్‌స్టేషన్ ఎదుట తీవ్రనిరసన వ్యక్తంచేసారు. ఇప్పటికిప్పుడు ఒక్కశనివారంరోజునే అస్సోం పోలీసులు 139 మందిని అరెస్టులుచేసారు. వెంటనే తమకుటుంబసభ్యులను విడుదలచేయాలనికోరారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ముందురోజే బాల్యవివాహాలపై ఉక్కుపాదంమోపుతామని, వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. మరో ఆరురోజులపాటు ఈ కఠిన కార్యాచరణ అమలవుతుందన ఇకూడాప్రకటించారు. ఇప్పటివరకూ 2257 మందిని పోలీసులు అరెస్టుచేసారు. కేవలం పురుషులనే ఎందుకు అరెస్టులుచేస్తున్నారని, దీనివల్ల మాకు రోజువారి భృతి కొరవడుతోందని మహిళలు నిరసన తెలుపుతున్నారు. బార్పేటనుంచి వచ్చిన మహిళ నిరసనలో పాల్గొంటూ తన కొడుకు ఒక మైనర్ బాలికను లేపుకుని పోయాడని, ఆతడు తప్పుచేసాడని, అయితే నా భర్తను ఎందుకు అరెస్టుచేయాలని ప్రశ్నించింది. మాకోడలికి పెళ్లినాటికి 17 ఏళ్ల వయసుందని, ఇపుడు ఆమెకు 19 ఏళ్ల ఐదునెలలవయసుందని, ఇపుడు గర్భవతి అని భర్తను అరెస్టుచేస్తే ఇపుడు ఆమెను ఎవరుచూస్తారని ప్రశ్నించారు. మొత్తం 2257 మందిని అరెస్టుచేసిన అస్సోం పోలీసులు 4004 కేసులునమోదుచేసారు. ఈ జాబితాలో ఎనిమిదివేలమందికిపైగా నిందితులున్నారని, ఈ స్పెషల్‌డ్రైవ్ కొనసాగుతుందని ప్రకటించారు. అలాగేపోలీసులు 51 మంది పురోహితులు, ఖాజీలను కూడా అరెస్టుచేసినట్లు తెలిపారు. వీరంతా మతపరంగా ఈ శుభకార్యాలునిర్వహించారన్నారు. బిశ్వనాథ్‌జిల్లాలోనే 137 మంది అరెస్టుకాగా ధుబ్రిలో 126, బక్సాలో 120, బార్పేటలో 114, కోక్రజార్‌లో 96 మందిని అరెస్టులుచేసినట్లు తెలిపారు. 14 ఏళ్లలోపు మైనర్లను వివాహంచేసుకుంటే వారిని పోక్సో చట్టంకింద చర్యలు తీసుకోవాలని కేబినెట్ నిర్ణయించింది. 2006 బాల్యవివాహాల రద్దుచట్టం కింద 14నుంచి 18 ఏళ్లలోపు వారిని పెళ్లిచేసుకుంటే కఠిన చర్యలు తీసుకోవాలనినిర్ణయించారు. మహిళలకు జరుగుతున్న ఈ అన్యాయంపై సిఎం హిమంత బిశ్వశర్మ కఠిన కార్యాచరణ అమలుచేస్తున్నారు. శిశుమరణాలు అస్సోంలోనే ఎక్కువ సంభవిస్తున్నాయి. బాల్యవివాహాలే ఇందుకు కారణమని తెలుస్తోంది. రాష్ట్రంలో రిజిష్టరు అవుతున్న వివాహాల్లో 31శాతం బాల్యవివాహాలేనని తేలింది.

# భారత్‌తో సవాల్ వద్దు

## అదానీ పతనంపై పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా



**ముంబయి, ఫిబ్రవరి 4:** ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటారు. వర్తమాన అంశాలు, హాస్యం పండించే దృశ్యాలు, స్పూర్తి నింపే వాక్యాలు నెట్టింట్లో షేర్ చేస్తుంటారు. తాజాగా అదానీ గ్రూప్ షేర్ల పతనంపై స్పందించారు. పరోక్షంగా ఆ సంస్థకు మద్దతుగా మాట్లాడారు. ప్రపంచ ఆర్థిక శక్తిగా ఉండాలని భావిస్తున్న ఆశయాలను ప్రస్తుతం వ్యాపార రంగంలో ఎదురవుతున్న సవాళ్లు దెబ్బతీస్తాయా? అని అంతర్జాతీయ మీడియా ఊహాగానాలు చేస్తోంది. నేను నా జీవిత కాలంలో భూకంపాలు, కరవుకాటకాలు, యుద్ధాలు, ఉగ్రదాడులు, మాంద్యం పరిస్థితులను చాలినన్ని చూశాను. వాటిని చూసిన అనుభవంతో నేను చెప్తున్నాను. ఎప్పుడూ భారత్‌కు సవాళ్లు విసరకండి అని మహీంద్రా ట్వీట్ చేశారు. వేల సంవత్సరాల నుంచి ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న భారతదేశం ఏనాడు చెక్కుచెదరకుండా ముందుకు దూసుకుపోతున్న విషయం తెలిసిందే. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదికతో అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు భారీగా పతనమయ్యాయి.

ఈ వ్యవహారం పెద్ద ఎత్తున చర్చకు దారి తీసింది. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని నింపేందుకు గౌతమ్ ఆదానీ పలు చర్యలకు ఉపక్రమించినట్లు బ్లూమ్‌బెర్గ్ వెల్లడించింది. ఈ మేరకు రుణదాతలతో చర్చలు ప్రారంభించినట్లు సమాచారం. రుణ చెల్లింపులను ముందుగానే చేసేసి తనఖా పెట్టిన షేర్లను విడిపించుకునే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

# ప్రపంచదేశాల్లో 67.61కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 67.70 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు

**జెనీవా, ఫిబ్రవరి 4:** ప్రపంచదేశాల్లోకరోనా తన జూలు విదిలిస్తూనే ఉంది. చిన్న చిన్న దేశాల్లో అయితే వాక్సిన్ సక్రమంగా పంపిణీ కాకపోవడంతో ఈ వైరస్ భయాలు మరింతపెరిగాయి. శనివారం నాటికి ప్రపంచ దేశాల్లో మొత్తం 67.61 కోట్లమందికికరోనాసోకి 67.70 లక్షలమంది చనిపోయారు. మరో 41,705 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 64.84 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.09 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.49 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.07లక్షలమందిచనిపోయారు. మరో 6501 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.06 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.88 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.36 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 16 లక్షలమందిచనిపోయారు. మరో 8520 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.85 కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.95 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.31 కోట్లకుపైగా కరోనా కేసులుంటే 15.30 లక్షలవరకూ మరణాలు సంభవించాయి. మరో 15,832 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 19.75 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.40 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.77 కోట్లకుపైగా కేసులునమోదుకాగా మరో 13.48 లక్షలమందిచనిపోయారు. మరో 10,227 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.58కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,29,925 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికి వైరస్ సంక్రమించి 2,58,523 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,56,673 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్ల మందికిపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 25,446 మందిచనిపోయారు. రికవరీలు 1.37 కోట్లవరకూ ఉన్నాయి. వీరుకాక మరో 1.36 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో సతమతం అవుతున్నారు.

# అమెరికాలో రెండో నిఘా బెలూన్

## గుబులు పుట్టిస్తున్న చైనా గూఢచర్యం



**వాషింగ్టన్, ఫిబ్రవరి 4:** చైనాకు చెందిన నిఘా బెలూన్లు అగ్రరాజ్యం అమెరికాకు గుబులు పుట్టిస్తున్నాయి. మోంటానా రాష్ట్ర గగనతలంలో ఓ భారీ బెలూన్ కనిపించగా తాజాగా లాటిన్ అమెరికాలో మరో దాన్ని గుర్తించినట్లు పెంటగాన్ వెల్లడించింది. లాటిన్ అమెరికా గగతలం మీదుగా ఓ బెలూన్ ప్రయాణిస్తున్నట్లు సమాచారం అందింది. అది చైనాకు చెందిన మరో గూఢచర్య బెలూన్ అని మేం అంచనా వేస్తున్నాం. ప్రస్తుతానికి ఇంతకంటే సమాచారం లేదు అని పెంటగాన్ మీడియా కార్యదర్శి బ్రిగేడియర్ జనరల్ ప్యాట్ రైడర్ వెల్లడించారు. బెలూన్ మూడు బస్సుల పరిమాణంలో ఉన్నట్లు పెంటగాన్ తెలిపింది. ఇది మరికొన్ని రోజుల అమెరికా గగనతలంలోనే ప్రయాణించే అవకాశాలున్నట్లు వెల్లడించింది. బెలూన్ ప్రయాణాన్ని ట్రాక్ చేస్తున్నాం. ఇందులో నిఘా సామర్థ్యమున్న పేలోడ్‌లు ఉండవచ్చని అంచనా వేస్తున్నాం. ప్రస్తుతం ఇది తూర్పు వైపుగా పయనిస్తోంది అని రైడర్ వెల్లడించారు. ఈ బెలూన్‌ను కూల్చేయాలా లేదా అన్నదానిపై చర్చలు జరుగుతున్నట్లు పెంటగాన్ వెల్లడించింది. ఈ బెలూన్ ఉత్తర అమెరికా రాష్ట్రాల్లోని భద్రతాపరంగా సున్నితమైన స్థావరాల మీదుగా ప్రయాణిస్తుండటం కలవరపెడుతోంది. బెలూన్ ఘటనపై అధ్యక్షుడు జో బైడెన్‌కు పెంటగాన్ సమాచారమిచ్చింది. పరిస్థితులను ఆయన ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు శ్వేతసౌధం వెల్లడించింది. అయితే ఈ వివాదంపై స్పందించిన చైనా అది ఒక పౌర గగననౌక అని తెలిపింది. వాతావరణ పరిశోధనల కోసం దానిని తామే ప్రయోగించామని, గాలుల ప్రభావంతో దశ తప్పి అమెరికా గగనతలంలోకి వచ్చిందని వివరించింది. దీనిపై శ్వేతసౌధం మీడియా కార్యదర్శి కెరీన్ జీన్ పెర్రీ స్పందిస్తూ చైనా పొరబాటును అంగీకరించొచ్చు. కానీ మా గగనతలంలోకి ఈ బెలూన్ రావడం మా సార్వభౌమ త్వాన్ని, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే. దీన్ని మేం ఎన్నటికీ అంగీకరించబోం అని వెల్లడించారు. అమె రికా, చైనా మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ ఈ నిఘా బెలూన్ ఘటన తీవ్ర వివాదాస్పదంగా మారింది. అణు క్షిపణుల ప్రయోగ కేంద్రం ఉన్న మోంటానాలో ఈ బెలూన్ కనిపించడంతో అమెరికా దీన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ తన చైనా పర్యటనను అర్థాంతరంగా వాయిదా వేసుకోవడం గమనార్హం. దీంతో ఇరు దేశాల మధ్య పరిస్థితులు మరింత తీవ్రంగా మారే ప్రమాదముందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికలకు - 21 మందితో కాంగ్రెస్ జాబితా

**కోహిమా, ఫిబ్రవరి 4:** నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ప్రధాన రాజకీయపార్టీ కాంగ్రెస్ 21 మంది అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. దిమాపూర్‌వన్‌నుంచి రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్‌కె.థేరిని పోటీకి దించుతోంది. కేంద్రఎన్నికల కమిటీ సమావేశం అనంతరం పార్టీ చీఫ్ మల్లి ఖార్జున్‌ఖర్గే ఈ జాబితాను రాష్ట్ర కమిటీకి విడుదలచేసారు. కేంద్ర ఎన్నికల కమిటీ ఆధ్వర్యంలోనే రాష్ట్రంలో ఎన్నికలకు జాబితాను రూపొందిస్తున్నట్లు వెల్లడయింది. పిసిసి చీఫ్‌తోపాటే ఇతర అభ్యర్థులు ఎస్ అమెంతో చిస్టిని దిమా పూర్‌రెండో నియోజకవరనం లాసుష్‌ను దిమా పూర్ మూడో నియోజ కవర్గం, అకవి జిమ్మోమిని ఘూస్పాని ఒకటో నియోజకవర్గం, రోజీ థామ స్‌ను ఎస్‌టి నియోజకవర్గం టెన్నీ నుంచి పోటీకి దించుతున్నట్లు ప్రకటించింది.

# మూడో దశ ఇ - కోర్టు ప్రాజెక్టుకు ఏడువేల కోట్లు

## చీఫ్ జస్టిస్ డా.డి వై చంద్రచూడ్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** దేశవ్యాప్తంగా ఈకోర్టులప్రాజెక్టుకోసం కొత్త బడ్జెట్‌లో ఏడువేల కోట్ల రూపాయలు కేటాయింపులు జరిపినట్లు చీఫ్‌జస్టిస్ డా.డివై చంద్రచూడ్ తెలిపారు. న్యాయస్థానాలు దేశంలోని ప్రతి పౌరునికి చేరువ అవుతున్నాయన్న భావనతో న్యాయవ్యవస్థలోని సంస్థలను మరింత సమర్థవంతంగానిర్వహించేందుకు ఈకోర్టులప్రాజెక్టు ఎంతో మేలుచేస్తుందని తెలిపారు. సుప్రీంకోర్టు 73వ వార్షికోత్సవం సందర్భంగా సిజె మాట్లాడుతూ కొవిడ్ 19 మహమ్మారికాలంలో సర్వోన్నత న్యాయస్థానం విడియోకాన్ఫరెన్సింగ్ విదానంలోకేసులు విచారించిందని, దీనివల్ల న్యాయవ్యవస్థ సత్వరమే ప్రజలకు చేరువయినట్లు ఆయన తెలిపారు. ఇటీవలి బడ్జెట్‌లోనే కేంద్ర ప్రభుత్వం ఏడు వే లకోట్లు కేటాయించింది. మూడోదశ ఈకోర్టులప్రాజెక్టుకు ఈ నిధులు వినియోగిస్తారన్నారు. 2020 మార్చి 23నుంచి అక్టోబరు 2022 వరకూ సర్వోన్నత న్యాయస్థానం 3.37 లక్షలకేసులు విడియోకాన్ఫరెన్సింగ్‌ద్వారా విచారణచేసినట్లు చెప్పారు. విడియోకాన్ఫరెన్సింగ్ విచారణ వ్యవస్థను మరింతగా ఆధునీకరించామని సాంకేతిక మౌలికవసరులను వినియోగించి హైబ్రిడ్ విధానంలోకేసులు విచారణచేస్తున్నట్లు తెలిపారు. సింగపూర్ చీఫ్‌ఝస్టిస్ సుందరేశ్ మీనన్ ఈ వార్షికోత్సవంలో ప్రనత్యేక అతిధిగాపాల్గొన్నారు. మారుతున్న ప్రపంచంలో న్యాయవ్యవస్థ పాత్ర అన్న అంశంపై ఆయన ప్రసంగించారు. సింగపూర్‌సుప్రీంకోర్టు కూడా 1950 జనవరి 28వ తేదీనే భారత్ సుప్రీంతోపాటే ఆవిర్భవించింది. దేశానికిజనవరి 26వ తేదీ గణతంత్ర వ్యవస్థ ఏర్పడిన రెండురోజులకే భారత్ సుప్రీంకోర్టు ఏర్పాటుజరిగింది.

# చిలీ అటవీప్రాంతంలో కార్చిచ్చు - 13 మంది సజీవదహనం

**శాంటియాగో, ఫిబ్రవరి 4:** దక్షిణ అమెరికా దేశం చిలీ అటవీప్రాంతాల్లో కార్చిచ్చు చెలరేగింది. భారీగా మంటలు ఎగిసిపడుతుండటంతోప్రాణాలు కోల్పోతున్నారు. వేసవి వేడిగాలులు కారణంగా దక్షిణమధ్య చిలీ అటవీప్రాంతంలో చెలరేగిన మంటల్లో 13 మంది కాలిబూడిద అయ్యారు. రాజధాని శాంటియాగోకు దక్షిణంగా సుమారు 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న బయోబియోలోని శాంటా జువానా పట్టణంపరిసరప్రాంతాల్లో మంటలను అదుపుచేసేక్రమంలో అగ్నిమాపక సిబ్బందితో సహా 11 మంది చనిపోయినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. లా అరౌకానియా దక్షిణప్రాంతంలో మంటలను అదుపుచేసే క్రమంలో అత్యవసర సర్వీసెస్ హెలికాప్టర్ కూలిపోయింది. ఈఘటనలో పైలట్ మెకానిక్ ఇద్దరుమరణించారు. అడవుల్లో కార్చిచ్చు కారణంగా 13 మందిమరణించినట్లు చిలీ ప్రభుత్వంప్రకటించింది. ఇప్పటివరకూ 14 వేల హెక్టార్ల విస్తీర్ణంలో అడవికి మంటలు వ్యాపించినట్లు పేర్కొంది. బయోబియో పొరు గున్న ఉన్న నబుల్‌రాష్ట్రాల్లోని వ్యవసాయం, అటవీప్రాంతాలకు విప త్తు పొంచి ఉందని ప్రకటించిన ప్రభుత్వం సైనికులు, అదనపు వన రులను మొహరిస్తోంది. వేసవి తీవ్రత ఎక్కువగ ఆఉండటంవల్ల దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో మంటలు చెలరేగాయని, వందలాది గృహాలు దెబ్బతిన్నాయని చిలీ ప్రభుత్వంప్రకటించింది. రాబోయే రోజుల్లోపరిస్థితులు మరింతప్రమాదకరంగా మారేసూచనలున్నాయని అధికారులు ఆందోళన చెందుతున్నారు. దేశంలోని 151 ప్రనాంతాల్లో మంటలు చెలరేగగా 65 చోట్ల అదుపులోకి వచ్చాయి. 39 ప్రాంతాల్లో భారీగా ఎగిసిపడుతున్న మంటలను అదుపుచేసేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా కృషిచేస్తున్నారు. చిలీ అధ్యక్షుడు గాబ్రియేల్ బోరిక్ కార్చిచ్చు వ్యాపించిన న్యాబుల్, బయోబియోల్‌ప్రాంతాల్లో పర్య



టించారు. ఉద్దేశ్యపూర్వకంగానే కొందరు ఈకుట్రలుచేసినట్లు ఆయన అనుమానాలు వ్యక్తంచేసారు. మంటలను అదుపుచేసేందుకు బ్రెజిల్, అర్జెంటీనా సహకారంతో 63 విమానాలను సిద్ధంచేసారు. ముప్పు పొంచి ఉన్న ప్రాంతాలప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలి స్తుండగా పునరావాసకేంద్రాల్లో ఉండేందుకు కొందరు నిరాకరిస్తున్నారు.



# ఉచిత చీరెలపంపిణీలో తొక్కిసలాట

## నలుగురు మృతి పలువురికి గాయాలు

**చెన్నై, ఫిబ్రవరి 4:** తమిళనాడులో విషాదం చోటుచేసుకుంది. ఉచిత చీరెలకోసం వెళ్లిన నలుగురు మహిళలు మృత్యువాతపడ్డారు. తిరువత్తూరులో జిల్లా వాణియంబాడిలోని జిన్నాపాలెం వద్ద మురుగన్ తైపుసం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓప్రైవేటుసంస్థ మహిళలకు ఉచిత చీరెల పంపిణీచేపట్టింది. చీరలకోసం ఉచిత టోకెన్లుపొందేందుకు చుట్టుపక్కల గ్రామాలనుంచి సుమారు రెండువేలమంది మహిళలు తరలివచ్చారు. అయితే టోకెన్లకోసం మహిళలు ఒక్కసారిగా ఎగబడటంతో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో ఊపిరాడక 16మంది మహిళలు స్పృహ తప్పి పడిపోయారు. వీరిని వెంటనే వాణియంబాడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో నలుగురు మహి ళలు చికిత్సపొందుతూ ప్రాణాలు కోల్పోయారు. తీవ్ర గాయాలపాలయిన మరో 12 మంది మహిళలు ఆసుపత్రిలోచికిత్సపొందుతున్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 124

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,250

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 124 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,250కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,50,713 మంది కోలుకోగా 1792 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,745కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,181కి చేరగా,79,88,684 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,810కి చేరింది.అందులో 67,57,036మంది కోలుకున్నారు. 71,578మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73.005 చేరింది.అందులో 40,32,554మంది కోలుకున్నారు. 40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,671కి చేరింది.అందులో 35,56,593 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.




# సన్నీలియోన్ ఫ్యాషన్ షో వేదిక వద్ద బాంబుపేలుడు

**ఇంఫాల్, ఫిబ్రవరి 4:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో శక్తిమంతమైన బాంబు పేలుడుసంభవించింది. రాజధాని ఇంఫాల్‌లో ఓ ఫ్యాషన్ షో జరుగుతున్న వేదికకు సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఇదే ఫ్యాషన్ షోలో బాలీవుడ్ నటి సన్ని లియోన్ పాల్గొనాల్సి ఉంది. వేదికకు కేవలం 100 మీటర్ల దూరంలోనే బాంబు పేలుడు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. అయితే ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి హానీ జరగలేదని తెలిపారు. పేలింది ఐఇడినా లేదా గ్రనేడా అన్నది ఇంకా స్పష్టం కాలేదని చెప్పారు. కాగా ఈ పేలుడుకు బాధ్యత వహిస్తూ ఇంతవరకు ఏ తీవ్రవాద సంస్థ ప్రకటనలు చేయలేదని అధికారులు వెల్లడించారు. మణిపూర్, ఖాదీ, చేనేత వస్త్రాలతో పాటు రాష్ట్ర పర్యాటకాన్ని ప్రచారం చేసే ఉద్దేశంతో ఈ ఫ్యాషన్ షో ఏర్పాటు చేసింది. ఇందులో సన్నీ లియోనీ పాల్గొననున్నారు. అయితే ఈ ఫ్యాషన్ షోను కొన్ని అతివాద సంఘాలు నిషేధించాయి. అవే ఈ బాంబు పేలుడుకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ప్రస్తుతం దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# తల్లిదండ్రులు అవుతున్న తొలి ట్రాన్స్‌జెండర్ జంట

**తిరువనంతపురం, ఫిబ్రవరి 4:** కేరళకు చెందిన ఓ ట్రాన్స్ జెండర్ జంట తాము తల్లిదండ్రులం కాబోతున్నామంటూ సోషల్ మీడియాలో ఘనంగా ప్రకటించుకుంది. దేశంలో ఓ ట్రాన్స్ జెండర్ పురుషుడు గర్భం దాల్చడం ఇదే తొలిసారని వారు పేర్కొన్నారు. జియా, జహాద్‌లు గత మూడేళ్లుగా సహజీవనం చేస్తున్నారు. వైద్య ప్రక్రియల ద్వారా జియా మహిళగా మారారు. ఇక ఆమె సహచరుడు జహాద్ పిల్లలు కనడం కోసం లింగమార్పిడి శస్త్ర చికిత్సను వాయిదా వేసుకున్నారు. తల్లిదండ్రులు అవుదామని వారు నిర్ణయించుకున్నాక వైద్యులను సంప్రదించారు. అప్పటికి జహాద్ వక్షోజాలను వైద్యులు శస్త్రచికిత్స చేసి తొలగించారు. కానీ గర్భసంచి ఇంకా తొలగించకపోవడంతో జహాద్ గర్భం దాల్చొచ్చని డాక్టర్లు చెప్పారు. దీంతో జహాద్ లింగమార్పిడి ఆపరేషన్‌ను వాయిదా వేసుకున్నారు. జహాద్ గర్భంతో ఉన్న ఫొటోలు ఆ జంట సోషల్ మీడియాలో పంచుకుంది. మార్చిలో ప్రసవం ఉంటుందని వైద్యులు డేట్స్ ఇచ్చారు. ఇక బిడ్డకు మిల్క్ బ్యాంక్ నుంచి సేకరించిన ఆపలను పడతామని ఆ జంట పేర్కొంది. జియా, జహాద్‌లు తమ జీవితాలకు సంబంధించిన పలు విషయాలను పంచుకున్నారు. తాను పుట్టుకతో పురుషుడినైనా తల్లి కావాలనే స్త్రీ సహజవాంఛ చిన్నప్పటి నుంచే ఉండేదని జియా పేర్కొన్నారు. ఇక జహాద్ తండ్రి కావాలని కోరుకునే వాడని చెప్పుకొచ్చారు. తొలుత తాము ఓ బిడ్డను దత్తత తీసుకుందామని ప్రయత్నించినా చట్టపరమైన సమస్యలు ఎదురుకావడంతో తామే గర్భం దాల్చేందుకు నిర్ణయించుకున్నామని జహాద్ పేర్కొన్నారు. ఇంతకాలం తమకు మద్దతుగా నిలిచిన స్నేహితులు, శ్రేయోభిలాషులకు వారు సోషల్ మీడియా వేదికగా ధన్యవాదాలు తెలిపారు.



# ఆర్‌విఎంల ప్రతిపాదన ఏదీలేదు

## లోక్‌సభలో న్యాయశాఖ మంత్రి కిరన్ రిజిజు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** రానున్న ఎన్నికల్లో రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను వినియోగించాలన్న ప్రతిపాదన ఏదీ కూడా పరిశీలనలో లేదని కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరెన్‌రిజిజు పేర్కొన్నారు. అలాగే ఈ మెషిన్లను ప్రవాసభారతీయులకోసం అమలుచేయాలన్న ప్రతిపాదన కూడా చర్చించలేదని మంత్రి లోక్‌సభలో ప్రశ్నోత్తరాలమధ్య జవాబిచ్చారు. ఎన్నికల సంఘం అందచేసిన వివరాలప్రకారం ఇప్పటివరకూ ఎలాంటి రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్‌యంత్రాలను వినియోగించాలన్న ప్రతిపాదన ప్రభుత్వానికి రాలేదని, ఈ ఏడాది కొన్ని అసెంబ్లీ ఎన్నికలు కూడా జరగనున్నాయని, 2024లో లోక్‌సభ ఎన్నికలు కూడా జరగనున్నాయని, అయితే ఆర్ఈవిఎం ప్రతిపాదనలు మాత్రం ఇప్పటివరకూ ఏమీ లేవని ఆయన వివరించారు. ఎన్ఆర్ఐ ఓటర్లకోసం ఆర్‌విఎం ప్రతిపాదనలు ఎన్నికలసంఘం పంపించలేదని కూడా స్పష్టంచేసిందని రిజిజు చెప్పారు.



ప్రభుత్వరంగంలోని ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఎన్నికలసంఘం మార్గదర్శకాలను, సాంకేతికనిపుణుల కమిటీ సూచనల ప్రకారమే ప్రోటోటైప్ బహుళ నియోజకవర్గాల రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్‌మెషిన్‌ను అభివృద్ధిచేస్తోందని చెప్పారు. ఇందుకు సంబంధించి అన్ని రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీలకు కూడా నోట్ సర్క్యులేట్‌చేసిందన్నారు. వలస ఓటర్లు, ప్రాదేశికప్రాంతంలో లేని ఓటర్లు ఈ ఆర్‌విఎంలద్వారా ఓటుహక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఆర్‌విఎంలను అమలుచేయడంవల్ల బోగస్ ఓట్లు రానేరావని చెప్పారు. ప్రోటోటైప్ ఆర్‌విఎం ఇసిఐఎల్ వృద్ధిచేసిందని, ప్రస్తుత ఇవిఎంల స్థానంలో ఎంతో పటిష్టమైన ఇవిఎంలన్నారు. ప్రజాప్రతినిధ్య చట్టం 1950 ప్రకారం వివిధ నిబంధనలను అనుసరించి వీటిని రూపొందించినట్లు అన్ని తనిఖీలు, ప్రామాణిక పరీక్షలను కూడా పూర్తిచేసినట్లు రిజిజు చెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ ఆరవిఎంల ప్రతిపాదన పరిశీలనలో ఉందని, అయితే మరికొంత సమయం పడుతుందని చెప్పారు. రిమోట్ ఓటింగ్‌పరంగా ఇటీవల నిర్వహించిన అన్నిపార్టీల సమావేశంలో అభిప్రనాయాలు వచ్చాయన్నారు. రోజుమొత్తం చర్చల్లో పాల్గొన్నారన్నారు. మొత్తం 30 కోట్ల మిస్సింగ్ ఓటర్లపైనే చర్చలునడిచాయన్నారు. కుమార్‌మాట్లాడుతూ యువత, దేశీయ వలస ప్రజలు ఈ 30 కోట్ల ఓటర్లలో ఉన్నట్లు తెలిపారు.

# తహశీల్దార్ కార్యాలయంలో అవినీతిపై ఫిర్యాదు

## - ఎసిబి అధికారుల దాడిలో పట్టుబడ్డ రావాడ విఆర్ఓ చలపతిరావు



**పరవాడ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** వ్యవసాయ భూమి మ్యూటేషన్ చేయడానికి లంచం అడుగుతున్నారని 14400 ఫోన్ నెంబర్‌కు వచ్చిన ఫోన్ ఆధారంగా ఏసిబి అధికారులు నిర్వహించిన దాడుల్లో అనకాపల్లి జిల్లా పరవాడ మండలం రావాడ గ్రామ సచివాలయం విఆర్ఓ జివి చలపతిరావు నగదును లంచంగా తీసుకుంటూ పట్టుపడ్డారు. దీనిపై ఏసిడి అడిషినల్ ఎస్‌పి శ్రావణి అందించిన వివరాల మేరకు పరవాడ తహశీల్దార్ కార్యాలయంలో తన భూమికి మ్యూటేషన్ చేయడానికి విఆర్ఓ 10వేల రూపాయలు లంచం అడిగారని రాష్ట్ర ప్రభుత్వం అవినీతి నిర్మూలనకు ప్రవేశపెట్టిన 14400 నెంబర్‌కు ఫోన్ చేసిన వ్యక్తి నుంచి వివరాలు సేకరించి అతనితోనే 10వేల రూపాయల నగదును శనివారం తహశీల్దార్ కార్యాలయం లో ఉన్న విఆర్ఓ చలపతిరావుకు అందించడానికి ప్రయత్నించగా చలపతిరావు తహశీల్దార్ కార్యాలయం పక్కనే తీసుకున్న ప్రైవేటు రూమ్‌కు రమ్మని అక్కడ ఫిర్యాదుదారు నుంచి నగదును తీసుకుంటుండగా తమ సిబ్బంది ప్రత్యక్షంగా పట్టుకున్నారని తెలిపారు. ఈ దాడుల్లో తహశీల్దార్ కార్యాలయం, విఆర్ఓలపై ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచాలని ఆదేశాలతోనే ఫిర్యాదు దారుడి వివరాలు అందించలేదని అన్నారు. విఆర్ఓను పట్టుకున్న ఏసిబి అధికారులు పరవాడ తహశీల్దార్ కార్యాలయంలో కూడా రికార్డులు తనిఖీలు చేస్తున్నారు. గత కొంతకాలంగా పరవాడ తహశీల్దార్ కార్యాలయంలో పనులకు లక్షలాది రూపాయలు లంచాలుగా చేతులు మారుతున్నాయనే ఆరోపణలు రావడం అలానే ఇక్కడ పనిచేస్తున్న కొందరు అధికారులు, సిబ్బంది ప్రైవేటు కార్యాలయాలు నిర్వహిస్తూ అక్కడే పనులు చేస్తున్నారనే విషయాలు అనేకం వెలుగులోనికి వచ్చాయి. కార్యాలయంలో పనిచేసే ఒక అధికారి ఏకంగా ప్రైవేటు కార్యాలయం తెరిచి అక్కడే బ్రోకర్ల సహాయంతో సెటిల్‌మెంట్లు చేస్తున్నాడని తన వద్దకు వచ్చిన ప్రతి ఫైల్‌ను తొక్కిపెట్టడమే పని అని అంటూ తహశీల్దార్ కార్యాలయంలో ఏసిబి దారుడులు జరుగుతున్న సమయంలో అనేకమంది బాధితులు ఏకంగా ఏసిబి అధికారులకే ఫిర్యాదులు చేయడానికి వచ్చారంటే ఇక్కడి అవినీతి ఏరకంగా ఉందో చూడాల్సిందే.

ఇక్కడ కొందరు మంచి అధికారులు, సిబ్బంది కూడా ఉన్నారు. వీరు మాత్రం తమ వద్దకు వచ్చిన ఫైల్ లేదా ధృవపత్రాలపై విచారణలు వెంటనే పూర్తి చేసి తమ విధులు పక్కాగా నిర్వహిస్తున్నారు. పరవాడ తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిపై గత రెండు సంవత్సరాలుగా జరిగిన మ్యూటేషన్‌లుపై దర్యాప్తు జరిపితే ఎంత మేర అవినీతి జరిగిందో ప్రభుత్వానికి తెలియనుంది.

# నిత్యాన్నప్రసాదం కూడా సేంద్రీయ వ్యవసాయ ఆహార పదార్థాలతోనే !

## - రైతు సాధికార సంస్థ, మార్క్‌ఫెడ్ నుంచి కొనుగోలుకు సిద్ధం

**తిరుమల,ఫిబ్రవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** కొన్నివందల సంవత్సరాల క్రిందట కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి గోఆధారిత ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటల ఆహారపదార్థాలతో తయారుచేసి స్వచ్ఛమైన ,రుచికరంగా నైవేద్యం సమర్పించేవారు. గత రెండేళ్ళుగా ఈ విధానాన్ని టిటిడి అధికారులు ఆలయంలో తిరిగి పునరుద్దరించిన విషయం విదితమే. మూడుపూటలా ఏడుకొండల దేవునికి నైవేద్యం భక్తితో వైఖానస ఆగమోక్తంగా టిటిడి ఆలయ అర్చకులు నివేదిస్తున్నారు. ఇందుకోసం ప్రస్తుతం గోఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో 12 రకాల ఆహారపదార్థాలతోతయారుచేసి నివేదిస్తున్నారు. త్వరలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం తయారీకి కూడా గోఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులనే వినియోగించేందుకు టిటిడి సన్నద్ధమవుతోంది.



పంటలు పండించడంలో పూర్తిగా రసాయనాలు వాడని, ఎరువులు వాడని వ్యవసాయాన్ని గోఆధారిత ప్రకృతి సిద్దంగా వ్యవసాయం సాగించేలా ప్రోత్సహిస్తోంది. ఇందుకు ఆంధ్రప్రదేశ్ రైతుసాధికారసంస్థ, మార్క్‌ఫెడ్‌లతో ఒప్పందం ఇప్పటికే కుదుర్చుకుంది. రానున్న రోజుల్లో బియ్యం, శనగలు, బెల్లం, కందిపప్పు, పెసలు, పసుపు, వేరుశనగ, మిరియాలు, ధనియాలు, ఆవాలు, చింతపండు, ఉద్దిపప్పు సేకరించనున్నారు. రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించని పంట ఉత్పత్తులను స్వీకరించడం ద్వారా ఆరోగ్యకరంగా ఉంటామని, భక్తులకు ఆరోగ్యకరమైన అన్నప్రసాదాలు పంపిణీచేయాలని నిర్ణయించారు. శ్రీవేంకటేశ్వరునికి నిత్యనైవేద్య సమర్పణ కూడా ప్రత్యేకంగానే ఉంటుంది. ఆలయంలోపల కట్టెలపొయ్యిమీదే నైవేద్యప్రసాదాలు అర్చకులు తయారుచేస్తారు. తయారుచేసిన పలురకాల అన్నప్రసాదాలు, ప్రసాదాలు 50రకాలకుపైగా నైవేద్యాలు అర్చకులు భక్తితో సమర్పిస్తుంటారు. ఈ నైవేద్యప్రసాదాలనే ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో వెంకన్నను దర్శించుకున్న భక్తులకు పాలు, వెన్న, చక్కెర, అలాగే బెల్లంపొంగలి, చక్కెరపొంగలి, కదంబం, పులిహోర, నెయ్యిపొంగలి, దద్దోజనం, మిరియాల పొంగలి, చిన్నలడ్డులను అందిస్తుంటారు. వివిధ ఆర్జితసేవల్లో కూడా స్వామివారికి నైవేద్యంగా వడ,దోస,జిలేబీ, పెద్దలడ్డూలు, మురుకు, పెద్దవడ, అప్పం, పోలీలు, మేవా(పంచామృతం) ,శుద్దన్నం, పాయసం ,నువ్వుల వంటి నైవేద్యప్రసాదాలు సమర్పణ భక్తితో జరుగుతుంది. ఇదేగాక ఆలయంలో స్వామివారికి ప్రకృతిసిద్దంగా దేశీయ గోవుల నుంచి సేకరించిన పాలు, వెన్న,నెయ్యిని స్వామివారి అభిషేకం, సుప్రభాత సేవలో వినియోగిస్తున్నారు. ఇందుకు తిరుమల, తిరుపతిలోని టిటిడి గోశాలల్లో దేశీయ గోవులను సంరక్షిస్తున్నారు. 130వరకు దేశవాళీ గోవుల నుంచి రోజువారీగా సేకరించిన 4వేల లీటర్ల పాలు, దానినుంచి సేకరించిన వెన్న, నెయ్యిని నైవేద్యంగా వినియోగిస్తున్నారు. రోజుకు తిరుమల ఆలయంతోబాటు ఉప ఆలయాల్లో, నైవేద్యాల తయారీకి 60కిలోల స్వచ్ఛమైన దేశీయ గోవు నెయ్యిఅందిస్తున్నారు. ఏటా టిటిడికి శ్రీవారి లడ్డూప్రసాదాల తయారీ కోసం 7వేల టన్నుల శనగలు, 896టన్నుల రెడ్‌గ్రామ్‌దాల్, 215 టన్నుల బ్లాక్‌గ్రామ్‌దాల్, 474టన్నుల బెల్లం, 54టన్నుల ధనియాలు, 25టన్నుల పసుపు, 237 టన్నుల సోనామసూరి బియ్యం ,22టన్నుల జీలకర్ర, 83టన్నుల ఎండుమిర్చి, 284టన్నుల పెసరపప్పు, 25టన్నుల శనగకాయలు అవసరం. ఇప్పుడు ఈ ఆహారపదార్థాలన్నిటినీ ప్రకృతి వ్యవసాయంతో పండించిన రైతుల నుంచి కొనుగోలుకు టిటిడి శ్రీకారం చుట్టింది.

# నేటి నుంచి సీమ మీదుగా తిరిగే అహ్మదాబాద్ ఎక్స్‌ప్రెస్ మార్చి వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** రాయలసీమజిల్లాల మీదుగా ప్రముఖ వాణిజ్య, వర్తక వ్యాపార, నగరాలైన అహ్మదాబాద్ తిరుచిరాపల్లిల మధ్య తిరుగుతున్న 09419/20 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మార్చి ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. అహ్మదాబాద్ నుంచి తిరుచిరాపల్లి వెళ్లే నెంబర్ 09419 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల (ఫిబ్రవరి) 09, 16, 23, మార్చి 09, 16, 23, 30 తేదీల్లో ప్రతి గురువారం ఉదయం అహ్మదాబాద్ నుంచి బయ ల్దేరి, శనివారం తెల్లవారు జామున తిరు చిరాపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుచిరాపల్లి నుంచి అహ్మదాబాద్ వెళ్లే నెంబర్ 09420 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల (ఫిబ్రవరి) 05, 12, 19, 26, మార్చి 05, 12, 19, 26 ఏప్రిల్ 02 నుంచి ఆదివారం ఉదయం తిరుచిరాపల్లి నుంచి బయల్దేరి, సోమవారం రాత్రి అహ్మదాబాద్ చేరుకుం టుంది. మార్గమధ్యంలో బరోడా, సూరత్, వాసి, వేపాయి రోడ్, కళ్యాణ్, పూణే, షోలాపూర్, గుల్బర్గా, వాడి, రాయచూరు, మంత్రా లయం, గుంత కల్లు, తాడిపత్రి, కడప, రేణిగుంట, ఆర్కోణం, పెరం బూర్, చెన్నై ఎగ్మోర్, తాంబరం, చెంగల్పట్టు, విల్లూపురం, కడ లూరు, చిదంబరం, శ్రీకాజీ, వైధేశ్వరన్ కోయిల్, మైలాదుత్రాయి, కుంభ కోణం, పాపనాశం, తాంజావూరు రైల్వే స్టేషన్లలో నిలుస్తారు.

# శివరాత్రి తిరునాళ్లను కన్నుల పండువగా జరపాలి



ఆలయ ముఖద్వారం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్‌డిఓ రామారావు ఇతర అధికారులు

## - ఏర్పాట్లను పరిశీలించిన ఉన్నతాధికారుల బృందం
## - సిబ్బందికి సూచనలు
## సాంస్కృతిక వేదిక ముస్తాబు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏటా నిర్వహించే శివయ్య తిరునాళ్ళను అంగరంగ వైభవంగా గతం కాన్న భిన్నంగా నిర్వహించాలన్న పాలకుల సూచనలతో అధికారులు పరుగులు తీస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం ఏర్పాట్లను ఆలయ ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు, శ్రీకాళహస్తి ఆర్‌డిఓ రామారావు,ఇఓ వికె.సాగర్‌బాబు,తహశీల్దార్ జరీనా, మున్సిపల్ కమిషనర్ బాలాజీనాయక్, ఆర్‌అండ్‌బి అధికారులు, ఇంజనీరింగ్ విభాగం ఇఇ మురళీధర్‌రెడ్డి వారి సిబ్బంది పాల్గొన్నారు. ఆర్‌డిఓ రామారావు,దేవాలయం అధికారులకు తన సిబ్బందికి, ఇంజనీరింగ్ విభాగానికి పలుసూచనలు చేశారు. శనివారం ఆయన ఇంజనీరింగ్ విభాగం చేపట్టిన పలు పనుల్ని మీక్షించారు. ఈ ఏడాది సాంస్కృతిక కార్యక్రమాల్లో కొత్తదనం ఉండాలని సూచించారు. విమర్శలకు, ఆరోపణలకు అవకాశం లేకుండా నిర్వహించాలని సూచించారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లలో కార్యక్రమాల్లో కీలకంగా ఈ ఏడాది ఇఇ మురళీధర్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. ఆయన గతానుభవాలతో ఇఓకు గతంలో నిర్వహించిన అంశాల్ని వివరిస్తున్నారు. ఇఓ ఆదేశాలతో కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నారు. ఇక గతంలో అనుభవం ఉన్న సిబ్బందితో సమన్వయంతో కార్యక్రమాల్ని రూప కల్పన చేస్తున్నారు. గత ఏడాది సుమారు రూ.3కోట్ల బడ్జెట్‌తో శివరాత్రి నిరర్వహించగా ఈ ఏడాది రూ.4కోట్లతో ప్రతిపాదనలు దేవాదాయశాఖకు పంపి అనుమతి పొందారు.. ఈ మేరకు పనుల్ని చక చకా ఇంజనీరింగ్ విభాగం చేపట్టిందన్నారు. అందులో ముఖ్యంగా భక్తులతో మమేకం అయ్యే ఏర్పాట్లను ప్రాధాన్యత ఇస్తున్నారు.. ఉత్సవాల్లో ప్రధానంగా సాంస్కతిక కార్యక్రమాల నిర్వహణ ఎంతో ప్రాధాన్యత కల్గి ఉండటంతో ఈ అంశాన్ని రిటైర్డ్ అధ్యాపకుడు పోలసామి స్వర్ణమూర్తికు అప్పగించారు. గత పది సంవత్సరాలుగా ఆయన ఇక్కడి కార్యక్రమాల్ని పర్యవేక్షిస్తున్నారు. . ఈ వేదికను కన్నుల పండువగా ముస్తాబు చేయటానికి ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించారు. ప్రతి దీ ప్రత్యేకంగా ఉండటానికి చర్యలు తీసుకోవాలని ఇఓ తన సిబ్బందిని ఆదేశించారు.. ఉత్సవాల్లో ప్రముఖం సినీ కళాకారుల్ని ఆహ్వానించటానికి సమీక్షించారు.. సాంస్కృతిక కార్యక్రమాల్లో ధార్మిక ప్రవచనాలకు ప్రముఖుల్ని ఆహ్వానిస్తున్నట్లు సమాచారం. వచ్చే భక్తులకు మరుగుదొడ్లు, బస సదుపాయాలతో పాటు భోజన వసతి కల్పిస్తున్నట్లు సమీక్షించారు.

**కలెక్టర్ ఆదేశాలతో నిత్య సమీక్షలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో చేపట్టే అబివృద్ధి కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించి ప్రతి రోజూ ఇఓ తన సిబ్బందితో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. గతంలో చేపట్టిన ఏర్పాట్లతో పొల్చుకుంటూ ఇంకా మెరుగ్గా ఉండాలని సూచిస్తున్నారు. స్వర్ణముఃఖ నదిలో చేపట్టిన స్నాన ఘట్టాల ఏర్పాట్లను ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు.. ననదిలో నీరు నిండుగా ఉండటంతో ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలని ఇఇ మురళీధర్‌రెడ్డిని ఆదేశించారు. అయితే నదిలో నీరు వాడమని, కొత్తగా బోర్లు వేసి ఉన్నామని అందుల్లోంచి నీటిని వాడుతున్నామని వివరించారు. రాఘవేంద్రస్వామి మఠం వెనుక స్వర్ణముఃఖ నదిలో ఏర్పాటు చేసిన స్నానఘటాట్టల్ని ఉపయోగంలోకి తెస్తున్నట్లు వివరించారు.. పనులు శోభాయమానంగా ఉండాలని ఆదేశించారు. ఇక సాంస్కృతిక కార్యక్రమాలు వేదికను పనులు ఎక్కడ వరకు వచ్చాయని ఇఓ ఇంజనీరింగ్ విభాగంతో సమీక్షించారు.. ఇక్కడ ఎంత మంది పడతారని అంశాన్ని పరిశీలించారు. వేదిక అద్భుతంగా ఉండాలని సూచించారు. కాగా ఈ ఏడాది కొత్తగా భక్తులు రాత్రి బస చేయటానికి సంబంధించి పరిపాలనా భవనాలు పడమర దిక్కుగా ఏర్పాటు చేసిన అంశాన్ని పరిశీలించారు.ఇక్కడ భక్తుల కాలక్షేపానికి ధార్మిక కార్యక్రమాల్ని ప్రసారం చేయటానికి టివిలు ఏర్పాటు చేయాలని ఇఓ ఆదేశించారు. ఏర్పాట్లును పర్యవేక్షించిన వారిలో డిఎస్పీ ధర్మవరపు విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కాళహస్తి ఆలయంలో దళారీల దందా
## పోటెత్తిన భక్తజనం, సామాన్యులకు తిప్పలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాయానికి భక్తులు పోటెత్తారు. శనివారం పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు కడలి తరంగాల్లా కదలి వచ్చారు. కాగా ఆదివారం పౌర్ణమి కావటంతో పొరుగు ంష్ట్రాల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు.చలి తగ్గుతుంది. వేడి పెరుగుతుంది. ఎండలు దడపుట్టిస్తున్నాయి. అయితే భక్తులు మాత్రం కడలి తరంగాల్లా కదలి వస్తున్నారు. అయితే దర్శనాలకు వచ్చిన సామాన్య జనం తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఈ నెల 13 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. 18 న మహాశివరాత్రి పర్వదినం వచ్చింది. అయితే ఆదివారం ఆలయానికివచ్చిన భక్తుల సంఖ్య పరిశీలిస్తే ఆశ్చర్యమేస్తుంది. శనివారం రాత్రి నుంచి వరదలా జనం తరలి వచ్చారు. పట్టణంలోని నాలుగుమాడావీధుల్లోని అతిధి గృహాలు నిండాయి. బస అవకాశం లేక ఇబ్బందులు పడ్డారు. పవిత్రమైన మాఘమాసం పౌర్ణమి ఘడియలు కావటంతో అత్యంత ప్రాధాన్యత చోటు చేసుకుంది.ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకొని బాధల నుంచి విముక్తి పొందటానికి ప్రయత్నిస్తున్నారు. శనివారం ఈ పూజలు జరిపించుకున్న భక్తులు దర్శనాలకు తిప్పలు పడ్డారు. రోజుకో విధానం . . . ఆలయంలో అధికారులు రోజు కోక విధానం అమలు చేస్తున్నారు. దాంతో ఎవరు ఎటు వెళ్ళాలో దర్శనాలకు అవకాశం మెంతో తెలియని స్థితి చోటు చేసుకుంది.ఇక ఆలయంలోపలకు వెళ్ళటానికి ఏర్పాటు చేసిన గేట్లునుంచి ఎవరు ఎటు వెళుతున్నారు.అంతుచిక్కని ప్రశ్న. ఎవరు విఐపిలో ఎవరు సామాన్య భక్తులో తెలియలేదు. దాంతో దళారుల దందా విచ్చల విడిగా సాగింది. గేట్ల నుంచి దళారులు తాము ఒప్పందం చేసుకున్న వారిని తీసుకెళుతుంటే సామాన్య భక్తులు పెదవి విరిచారు. ఇదే అదునుగా క్యూలైన్లలో సామాన్యభక్తుల రాకను ఆపి విఐపిలంటూ తీసుకెళ్ళటం ఆశ్చర్యపరచింది, ఈ దుస్థితితో నిత్యం భక్తుల్లో అసహనం పెరిగి క్యూలైన్లను పర్యవేక్షిస్తున్న సిబ్బందిపై తిరగబడుతున్నారు.' దేవుని దర్శనాలకు సిఫార్సులా?' అంటూ నిలదీస్తున్నారు. అయితే విఐపిల ముసుగులో తమ దందాను సాగించుకుంటున్నారు. శని,ఆది,సోమవారాల్లో ప్రత్యేక పర్యవేక్షణను ఏర్పాటు చేసారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంస్కరణలు ప్రవేశ పెడుతున్నారు. కానీ పర్యవేక్షించే దిక్కు కరువయ్యారు. దాంతో సంస్కరణలు కేవలం ఫైళ్లకే పరిమితమౌతున్నాయి.

ఇక్కడ ప్రోటోకాల్ దర్శనాల పేరిట సాగుతున్న దర్శనాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమౌతున్నాయి. ఇఓ వచ్చినపుడు పారదర్శకత: ఆలయంలో పని చేస్తున్న సిబ్బందికి లాడ్జిల్లో పని చేసే వారికి అవగాహన కుదుర్చుకొని ప్యాకేజిలు అమలు చేస్తున్నారు. శనివారం రాత్రి వచ్చే భక్తులకు గదులు ఇప్పించినపుడే ఒప్పందం కుదుర్చుకుంటారు. లాడ్జి రేటుతో పాటు ఆలయంలో ప్రత్యేక, సత్వర దర్శనాలకు ప్యాకేజిలు ఖరారు చేసుకుంటారు. ఉదయం దళారి నుంచి ఫోన్ దర్శనాలకు రాచబాటగా మారింది. అయితే తమ ఒప్పందాలు బయట పడకుండా పరిశీలనకు అధికారులు వచ్చే సమయంలో మాత్రం ఎక్కడ లేని నిబంధనలంటూ అమలు చేస్తున్నారు.

ఎంత కట్టుబాటు అంటే ఇఓ ఆలయంలో పర్యవేక్షించే సమయంలో మాత్రం తన సిబ్బంది ఇంత పారదర్శకతతో పని చేస్తున్నారా? అని ఆశ్చర్యపోయలా నటిస్తున్నారు.ప్రకటనల్లో మాత్రం సామాన్యభక్తుల దర్శనాలకు పెద్ద పీట. ఆచరణలో అంతా పలుకుబడి మయం చేస్తున్నారు. ఈ ప్రమాదాన్ని పాలకులు గుర్తించాలి.



# సిఎం జగన్‌ను దూషించిన ఎఆర్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు అరెస్ట్ బెయిల్‌పై విడుదల

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని మూడు నెలల జీతం ఇవ్వకపోతే గవర్నర్ పరిపాలన వస్తుంది అంటూ అశ్లీల పదజాలం వాడుతూ దూషించిన ఏఆర్ కానిస్టేబుల్ తన్నీరు వెంకటేశ్వర్లుపై ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు పోలీసులు శుక్రవారం కేసు నమోదుచేశారు. వెంటనే నిందితుడిని అరెస్ట్‌చేసి కోర్టులో హాజరుపర్చగా కోర్టువారు 14 రోజులపాటు రిమాండ్ విధించారు. తదనంతరం బెయిల్‌పై కానిస్టేబుల్ విడుదలయ్యాడు. జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు ఎస్‌ఐ దుర్గాప్రసాదు వెల్లడించిన విషయాలతోపాటు సేకరించిన సమాచారం ప్రకారం విజయవాడ ఏఆర్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు పోలీస్‌వాహన డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. విజయవాడ-హైదరాబాద్ హైవే డ్యూటీపై వచ్చి జగ్గయ్యపేట మండలం గౌరవరం వద్ద రోడ్డుపై కొందరితో మాట్లాడుతూ సిఎంను ఉద్ధేశించి అసభ్య పదజాలంతో దూషించాడు. కావాలంటే సెల్‌లో రికార్డుచేసుకో అంటూ రెచ్చిపోయాడు. ఈవీడియో సోషల్ మీడియాలోకి రావటంతో చర్చనీయాంశం అయ్యింది. సిఎం గురించి, ఆయన కుటుంబ సభ్యుల గురించి అనుచిత వ్యాఖ్యలు చేశాడని, అసభ్యంగా మాట్లాడిన సంఘటనపై కేసు నమోదుచేశామని చిల్లకల్లు ఎస్‌ఐ దుర్గాప్రసాదు వివరించారు. ఒక బాధ్యత కలిగిన ప్రభుత్వ ఉద్యోగి అయివుండి రెండు రాజకీయపార్టీల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ధోరణితో మాట్లాడటం చట్టప్రకారం నేరమని, వీడియో తీసిన వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదుచేశామని ఎస్‌ఐ తెలిపారు. విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల ప్రకారం కేసు దర్యాప్తు జరుగుతుందని, క్రమశిక్షణా చర్యల్లో భాగంగా నగర పోలీస్ కమిషనర్ సదరు కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశారని పేర్కొన్నారు. కాగా నిందితుని పక్షాన జగ్గయ్యపేట కోర్టులో గింజుపల్లి సుబ్బారావు, దుద్దాల కోటేశ్వరరావు, మాగులూరి హరిబాబు న్యాయవాదులుగా వ్యవహరించారు. కోర్టు వారు బెయిల్ మంజూరు చేసినట్లు నాయవాదులు తెలిపారు.

# టిడిపి శ్రేణులపై పోలీసుల దాడులు అప్రజాస్వామికం



## అద్దంకి శాసనసభ్యుడు గొట్టిపాటి ఖండన

**అద్దంకి , ఫిబ్రవరి, 04 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో వైసిపిలో వణుకు ప్రారంభమైయిందని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. యువగళానికి అడుగు అడుగన ప్రజల నుండి వస్తున ఆదరణ చూసి జగన్ రెడ్డి ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని యువగళానికి అడ్డంకులు సృష్టించేందుకు కుట్రలు పన్నుతుందని గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. రాష్ట్రంలో రాజా రెడ్డి రాజ్యాంగం కొనసాగుతుందని యువగళం పాదయాత్రలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును గమనిస్తే ఇట్టే అర్థమౌతుందని తెలుగుదేశం శ్రేణులపై పోలీసులు దాడి చేయడం, గమనిస్తే ప్రభుత్వం యవగళం పాదయాత్రపై కుట్ర పూరితంగా వ్యవహరిస్తుందని అన్నారు. సమన్యాయం అంటూ గొప్పలు చేప్పే వైసిపి నేతలు లోకేష్ పాదయాత్రకు ఎందుకు ఆటంకాలు సృష్టిస్తున్నారని రవికుమార్ ప్రశ్నించారు. యువగళానికి ప్రజలనుండి ఆదరణ మద్దతు చూసి ఈ ప్రభుత్వం తట్టుకోలేక నీతిమాలిన చర్యలకు వడికట్టిందని విమర్శిం చారు. నాడు జగన్ పాదయాత్ర చేస్తే ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పూర్తిస్థాయిలో భద్రత కల్పించిదన్నారు. ప్రభుత్వం లోకేష్‌పాదయాత్రకు అడుగు అడుగునా ఆటంకాలు కలిగించి అలజడులు సృష్టించడం జగన్ రెడ్డి పిరికితనానికి నిదర్శనం అన్నారు. ఎవరి పాదయాత్రకు లేని విధంగా లోకేష్ పాదయాత్రకు 39 నిబంధనలు పెట్టారని అన్నారు. ఇటీవల రాష్ట్రంలో రాహుల్ గాంధీ జోడో యాత్ర చేస్తే ఎలాంటి నిబంధనలు పెట్టలేదని, ఈ పరిస్థితులను గమనిస్తే లోకేష్ యాత్రపై కుట్ర పూరిత రాజకీయాలు చేస్తున్నారనేది అర్థమౌతుందని గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేసారు. పాదయాత్రను ఏదో విధంగా అడ్డుకునేందుకు ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని కుట్రలు చేస్తుందని దురుదేశ్యంతో వాహనాలను సీజ్ చేసి, యాత్రకు ఆటంకాలు సృష్టించేందుకు కుట్రలు చేస్తుందని ఆయన విమర్శించారు. కుప్పం, పలమనేరు, బంగారుపాలెంలో యువగళం యాత్రకు ప్రజలనుండి లభించిన ఆదరణ హాజరైన జన ప్రభంజనాన్ని చూసి వైకాపా ప్రభుత్వ గుండెల్లో రైలు పరిగెడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో అరాచక ప్రభుత్వం నడుస్తుందని ఈ తరుణంలో యువతకు అండగా వుండేందుకులోకేష్ యువగళం యాత్రను నిర్వహిస్తున్నారని కొందరు పోలీసులు ప్రభుత్వం కుట్రలో పాలుపంచుకుంటూ తెలుగుదేశం శ్రేణులపై దాడులు చేయడం, ప్రజా స్వామ్యానికే గొడ్డలి పెట్టుని, ఎన్ని ఆటంకాలు అవంతారులు సృష్టించిన లోకేష్ పాదయాత్ర చేసి తీరుతారని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

# అభ్యుదయ పిసాసి 'కళా తపస్వి' విశ్వనాథ్

**విజయవాడ,ఫిబ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** విశ్వనాథ్ ఆయన ఇంటిపేరు కాశీనాధుని ఇందుకు భిన్నంగా అది కళా తపస్విగా మారిపోయింది.ఎందుకిలా కళ సామాజిక చైత్యనానికి ఉద్దేశించింది.సామాజగతానుభవాలను ఎదుటి వారికి కళా రూపాల్లో ప్రదర్శించేటప్పుడు అవి సందేశాత్మకంగా ఉండాలి. ప్రతి అనుభవం జీవనోపదశం కావాలి.ఆలోచనకు మార్గదర్శనంగా నిలవాలి. కచ్చితంగా ఈ సిద్దాంతాన్ని నమ్మిన యతి విశ్వనాథ్,అందుకే ఆయన చిత్రాలను సనాతన ధర్మానుసార దృశ్యకావాలని అభివర్ణించే వారున్నా,అవి అభ్యుదయానికి నకళ్ళు అని ప్రశంసించే వారే అధికం.అభ్యుదయం అంటే ఆలోచింపచేయడం. చైతన్యవంతమైన తరువాత కార్యచరణకు దిగడం.ఇవి విశ్వనాథ్ సినిమాల్లో కన్పించే నగ్న సత్యాలు.శంకరాభరణం సినిమాను సంగీత ప్రాధాన్యతంశాలతో కూడిన విషయ కథా చిత్రంగా భావిస్తాం.అయితే చిత్రంలో కళా తపస్వి.సనాతన సంప్రదాయక ధర్మాలపై మౌనంగా తిరుగుబాటు చేసాడు.సంప్రదాయక సంగీతానికి ఉన్న జౌన్యత్యాన్ని నిరూపిస్తునే గరుశిష్య బంధం కుల,మత,వర్గ రుగ్మతలకు భిన్నమైందని చెబుతాడు.కథలో శాస్త్రితో ప్లీడరుకున్న అనుబంధం,ఆయనతో కచేరీ చేసే మృదంగం,ఇతర వాయిద్యకారులతో మధ్య నడిచే ఆప్యాయతలో ఓ అంతర్లీన సందేశం ఉంటుంది.జగదేకమాతకు కులం ఏమిటీ,మనస్సును కలత పెట్టే భావోద్వేగాలు ఏమిటీ...సృష్టికి మూలమై గృహ,గ్రామ దేవతై.ఆదిమాతగా సాక్షాత్కరించే జగన్మాత ప్రకృతి రహస్యాలను ఇట్టే చెబుతుంది.అంతే కాదు జీవన ధర్మాన్ని,మనిషి కర్తవ్యాన్ని ప్రభోధిస్తోంది.ఇదే విషయాన్ని సప్తపదిలో కళాత్మకంగా చూపిస్తారు విశ్వనాథ్,ఓ అర్చకస్వాముల కుటుంబానికి చెందిన అమ్మాయి ధర్మానుధర్మాల చిచ్చులో పడి సందిగ్ధతకు గురవుతున్న సందర్భంలో ఎలాంటి తరుణోపాయం అవసరమో అది చెబుతారు విశ్వనాథ్ ఈ సినిమాలో..ఎక్కడ పండితుడు..వేద విద్యాంసుడు ఎంత తగ్గింపుకు వస్తాడు.కులం,మతం, ప్రేమను విచ్ఛిన్నం చేస్తాయా.! సరిగా అర్థం చేసుకుంటే వేదాంత,తత్వవేత్తల బోధల్లో ఎంత నిగూఢ అర్ధం ఉంటుందో ఈ చిత్రం చెబుతుంది.తనపై మనస్సులేని భార్యలో అమ్మతల్లిని చూస్తాడు ఆమె భర్త.నిత్యవేదాంత పారాయణుడు.సప్తపదిని మించిన అభ్యుదయ సందేశం ఏముంది.యదార్ధవాది లోక విరోధి,నిజాయితీ పరుడైన వ్యక్తి మనస్సు ఎదుగలేని వాడిలాగా.పసిపిల్లవాడి మాదిరిగా స్వచ్ఛమైన మనస్సుతో ఉంటాడు.నిజాన్ని నమ్ముతాడు నిజంలోనే బతుకుతాడు,నిజానికి అనుగుణంగా నడుస్తాడు.,సంస్కరణ అంటే ప్రచారం కాదు కార్యచరణం అని నిరూపిస్తాడు,ఆ విషయమే స్వాతి ముత్యంలో చూపిస్తాడు విశ్వనాథ్,ఇది విధవా వివాహం అంశం కాదు,మతాతీత జీవన సందేశం,ఇందులో హీరో శివయ్య,పేరుకు తగిన వాడు,స్వాతి ముత్యం మాదిరిగా నిష్కల్మషుడు.అందుకే మసీదులో, చర్చిలో, దేవాలయంలో కన్పిస్తాడు,ఆయా నమ్మకాల వారి మమైకమవుతాడు.పల్లె జీవనంలో కులాలకు అతీతమైన శ్రమజీవనంలోని మాధుర్యాన్ని పంచుతాడు,ఇంత కన్నా విశ్వనరీయితను చెప్పడం ఎవ్వరి వల్ల సాధ్యమగుతుంది. విశ్వనాథ్‌కు తప్ప.స్వయం కృషి ఇది చిరంజీవిలోని మహానటుడి ఆవిష్కరింపచేసిన చిత్రం.వృత్తికార్మిక జీవనంతో ముడిపడిన అనుబంధాలు,ఆపాయ్యతలు,ఎదగడానికి పడే ఆరాటాలు ఈ చిత్రంలో కన్పిస్తాయి.ఏవీ ఊహాజనీతంగా ఉండవు.సహజంగా కన్పిస్తాయి.బడుగు జీవితాల్లో ఎన్నో ప్రేమ కథలుంటాయి.అవి చూడటానికి అద్భుతంగా ఉంటాయి.ఈ ప్రేమ బంధాల్లో త్యాగాలుంటాయి.అంతకు మించిన అంశాలుంటాయి. వంశానుగత వృతి _జీవనం కాలానుగుణంగా మార్పు చెందుతుంది.వాటిని అందిపుచ్చుకుని ఎదిగితే భవిష్యత్తుకు తిరుగుండదు.నాట్యం నవరసానుభూతులను పండిస్తుంది.ఆ సందర్భంలోనే ఎన్నో భావోద్వేగాలకు రూపం ఇస్తుంది.అదే జరుగుతుంది స్వర్ణకమలం చిత్రంలో.కళాకారుడే ఇంకో కళాకారుని ప్రతిభను గుర్తిస్తాడు. ప్రేక్షకుడు కళను ఆస్వాదిస్తాడు.,కొందరు సందేశంగా స్వీకరిస్తారు.రెండవ కోవకు చెందిన వారు తదనుగుణంగా బాధ్యత దిశకు ఉపక్రమిస్తారు.అటువంటి విషయం స్వర్ణ కమలంలో ఉంటుంది.సాగరసంగమంలో ప్రేమ కావ్యంలో కళారూపం అంతర్లీనంశమైతే ఉంటే ఎలా ఉంటుందో చూపిస్తారు.నటులు,కళాకారులు,వృత్తికారులు కేవలం కళకే పరిమితం కారు.వారిలోను భావోద్వేగాలుంటాయి.అవి భంగపడితే ఎటువంటి పరిస్దితులు చోటు చేసుకుంటాయో చెబుతారు విశ్వనాథ్.సూత్రదారుల్లో సామాన్యులు పెత్తందారులపై తెగబడితే ఎలా ఉంటుందో చెబుతారు.ఈ చిత్రంలో యవ్వన దశలో పిల్లలు ఎలా తొందరపాటు చర్యలకు పాల్పడతారు.ఎలా సరిదిద్దు కుంటారనే విషయాన్ని రమ య్రకృష్ణ పాత్ర ద్వారా చెబుతారు. ఆపద్బంధవుడు సినిమాలోను మనకు ఒక సందేశం,కృతికర్తలు, స్వీకర్తలను ఎంపిక చేసుకునేటప్పుడు మనిషికాక,మనిషిని చూస్తే ఎలా ఉంటుందో వివరిస్తారు కళాతపస్వి.శుభసంకల్పంలో పూర్తి నిడివి పాత్రలో నటించిన విశ్వనాథుడు నట విశ్వరూపం చూపించారు.కేవలం కన్నులతోను భావాలను ప్రదర్శించిన ఘనపాటిగా నిలిచి,నటసార్వభౌమ ఎస్వీ రంగారావును గుర్తుకు తీసుకుని వచ్చారు.ఆ తరువాత నటనకే ప్రాధాన్యతను ఇచ్చారు.విశ్వనాథుని చిత్రాల్లోని కథాంశమే కాదు,పాటల్లోను ప్రశ్న ఉండేది.అవి భక్తిగీతాలుగా ఉన్నా, ప్రణయగీతాలుగా ఉన్నా వాటిలో ఓ సూటి ప్రశ్న కన్పించేది. అందుకు జవాబుదారీ తనం ఉండేది.అందుకే ఆయన కళా తపస్వి,...అభ్యుదయ పిసాసి. ఆయన చిత్రాలకు నిర్మాణ వ్యయం చాలా తక్కువ.అవి సాధించిన విజయాలు అమోఘం. ఆ మహనీ యుని హృదయాన్ని కలిచివేస్తూ వేటూరి,బాలు,సిరివెన్నెల దివికి ఎగితే కంట కన్నీరు పెట్టిన విశ్వనాథ్ ఇప్పుడు వారి సరసన సర స్వతి దర్బారులో చేరితే,ఆయన మరణ వార్త తెలిసిన కొద్ది గంటలకే ఆయన మిక్కిలిగా ప్రేమించే వాణిజయరాం దివికి ఎగారు.



# కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణంతో దశాబ్దాల కల సాకారం

## జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



బ్రిడ్జి నిర్మాణానికి జరుగుతున్న పనులు పర్యవేక్షిస్తూ సర్వే పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఉదయభాను.

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని రావిరాల గ్రామం వైన ముక్త్యాలలో కృష్ణానదిపై నిర్మించనున్న బ్రిడ్జితో దశాబ్దాల కలలకు సాకారం అవుతోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయ భాను అన్నారు. శనివారం ముక్త్యాలలో పర్యటించిన ఉదయభాను గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలను అనుసంధానం చేస్తూ ఆర్‌వి అసోసియేట్స్ ఆధ్వర్యంలో బ్రిడ్జినిర్మాణానికి మొదలుపెట్టిన డ్రిల్లింగ్, సాయిల్ టెస్ట్ పనులను పరిశీలించారు. అనంతరం బల్లకట్టుపై నది ఆవలి తీరం చేరుకుని వంతెన సర్వేపనులు, విధి విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉదయభాను మాట్లాడుతూ 7, 8 దశాబ్దాలుగా రెండు జిల్లాల ప్రజలు వంతెన లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు, వ్యాపారులకు, మార్కెటింగ్, రవాణాలకు ఎంతగానో ఉపయోగం కలుగుతుందన్నారు. 70 కిలోమీటర్ల దూరాభారం తద్వారా తగ్గుతుందన్నారు.

# ప్రభుత్వ సలహాదారులుగా బిసిలు పనికిరారా?

## - బిసి సంఘాల నాయకుల సమావేశంలో నారా లోకేష్



బిసి సంఘ నాయకులతో మాట్లాడుతున్న నారా లోకేష్

**బంగారుపాళ్యం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** సిఎం వైఎస్ జగన్ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన బీసీ కార్పొరేషన్లలో కనీసం కూర్చోవడానికి కుర్చీలు, బల్లలు లేని దుస్థితిలో వున్నాయని జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్ర 9వ రోజు శనివారం చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం వజ్రాలపురం గ్రామం నుండి నారా లోకేష్ పాదయాత్ర చేపట్టారు. అంతకు ముందు వజ్రాలపుర విడిది కేంద్రంలో బీసీ సంఘ నాయకులతో నారా లోకేష్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం 54 బీసీ సంఘాల కార్పొరేషన్లను ఏర్పాటు చేసిందన్నారు. అయితే ఆ కార్పొరేషన్ భవనాల్లో ఛైర్మన్లు, డైరెక్టర్లు కూర్చోవడానికి కుర్చీలు, బల్లలు లేవని ఎద్దేవా చేశారు. పేరుకు మాత్రమే కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు అంటూ వైకాపా నాయకులు అలంకార మూర్తులుగా తిరుగుతున్నారని చెప్పారు. ఈ కార్పొరేషన్లలో నిధులు ఏ మాత్రం లేవని గత ప్రభుత్వంలో ఈ కార్పొరేషన్లు, ఫెడరేషన్ల ద్వారా బీసీ కులస్తులకు సబ్సిడీ రుణాలు అందించే వారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సలహాదారులుగా సిఎం సామాజిక వర్గానికి చెందిన వారికే అధిక ప్రాధాన్యత ఇస్తూ నియమించారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన బీసీ కులస్తులు ప్రభుత్వ సలహాదారులుగా పనికిరారా అంటూ నారా లోకేష్ సిఎం వైఎస్ జగన్‌ను ప్రశ్నించారు. స్వర్గీయ ఎన్టీఆర్ వల్లనే బీసీ కులస్తులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగారని గుర్తు చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపడితే మళ్ళీ ఆదరణ పథకం ప్రారంభిస్తామని నారా లోకేష్ పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ కులస్తులకు 24 నుండి 34 శాతం రిజర్వేషన్లు మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు పెంచితే ఆ శాతంను ప్రస్తుత సిఎం వైఎస్ జగన్ 24 శాతంకు తగ్గించారని ఆయన వివరించారు. బాబు అంటే బ్రాండ్ అని జగన్ అంటే జైలు అని వ్యంగంగా నారా లోకేష్ వాఖ్యనించారు. బీసీ సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి వేణుగోపాల్ ఛాలెంజ్ విసిరారని ఆ ఛాలెంజ్‌ను తాను స్వీకరిస్తున్నానని తెలిపారు. టిడిపి హాయాంలోనే బీసీలు అన్ని విధాలా అభివృద్ధి చెందారని గుర్తు చేశారు. నేను ప్రజల సంక్షేమం కోసం పోరాటం చేస్తుంటే వైకాపా నాయకులు పోలీసుల చేత కేసులు పెట్టిస్తున్నారని ఆరోపించారు. సిఎం వైఎస్ జగన్ తరహా ఆర్థిక లావాదేవిల కుంభకోణాల్లో తాను జైలుకు వెళ్ళలేదని, ప్రజల కోసం ఎన్ని కేసులైన భరిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఈడిగ సంఘ నాయకుడు నాగరాజుగౌడు, కురబ కులస్తుడు ఎగ్గిడి భాస్కర్, యాదవ సంఘ నాయకులు అశోక్‌యాదవ్, పాల ఏకిరి కులస్తులు పూర్ణచంద్ర, విశ్వబ్రహ్మణ సంఘ నాయకులు చంద్రశేఖర్, ముదిరాజు హరిప్రసాద్, పద్మశాలి భార్గవి తదితర కులస్తులు తమ కులపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను నారా లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం సాధిస్తుందని సిఎంగా నారా చంద్రబాబునాయుడు బీసీలకు అండగా నిలుస్తారని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, జిల్లా టిడిపి అధ్యక్షుడు పులివర్తినాని, ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి తలకిందులుగా తపస్సు చేసినా గెలిచే అవకాశమే లేదు: మంత్రి ఆదిమూలపు సురేష్

**మాచర్ల (పల్నాడుజిల్లా), ఫిబ్రవరి 4. ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో తెదేపా ఎన్ని తలకిందులుగా తపస్సు చేసినా గెలిచే అవకాశమే లేదని రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. శనివారం మాచర్ల పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయం వద్ద మంత్రి విలేకరులతో మాట్లాడారు. టీడీపీ నేతలు తమ ప్రజాప్రతినిధులను ట్రాప్ చేస్తున్నారని ఆరోపించారు. ఫోన్ రికార్డుకు, ఫోన్ ట్యాప్‌కు తేడా తెలియని వ్యక్తి కోటంరెడ్డి అంటూ మండిపడ్డారు. ఎన్ని కుయుక్తులు పన్నినా రానున్నది వైసీపీ ప్రభుత్వమేనన్నారు. యువగళం పాదయాత్రలో లోకేష్‌కు జనాధరణ కరువైందన్నారు. ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కోటంరెడ్డి, ఆనం'లు పూర్తిగా టీడీపీ ట్రాప్‌లో పడిపోయారన్నారు. అటువంటి వారి వల్ల తమ పార్టీకి ఎటువంటి నష్టం లేదన్నారు. పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి: ఆదిమూలపు సురేష్ రాష్ట్రంలోని పట్టణాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఆదిమూలపు సురేష్, శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిలు అన్నారు. ఇందుకోసం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇంటింటికి తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైసీపీతోనే సాధ్యమన్నారు. ముందుగా పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు వీరు శంకుస్థాపన చేశారు. పురపాలక సంఘం పంపుహౌస్ వద్ద రూ. 96 లక్షలతో ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్‌ను ప్రారంభించారు. అలాగే మాచర్ల నుంచి దాచేపల్లి వరకు రూ. 403.22 కోట్లతో ఏర్పాటు చేయనున్న హైవే పనులకు, ఫైర్ స్టేషన్‌ల్లో రూ. కోటితో



శనివారం మాచర్లలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో మంత్రి సురేష్, ఎమ్మెల్యే పీఆర్కే

నిర్మించనున్న ఓవర్ హెడ్ ట్యాంకు, బుగ్గవాగు రిజర్వాయర్ ద్వారా పట్టణానికి రూ. 80.52 కోట్లతో ఏర్పాటు చేయనున్న పైపులైన్ పథకానికి సంబంధించిన పైలాన్‌ను అంబేద్కర్ పార్కు వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్, ఎమ్మెల్యే పీఆర్కేను వైసీపీ శ్రేణులు పూలమాలలు, దుశ్శాలువలతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివశంకర్, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ బోయ రఘురామిరెడ్డి, వైస్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, మాజీ ఛైర్మన్ తురకా కిషోర్, చిన ఏసోబు, సంతోష్, లెనిన్‌బాబు, కలివెల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈతల పోటీల్లో తలపడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు

### -30 పతకాలు కైవశం చేసుకున్న స్విమ్మర్లు

### -16 స్వర్ణపతకాలు, 13 రజిత పతకాలు, 1 కాంశ్య పతకాలు



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు 10 మంది పాల్గొని 30 పతకాలు సాధించి విజయభేరి మోగించారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం జరిగిన 1వ మాస్టర్స్ ప్రీమియర్ లీగ్ ఈతల పోటీల్లో పాల్గొన్న డ్రీమర్స్ స్విమ్మర్స్ కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి ల ఆధ్వర్యంలో స్విమ్మర్లు ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి మరోకమారు రికార్డు సృష్టించారు. అసోసియేషన్ అధ్యక్షులు మండదపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, టోర్నీ మేనేజర్ ఏ కళ్యాణ్ విజేతల వివరాలను పత్రికలకు వెల్లడించారు. పోటీల్లో కోచ్ పి లక్ష్మితోపాటు ఏ సీతరావమ్మ, ఎస్ ఆదిలక్ష్మి, పి రమాదేవి, వై ఉషారాణి, పురుషుల విభాగంలో మోహన్‌బాబు, ఏసుపాదం, వి రామచంద్రనాయక్, జి శ్రీనివాస్, ఆర్ సత్యనారాయణ తలపడ్డారు. వీరంతా 16 స్వర్ణపతకాలు, 13 రజిత పతకాలు, 1 కాంశ్య పతకాలు సొంతంచేసుకున్నారు. పోటీలకు ఏ కళ్యాణ్ టీమ్ లీడర్‌గా వ్యవహరించారు. ఈసందర్భంగా కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, గౌరవాధ్యక్షులు సిఐ మోటపోతుల కిషోర్‌బాబు, స్విమ్మర్స్ కో-కన్వీనర్, సీనియర్ పాత్రికేయులు యలదండి శ్రీనివాసరావు, అధ్యక్ష, కార్యదర్శులు ఎం శ్రీనివాసరావు, కె నరేష్ విజేతలను అభినందించారు.



# పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

**రేణిగుంట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా రేణిగుంట రైల్వేస్టేషన్ సౌత్ క్యాబిన్ వద్ద ట్రాక్టర్ల లోడుతో వెళుతున్న గూడ్స్ రైలు శనివారం పట్టాలు తప్పింది. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. వివరాలు ఇలా... రైలు తమిళనాడు రాష్ట్రం వడ్డిపట్టినుంచి బీహార్ రాష్ట్రం బాగలకోటకు ట్రాక్టర్ లోడుతో వెళుతున్న గూడ్స్ రైలు తిరుపతి జిల్లా రేణిగుంట రైల్వే స్టేషన్ సౌత్ క్యాబిన్ వద్ద పట్టాలు మారుతుండగా ఇంజన్ వెనుక వైపు ఉన్న మూడు, నాలుగు భోగిలు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. రైళ్ళ రాకపోకలకు అంతరాయం ఏర్పడలేదు. రైల్వే అధికారులు సాంకేతిక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలం చేరుకుని మరమ్మతులు చేపట్టారు.

# శోభాయమానం శ్రీరామలింగేశ్వరస్వామివారి రథోత్సవం

**నందిగామ(విజయవాడ),ఫిబ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా నందిగామలో వేంచేసియున్న శ్రీశుకశ్యామలాంబసమేత శ్రీరామలింగేశ్వరస్వామి వారి రథోత్సవం శనివారం రాత్రి శోభాయమానంగా ఆరంభమైంది. మాఘశుద్ధ పౌర్ణమి రాత్రి స్వామివారం కల్యాణం కన్నుల పండువ జరిగింది. నేటి ఉత్సవం రాత్రి 10.30గంట నిమిషాలకు ప్రారంభమైంది. నూతనంగా రూ.40లక్షలకుపైగా వ్యయంతో నిర్మించిన రథంపై స్వామివారు సతీసమేతుడై ప్రారంభమవుతుంటే స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు,

శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్‌కుమార్‌లు, ఆలయ వంశపార్యపర ధర్మకర్తలు వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు వంశీయులు బహుపరాక్ పలికారు. ఇక అక్కడ నుంచి రథం రెండు తెలుగు రాష్ట్రాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తుల నడుమ ముందుకు సాగుతుంది.

# వివేకా హత్య కేసులో దూకుడు పెంచిన సిబిఐ

## - విచారణకు హాజరైన ఎర్రగంగిరెడ్డి

కడప క్రైం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: **మాజీ మంత్రి వైఎస్.వివేకా హత్య కేసులో సీబీఐ దూకుడు పెంచింది. శనివారం కడప కేంద్ర కారాగార అతిథి గృహంలో వివేకా అత్యంత సన్నిహితుడు ఈ కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న ఎర్రగంగిరెడ్డిని సీబీఐ అధికారులు విచారించారు. శుక్రవారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఓఎస్డీగా పనిచేస్తున్న కృష్ణ**మోహన్‌ను, జగన్ సతీమణి పీఏ నవీన్‌కుమార్‌ను సుమారు ఆరున్నర గంటల పాటు సుధీర్ఘ విచారణ చేసిన సీబీఐ అధికారులు పలు రకాల ప్రశ్నలతో వారిరువురిని విచారించారు. వివేకా హత్య జరిగిన రోజున అవినాష్‌రెడ్డి నవీన్, కృష్ణమోహన్‌రెడ్డికి ఫోన్ చేసి ఏ విషయాలు మాట్లాడారు. ఎవరికి ఫోన్ ఇమ్మని అవినాష్‌రెడ్డి చెప్పారు? ఏఏ విషయాలు అందులో ప్రస్తావించారు. ఎన్ని పర్యాయాలు ఆయన నవీన్‌కుమార్, కృష్ణమోహన్‌రెడ్డిలకు ఫోన్ చేసి మాట్లాడిన కాల్ డేటా ఆధారంగా సుధీర్ఘ విచారణ చేసి వారిరువురు చెప్పిన సమాధానాలను నమోదు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో కేసులోని ప్రధాన ముద్దాయి ఎర్రగంగిరెడ్డిని మరలా విచారణకు పిలిపించడం చర్చనీయాంశమైంది. ఇప్పటికే సీబీఐ అధికారులు ఎర్రగంగిరెడ్డి బెయిల్ రద్దు పిటీషన్‌ను రద్దు చేయాలని ఏపీ హైకోర్టులో వేసిన పిటీషన్‌పై విచారణ కొనసాగుతుండగా వైఎస్ వివేకా కుమార్తె సునీతారెడ్డి సుప్రీంకోర్టులో కేసు విచారణ కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలకు బదిలీ చేయాలని పిటీషన్ వేశారు. అయితే ధర్మాసనం కేసు విచారణను తెలంగాణకు బదిలీ చేసిన నేపథ్యంలో సీబీఐ ఈ కేసును పూర్తి చేసేందుకు తమ విచారణను తిరిగి 2వ పర్యాయం ప్రారంభించి గత నెల 22వ తేదీన ఎంపీ అవినాష్‌రెడ్డిని విచారించిన సీబీఐ ఆయన చెప్పిన సమాచారం మేరకు నవీన్, కృష్ణమోహన్‌రెడ్డిలను విచారించారు. అయితే తాజాగా శనివారం గంగిరెడ్డిని పిలిపించడం గమనార్హం. అంతేకాకుండా గంగిరెడ్డి బెయిల్‌ను రద్దు చేయాలంటూ తెలంగాణలో మరో సారి సీబీఐ బెయిల్ రద్దు పిటీషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది.

# గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఎఎస్ అధికారి అనిల్‌కుమార్

**విజయవాడ,ఫిబ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఎఎస్ అధికారి అనిల్‌కుమార్ సింఘాల్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. 1993 బ్యాచ్‌కు చెందిన సింఘాల్ ఇప్పటి వరకు దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి విధులు నిర్వర్తించారు. బాధ్యతలను స్వీకరించిన అనంతరం గవర్నర్ బిశ్వభూషణ్‌ను సింఘాల్ మర్యాదపూర్వకంగా కలిసారు. సింఘాల్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో కీలకమైన శాఖల్లో బాధ్యతలు నిర్వర్తించి గుర్తింపు పొందారు. కేంద్రంలో అత్యంత కీలకమైన డీవోపీటీ డైరెక్టర్‌గా వ్యవహరించారు. ఏపీ భవన్ ప్రత్యేక కమీషనర్‌గా పనిచేసారు.

కీలకమైన కరోనా సమయంలో వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శిగా సేవలు అందించి రాష్ట్ర ప్రజల మన్ననలను అందుకున్నారు. టీటీడీ ఈవోగా పలు సంస్కరణలకు బీజం వేసారు. విశాఖ పట్టణం, తూర్పుగోదావరి, మెదక్ జిల్లాల్లో కలెక్టర్ చేసారు. ప్రజల మన్ననలు పొందారు. సర్వీసు తొలి రోజుల్లో నెల్లూరు, అనంతపురం ఉప కలెక్టర్‌గా పనిచేసారు.

# మండాది వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**ఆమదాలవలస (శ్రీకాకుళం జిల్లా), ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలంమండాది గ్రామం వద్ద శనివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రోడ్డు ప్రక్కన నడుచుకుని వెళ్తున్న కూలీలను లారీ ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు సంఘటన స్థలంలోనే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలవ్వడంతో శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. గురువందల పాపమ్మ (50), అంబటి సత్తెమ్మ (55), కురమాల లక్ష్మి (50)లు మృతి చెందచెందాంరు.

# కెసిఆర్ పథకాలను దేశవ్యాప్తంగా కోరుతున్నారు

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ పథకాలను దేశ వ్యాప్తంగా ప్రజలు కోరుకుంటున్నారని, ప్రతి పథకంలోనూ పేదరిక నిర్మూలన తప్ప, రాజకీయ కోణం లేదని నిలుస్తున్నామన్నారు. దేశానికి అన్నంపెట్టే అన్న దాతగా మారిందన్నారు. దళితబంధుద్వారా ఎంతో వృద్ధిచెందుతుందన్నారు.

**కెసిఆర్ వంటి నేత ఎపికి**

24, 2021 ప్రధానమంత్రి శ్రీలంక ప్రధానితో ఫైట్ చేసి, ఆదాని గ్రూప్‌కు ఇవ్వాలి అంటున్నారన్నారు. వ్యాపారస్తులు, వ్యాపారంచేస్తున్న దాడులుచేస్తున్నామన్నారు. న్యాయంగా వచ్చే మొత్తాలను ఇవ్వడం లేదన్నారు. గవర్నర్ ప్రసంగం దేశం మొత్తం అర్థమవుతుందని, కానీ తెలంగాణలో ఉన్న ప్రతిపక్షాలకు అర్థం

## భారత్‌కు తెలంగాణ రోల్ మోడల్‌గా మారింది

## ధన్యవాద తీర్మానంపై వెంకటవీరయ్య, వివేకానంద

సభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శనివారం బడ్జెట్ సమావేశాలు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. సమావేశం ప్రారంభం కాగానే గవర్నర్ ప్రసంగానికి దన్య వాదాలు తెలిపే తీర్మానాన్ని సండ్రవెంకట వీరయ్య ప్రవేశపెట్టగా, మరో సభ్యులు కె.వి.వివేకానంద బలపరిచారు. అనంతరం సండ్రవెంకట వీరయ్య మాట్లాడుతూ తెలంగాణ ఒకప్పుడు కరువుకు నిలయంగా ఉందని, ఇప్పుడుఅన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందన్నారు. సిఎం నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో అభి వృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచా యన్నారు. కెసిఆర్ నిరంతర కృషితోనే సాధ్యమైందన్నారు. దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా మారిందన్నారు. కంటి వెలుగు లాంటి కార్యక్రమాలు పంజాబ్, ఢిల్లీలో చేపడతామని ఆప్ అధినేత కేజ్రీవాల్ ప్రకటించారన్నారు. తలసరి విద్యుత్ వినియోగంలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిఅండగా

**కావాలంటున్నారు: కెపి వివేకానందా**

తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి ఎక్కడా జరగడం లేదని సభ్యులు కెపి వివేకానంద అన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాతతో పోలిస్తే ఇప్పుడు విద్యుత్ సమస్యలు లేవన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి లాంటి ఏపికి ఉంటే పోలవరం పూర్తయ్యేది అన్నారు. కెటిఆర్ లాంటి మంత్రి ఉంటే తమకు సైతం ఎన్నో కంపెనీలు వచ్చేవని అక్కడ ప్రజలు భావిస్తున్నారన్నారు. ఏపిలో ఎన్నో నగరాలు ఉన్నాయన్నారు. తిరుపతి, విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్టణం లాంటి ఉన్నాని కానీ అభివృద్ధి లేదన్నారు. తెలంగాణలో ఎంతో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందన్నారు. బిజెపిలు 1984 రెండు స్థానాలతో మొదలు పెట్టారు. మళ్లీ అక్కడికే పోతారన్నారు. అభివృద్ధి జరుగుతున్న హైదరాబాద్‌పై ఐటి దాడులు ఎందుకు చేస్తున్నారన్నారు. హిడన్‌బర్గ్ స్టేట్ మెంట్ రాకముందే తాము ఎత్తిచూపామని, నవంబరు

కావడంలేదన్నారు. దేశవ్యాప్తంగా కెసిఆర్ లాంటి నాయకులు కావాలని కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఐటి దాడులు ఉద్దేశ్యపూర్వకమైనవే అన్నారు. దేశంలో హైదరాబాద్ మినహా ఏ నగరంలో అభివృద్ధి జరగడం లేదని, రాష్ట్ర అభివృద్ధి, హైదరాబాద్ ప్రగతిని అడ్డుకునేందుకు ఐటి దాడులు అన్నారు. కేంద్రం ఆదాని లాంటి వాళ్లకు లబ్ది చేకూరుస్తుందన్నారు. కాగా ఆదాని సంస్థల వ్యవహారం, రాష్ట్రంలో ఐడి దాడులపై మాట్లాడుతున్న సందర్భంగా బిఆర్ఎస్, బిజెపి సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుతంది. ఈ సందర్భంగా స్పీకర్ జోక్యం చేసుకుని గవర్నర్ ప్రసంగంపై దన్యవాదలు తెలిపే అంశంపై మాట్లాడాలన్నారు. అయితే ఇది తెలంగాణ అభివృద్ధికి సంబంధించిదని, కేంద్రం అభివృద్ధిని అడ్డుకుంటుందన్నారు. ప్రధానమంత్రి సన్నిహితులకు సంబంధించిన సంస్థలపై ఈడి, ఐటి దాడులు ఉండవన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడుపుతూ

# పట్టుబడిన 4,236 మంది

### 365 మందికి జైలు, 3,680 మందికి జరిమానాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** జంట నగరాలలో మద్యం తాగి వాహనాలను నడిపే వారిని కట్టడి చేసేందుకు పోలీసులు ఓవైపు వరుసగా డ్రంకన్ డ్రైవ్ దాడు లు నిర్వహిస్తున్నా మరోవైపు మందు బాబుల ఆగడాలు మాత్రం కొనసాగుతూనే వున్నాయి. గత జనవరి నెలలో నగర వ్యాప్తంగా ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ దాడుల్లో మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ 4236 మంది వాహనదారులు పట్టుబడ్డారు. వీరందరిని ఎర్రమంజిల్‌లోని కోర్టులో హాజరు పరచగా ఇం దులో 365 మందికి కోర్టు జైలు శిక్ష విధించగా 3680 మందిపై ఛార్జిషీట్ దాఖలు చేశారు.

కాగా ఇందులో నలుగురికి 15 రోజులు, ఒకరికి 12 రోజులు, ఏడుగురికి 10 రోజులు, ఆరుగురికి ఎనిమిది రోజులు, 10 మందికి వారం రోజులు, 28 మందికి ఆరు రోజులు, 72 మం దికి ఐదు రోజులు, 76 మందికి నాలుగు రోజులు, 64 మందికి మూడు రోజులు, 86 మందికి రెండు రోజులు, 11 మందికి ఒక రోజు జైలు శిక్ష విధించారు. జైలు శిక్ష పడ్డ వారిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఇదే సమయంలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వెళుతూ 537 మంది దొరికిపోగా వీరికి ఆరు లక్షల 14 వేల రూపాయలు, 112 మంది మైనర్లు వాహనాలు నడుపుతూ ప ట్టుబడగా వీరికి 4500 రూపాయలు, నంబర్ ప్లేట్లను మార్చిన నేరంలో 23 మంది దొరికిపోగా వీరికి 31,400 రూపాయలు, తీవ్రమైన ధ్వని కాలుష్యం వెదజల్లుతున్న ఘటనలో ఒకరు పట్టుబడగా అత నికి 1100 రూపాయలు, పత్రాలు లేకుండా

వాహనాలు నడుతున్న కేసులో దొరికిపోయిన ఇద్దరికి 3400 రూపాయలు, ఇతర కే సుల్లో 44 మంది పట్టుబడగా వారికి 48,200 రూపా యల జరిమా నా విధించారు. మొత్తం మీద మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి కోర్టు 94,16, 560 రూపాయల జరిమానా విధించింది.

# బిసిల ఆత్మగౌరవ భవనాలకు సర్కారు చేయూత

**హైదరాబాద్ (ఉప్పల్), ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** వంజరి కులస్థుల అభ్యున్నతికి ప్రభు త్వం తమ వంతు కృషి చేస్తుందని రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ పేర్కొ న్నారు. ఈ మేరకు ఉప్పల్ భగాయత్‌లో వంజరి కుల ఆత్మగౌరవ భవనం భూమి పూజలో మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, వి.శ్రీనివాస్ గౌడ్, బిసి కమిషన్ ఛైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, బేతి సుభాష్‌రెడ్డి, డిప్యూటి మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి తదితరులతో కలిసి ఆయన భూమి పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్ మాట్లా డుతూ ప్రభుత్వం వెనుక బడిన వర్గాలకు భూమి కేటా యించి భవనాలు నిర్మిస్తుం దని, అన్ని వర్గాలకు తమ వంతు చేయూత అందిస్తుం దన్నారు. వంజరి కులస్థులకు ఆత్మ గౌరవ భవనానికి ఉప్పల్ భగాయత్‌లో ఒక ఎకరా స్థలం, రూ.కోటి నగదు మం జూరు చేసినట్లు తెలిపారు. మంత్రి శ్రీనివాస్‌యాదవ్, వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అన్ని కుల సంఘాలకు భవనాలు నిర్మించి వారికి చేయూత అందిస్తు న్నామ న్నారు.

ప్రభుత్వం కేటాయిం చిన స్థలంలో దాతల సహకా రంతో ఇందులోనే కల్యాణ మండపం, హస్టల్ నిర్మించు కోవాలని సూచిం చారు. పేద విద్యార్థు లకు హస్టల్ ఎంతో ఉపయోగ పడుతుందని, ప్రభు త్వం నుంచి పూర్తి సహకారం ఉం టుందని తెలిపారు.

ఈ సందర్భంగా వంజరి సంఘం ఆత్మగౌరవ భవనానికి భూమి పూజ చేశారు. దాతల సహకా రంతో భవనం నిర్మించు కోవాలని చెప్పారు. కల్యాణ మండపం, పేద విద్యార్థులకు హస్టల్ కూడా ఏర్పాటు చేయాలని సూచిం చారు. త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.

# డోపింగ్‌టెస్టులో పట్టుబడిన దీపాకర్మాకర్

## 21నెలలపాటు నిషేధం, వచ్చే జులైతో ముగింపు

**న్యూఢిల్లీ:** భారత స్టార్ జిమ్నాస్ట్ దీపా కర్మాకర్‌పై 21నెలలపాటు నిషేధాన్ని విధించారు. డోపింగ్‌పరీక్షల్లో ఆమె పాజిటివ్‌గా తేలింది. నిషేధిత ఉత్ప్రేరకం హిగనమైన్‌ను ఆమె వాడినట్లు పరీక్షల్లోనిర్ధారణ అయింది. ఆమె డోపింగ్‌కు పాల్పడినట్లు రుజువయిందని ఇంటర్నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించింది. 2021 అక్టోబరు 11వ తేదీన ఆమెనుంచి శాంపిల్‌ను సేకరించారు. అప్పటినుంచి ఆమె పాల్గొన్నట్లన్నీ టోర్నీల్లోని ఫలితాలను డిస్‌క్వాలిఫైచేసారు. ఈ ఏడాదిజులై 10వ తేదీవరకూ ఆమెపై నిషేధం అమలులో ఉంటుంది. నిషేధం కారణంగా ఆమె అపారటస్ వరల్డ్‌కప్‌తోపాటు కనీసం మూడు వరల్డ్‌కప్ సిరీస్‌లకు దూరం కానుంది. సెప్టెంబరు 23నుంచి ఆంట్వెర్ప్‌లోజరుగుతున్న ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లోఆమె పాల్గొనే అవకాశాలున్నాయి. నిషేధంపై దీపా ట్వీట్‌చేస్తూ ఈరోజు నాకొక నా కెరీర్‌కోసం నేనుచేసిన సుదీర్ఘపోరాటానికిముగింపు లభించిందని, 2021 అక్టోబరులో నానుంచి శాంపిల్స్ తీసుకుని పరీక్షించడానికి పంపించారని, తాను నిషేధిత పదార్థాన్ని తీసుకున్నట్లు అందులో తేలిందన్నారు. అది ఎలా నాశరీరంలోకి చేరిందో గుర్తించలేకపోయానని, నాపై రెండేళ్ల సస్పెన్షన్ విధించినట్లు వార్తలొచ్చాని, అవన్నీ తప్పుడు కథనాలని, నాశిక్షా కాలాన్ని మూడునెలలు తగ్గించారని, దీనితో 2023 జులైలో తిరిగి నాకిష్టమైన ఆటను మళ్లీ మొదలుపెడతానని దీపా కర్మాకర్ తెలిపింది.




# మేనల్లుడితో అఫ్రిది కుమార్తె వివాహం

**కరాచి:** పాకిస్తాన్ మాజీ ఆల్‌రౌండర్ షాహిద్‌అఫ్రిది కుమార్తె అన్షాను ప్రస్తుత పేసర్ షాహీన్ అఫ్రిదికి ఇచ్చి వివాహంచేసాడు. పెళ్లికి సంబంధించిన ఫోటోలను తన ఇన్‌స్టాలో షేర్‌చేసాడు. కుమార్తెగురించి భావోద్వేగంగా వ్యాఖ్యలుచేసాడు. అన్షా షాహీన్‌షా అఫ్రిది నిఖా సాయంత్రం కరాచీలో జరిగింది. కెప్టెన్ బాబర్ ఆజం, మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్, ఫకర్‌జమాన్,షాదాబ్‌ఖాన్,





నసీమ్‌షాలపలువురుప్రముఖులు వేడుకకు హాజరయ్యారు. సాంప్రదాయబద్ధంగాపూర్తయిందని పలువురు క్రికెటర్లు ట్వీట్‌చేసారు. కూతురు అనేది మీ తోటలో వికసించిన అందమైన పుష్పం. వాళ్లు గొప్ప ఆశీర్వాదంతో వికసిస్తారు. మీ నవ్వులో మీరుకనే కలల్లో మీరుచూపేప్రేమలో ఎప్పుడూ హృదయపూర్వకంగా తోడుంటే వ్యక్తికుమార్తె. ఒక తండ్రిగానేను నా కుమార్తెను షాహీన్‌అఫ్రిదికి ఇచ్చి నిఖా జరిపించాను ఇద్దరికీ అభినందనలు అని షాహిద్ పోస్టుచేసాడు. కాగా వరుడు షాహీన్‌షా స్వయానా షాహిద్ అఫ్రిది మేనల్లుడే కావడం గమనార్హం.పెళ్లి తర్వాత కొత్తజంట ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అయింది. గత ఏడాది టి20 ప్రపంచకప్‌లో పాకిస్తాన్ ప్రధాన పేసర్‌గా షాహీన్ అఫ్రిది బరిలోకి దిగాడు. టోర్నీలోప్రభావంచూపించినా భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో ఒక్క వికెట్‌కూడా తీయలేకపోయాడు. ఆమ్యాచ్‌లో టీమిండియా స్టార్ బ్యాట్స్‌మాన్ విరాట్‌కోహ్లీ 53 బంతుల్లో 82పరుగులుచేసి ఒంటిచేత్తో భారత్‌ను గెలిపించిన సంగతి తెలిసిందే.



# ఉమ్రాన్‌లాంటిపేసర్లు పాక్‌లో గల్లీకొకరున్నారు..

## భారత్‌పై అక్కసు వెళ్లగక్కిన పాక్‌క్రికెటర్ సోహైల్‌ఖాన్

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ మాజీ ఆటగాడు సోహైల్‌ఖాన్ భారత్‌పై మరోసారి తన అక్కసు వెళ్లగక్కాడు. కోహ్లీపై వివాదాస్పద వ్యాఖ్యలుచేసిన సోహైల్‌ఖాన్ టీమిండియా యువపేస్‌సంచలనం ఉమ్రాన్‌మాలిక్‌ను హేళనచేసాడు. పాక్‌లో ఉమ్రాన్‌లాంటివారు గల్లీకొకరు ఉన్నారని తెలిపాడు. పాక్ దేశవాళీ క్రికెట్‌లో సుమారు 12నుంచి 15 మందివరకూ ఉమ్రాన్ వేసిన స్పీడ్‌తో బౌలింగ్‌చేయగలరని గొప్పలు పలికాడు. ఉమ్రాన్ మంచి పేసర్ బైలర్. నేను ఇప్పటికే ఒకటిరెండు మ్యాచ్‌ల్లో ఆతడి ఆటను చూసాను. ఆతడు రనప్‌కూడా అద్భుతంగా ఉంటుంది. అయితేకేవలం పేస్ ఆధారంగానే ఆతడు అద్భుత బౌలర్ అని చెప్పలేం. అలా అయితేపాకిస్థాన్ దేశవాళీలో 150నుంచి 155కంటే ఎక్కువ వేగంతో వేసే బౌలర్లుఉన్నారు. తనకు తెలిసి ప్రస్తుతం 15 మందివరకూ ఇదే స్పీడ్‌తో బౌలింగ్‌చేయగలరు. లాహోర్ క్వాలండర్స్ నిర్వహించే ట్రయల్స్‌చూస్తే ఇలాంటిపేసర్లు చాలామంది ఉంటారు. మాజాతీయ జట్టుకూడా ఉమ్రాన్‌వంటి పేసర్లతో నిండి ఉంది. షోయబ్ అక్తర్ అత్యంత వేగమైన డెలివరీ రికార్డు 161.3 వేగం రికార్డు ఎవ్వరూ బ్రేక్‌చేయలేరని, ఆరోజుల్లో షోయబ్ చాలా కష్టపడ్డాడని, ఒక్కరోజులో 32రౌండ్ల రన్నింగ్‌పూర్తిచేసేవాడని, ఏ బౌలర్‌కూడా అంతసాధనచేయలేదన్నాడు. అందువల్లనే ఆతడి రికార్డు ఎవ్వరూ బ్రేక్‌చేయలేరని సోహైల్ అన్నాడు.

# పాక్‌జట్టును కాపీకొడుతున్న టీమిండియా

## పిసిబి మాజీ ఛైర్మన్ రమీజ్‌రజా



**కరాచి:** టీమిండియా బౌలింగ్ విభాగంపై పాకిస్థాన్ మాజీ కెప్టెన్ రమీజ్‌రజా తన నోరుపారేసుకున్నాడు. పాకిస్థాన్ బౌలింగ్ ప్రణాళికలను టీమిండియా కాపీ కొట్టిందన్నాడు. అయినా పాకిస్థాన్ బౌలింగ్‌కంటే భారత్ బౌలింగ్ చాలా బలహీనంగా ఉందన్నాడు. కొత్త ఏడాది భారత్ వరుస విజయాలతో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. సొంతగడ్డపై న్యూజిలాండ్, శ్రీలంకలపై భారత్‌వన్డే, టి20 సిరీస్‌లను సొంతంచేసుకుంది. ఈ సిరీస్ విజయాలపై స్పందించిన రమీజ్‌రజా భారత్ విజయంపై తన అక్కసును వెళ్లగక్కాడు. పాక్ బౌలింగ్‌ను టీమిండియా అనుసరిస్తోందన్నాడు. రెండుజట్ల పేస్‌బౌలింగ్ ఒకేలా ఉందన్నాడు.

పాక్ బౌలింగ్ అటాక్‌ను పరిశీలించి టీమిండియా తమ బౌలింగ్ అటాక్‌సిద్ధం చేసుకుందని, హారిస్ రౌవుఫ్ మాదిరిగానే ఉమ్రాన్‌మాలిక్, షాహీన్‌షాఅఫ్రిదిలా అర్ష్‌దీప్‌సింగ్‌లు మిడిల్ ఓవర్లలో వసీమ్‌జూనియర్ మాదిరిగా హార్ధిక్‌పాండ్యాలు బౌలర్లుగా తయారువుతున్నారన్నాడు. శివమ్‌మావి సపోర్టింగ్ బౌలర్‌గా సిద్ధం చేసుకుందని, అయితేబారత్‌పేస్‌దళం పాక్‌కంటే తక్కువే కాని స్పిన్‌విబాగంఎంతోపటిష్టమైనదన్నాడు.

# తొలిమ్యాచ్ పాకిస్థాన్‌తోనే ఢీ

## ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్‌కు రెడీ



**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికా దేవికగా జరిగే ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్‌కు సర్వంసిద్ధం అయింది. ఈ మెగా టోర్నీ ఫిబ్రవరి 10నుంచి ప్రారంభం అవుతోంది. తొలిమ్యాచ్ కేప్‌టౌన్ వేదికగా ఆతిథ్య దక్షిణాఫ్రికాతో శ్రీలంక తలపడుతోంది. ఈమెగా ఈవెంట్‌లో మొత్తం పదిజట్లు పోటీపడుతున్నాయి. వీటిని రెండుగ్రూపులుగా విభజించారు. గ్రూప్‌ఎలో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లు ఉంటే గ్రూప్బిలో ఇంగ్లండ్, భారత్, పాకిస్థాన్ వెస్టిండీస్, ఐర్లాండ్‌జట్లున్నాయి. తొలిమ్యా చ్‌లోనే భారత్ పాకిస్థాన్‌తో ఢీకొడుతోంది. ఈ హైవోల్టేజి మ్యాచ్‌ఫిబ్రవరి 12న కేప్‌టౌన్‌లోజరుగుతుంది. భారత్‌జట్టు ఫిబ్రవరి 12న పాకిస్థాన్‌తోను, 15న వెస్టిండీస్‌తోను, 18న ఇంగ్లండ్, 20న ఐర్లాండ్‌జట్లతో తలపడుతున్నది. జట్టులో హర్మన్‌ప్రీత్‌కౌర్, స్మృతి మంధాన, షెఫాలివర్మ, యాస్తికభాటియా, రిచాఘోష్, జెమీమారోడ్రిగ్స్, హర్లీన్ డియోల్, దీప్తిశర్మ, దేవికా వైద్య, రాధ యాదవ్, రేణుక ఠాకూర్, అంజలి శర్వాణి, పూజావస్త్రాకర్, రాజేశ్వరి గైక్వాడ్, శిఖాపాండేలున్నారు. రిజర్వుల్లో సబ్బినేని మేఘన, స్నేహ్‌రాణా, మేఘనసింగ్‌లుంటారు. మ్యాచ్‌లన్నీ కూడా మొత్తంమూడు కేంద్రాల్లోనే జరుగుతున్నాయి. కేప్‌టౌన్, గ్కెబెర్హా, పార్ల్ వేదికలుగా ఈ మ్యాచ్‌లు జరుగుతాయి.

# ఆసీస్ పేసర్ ఆండ్రూ టై ప్రపంచరికార్డు




**పెర్త్:** టి20 క్రికెట్‌లో ఆస్ట్రేలియా పేసర్ ఆండ్రూ టైప్రపంచ రికార్డుసాధించాడు. టి20ల్లో అత్యంత వేగంగా 300 వికెట్లు తీసిన బౌలర్‌గా టై రికార్డులకెక్కాడు. బిగ్‌బాష్ లీగ్‌లో పెర్త్ స్కార్చెర్స్‌కు ఆడుతున్న టై ఫైనల్‌లోబ్రిస్బేన్ హీట్‌పై జేమ్స్ బేజ్లే ఔట్‌చేసి ఈ ఘనతను తన పేరిట లిఖించుకున్నాడు. ఇక అరుదైన రికార్డును ఆతడు కేవం 211 మ్యాచ్‌ల్లోనే సాధించాడు. అంతకుముందు ఈ రికార్డు ఆఫ్ఘనిస్తాన్ స్టార్‌పేసర్ రషీద్‌ఖాన్‌పేరిట ఉండేది. రషీద్ తన టి20 కెరీర్‌లో 213 మ్యాచ్‌ల్లో 300వికెట్లు తీసాడు. తాజా మ్యాచ్‌తో రషీద్ రికార్డును బ్రేక్‌చేసాడు. ఇక ఈఘనత సాధించిన జాబితాలో మూడో స్థానంలో శ్రీలంక దిగ్గజం లసిత్‌మలింగ ఉన్నాడు. మలింగ 222 మ్యాచ్‌ల్లో 300 వికెట్లుసాధించాడు. బిగ్‌బాష్ లీగ్ 2023 ఛాంపియన్స్‌గా పెర్త్‌స్కార్చెర్స్ నిలిచింది. పెర్త్ వేదికగా జరిగిన ఫైనల్‌లోబ్రిస్బేన్ హీట్‌పై ఐదువికెట్ల తేడాతో విజయంసాధించిన స్కార్చర్స్ ఐదోసారి టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. 176 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పెర్త్ స్కార్చర్స్ ఐదు వికెట్లు కోల్పోయి ఛేదించింది. పెర్త్ టైటిల్‌సాధించడంలో ఆజట్టు కెప్టెన్ ఆష్టన్ టర్నర్ కీలకపాత్రపోషించాడు. 32బంతులు ఎదుర్కొన్న టర్నర్‌ఐదుఫోర్లు రెండు సిక్స్‌లతో 53పరుగులుచేసాడు. అదేవిధంగా చివరిలో నిక్ హాబ్సన్ ఏడు బంతుల్లో 18 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. కూపర్ కన్నోలి 11 బంతుల్లో 25 నాటౌట్ అద్భుత ఇన్నింగ్స్ ఆడారు.

# వాణిజ్యం

# వొడాఫోన్ ఐడియాలో 33% వాటాకు కేంద్రం రెడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** భారీ అప్పుల భారంతో కనాకష్టంగా నెట్టుకొస్తున్న ప్రైవేట్ టెలికం సేవల కంపెనీ వొడాఫోన్ ఐడియాకు కేంద్రం ఉపశమనం కల్పించింది. వొడాఫోన్ ఐడియా కేంద్ర ప్రభుత్వానికి స్పెక్ట్రమ్ బకాయిలు, వీటిపై వడ్డీలు చెల్లించాల్సి ఉంది. కానీ వొడాఫోన్ వద్ద ఆర్థిక బలం లేదు. ఇప్పటికీ వార్షికంగా రూ.28 వేల కోట్ల నష్టాలను వొడాఫోన్ ఐడియా నమోదు చేస్తోంది. బకాయిలు చెల్లించలేని పరిస్థితుల్లో కంపెనీలో వాటా తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. వాటా తీసుకునేందుకు కేంద్రం లోగడే ఒకే చెప్పినప్పటికీ, ఈ విషయంలో చాలా కాలంగా ముందడుగు పడడం లేదు. దీనికి కారణంగా తనకు రావాల్సిన బకాయిల్లో కొంత భాగానికి వాటా కింద తీసుకునే ముందు వొడాఫోన్ ఐడియా ప్రమోటర్లు తమవైపు నుంచి కంపెనీలోకి తాజా పెట్టుబడులు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం కోరుతోంది. దీనిపై వొడాఫోన్ ఐడియా ఛైర్మన్ కుమార మంగళం బిర్లా కేంద్ర ప్రభుత్వంతో పలు మార్లు చర్చలు కూడా నిర్వహించారు. తమవైపు నుంచి రూ.20వేల కోట్ల నిధుల సమీకరణ చేపడతామని, వెంటనే 5జి సేవలు మొదలు పెడతామని ఆదిత్య బిర్లా గ్రూప్, వొడాఫోన్ పిఎల్‌సి కేంద్ర ప్రభుత్వంకు హామీ ఇచ్చాయి.




దీంతో వొడాఫోన్ ఐడియాలో 33శాతం ఈక్విటీ వాటాను కేంద్ర ప్రభుత్వం తీసుకునేందుకు అంగీకారం తెలిపింది. షేర్ల కేటాయింపు తర్వాత ప్రస్తుత ప్రమోటర్లతో పోలిస్తే కేంద్ర ప్రభుత్వం అతిపెద్ద వాటాదారుగా అవతరిస్తుంది. ప్రస్తుతం స్టాక్‌మార్కెట్లో వొడాఫోన్ ఐడియా షేరు ధర రూ.7.00దగ్గర ఉన్నప్పటికీ, ఒక్కో షేరును ముఖ విలువ అయిన రూ.10 చొప్పున కంపెనీల చట్టంలోని నిబంధనల కింద కేంద్ర ప్రభుత్వం తీసుకోనుంది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం అన్ని రకాల అనుమతులు ఇచ్చినట్లు ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. ఇప్పుడు వొడాఫోన్ ఐడియా బోర్డులోనిర్ణయం తీసుకుని, వాటాదారుల ఆమోదం తర్వాత కేంద్ర ప్రభుత్వంకు ఈక్విటీ కేటాయించాల్సి ఉంటుంది. గత డిసెంబర్ నాటికి వొడాఫోన్ ఐడియాలో ప్రమోటర్లు అయిన వొడాఫోన్ పిఎల్‌సికి 48శాతం వాటా ఉంటే, ఆదిత్య బిర్లా గ్రూప్‌నకు 27 శాతం వాటా ఉంది.

# అదానీ పోర్ట్స్ రేటింగ్ మార్చిన ఎస్‌అండ్‌పి

**ముంబై, ఫిబ్రవరి 4:** గ్లోబల్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ ఎస్‌అండ్‌పి గ్లోబల్ రేటింగ్స్ అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై లిమిటెడ్, అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ రేటింగ్ ఔట్‌లుక్‌ను సవరించినట్లు తెలిపింది. "గవర్నెన్స్ రిస్కులు, పెద్ద అదానీగ్రూప్‌కు నిధుల సవాళ్ల కారణంగా అదానీపోర్ట్స్, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై క్రెడిట్ ప్రొఫైల్ క్షీణించే ప్రమాదముందని" అది పేర్కొంది. అదానీ గ్రూప్‌కు ముఖ్యమైన పాలనాపరమైన సమస్యలు ఉన్నాయని షార్ట్ సెల్లర్ నివేదిక పేర్కొంది. వీటిలో చాలా వరకు వాటాదారుల స్థాయిలో బహిర్గతంచేయడం అదానీగ్రూప్ ఎంటిటీల ఈక్విటీ, బాండ్ ధరలలో భారీ పతనానికి కారణమయ్యాయని రేటింగ్ ఏజెన్సీ వివరించింది. అదానీ పోర్టులు, అదానీ ఎలక్ట్రిసిటీకి నిధుల ప్రాప్యతను తగ్గించే ప్రమాదముందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ తెలిపింది. వ్యాపార రంగంలో ప్రస్తుత సవాళ్లు ప్రపంచ ఆర్థిక శక్తిగా ఉండాలనే భారతదేశ ఆశయాలను దెబ్బ తీస్తాయా అని గ్లోబల్ మీడియా ఊహిస్తోంది. మేము భూకంపాలు, కరువులు, మాంద్యం, యుద్ధాలు, తీవ్రవాద దాడులను ఎదుర్కొనేంత కాలం జీవించాను. నేనుచెప్పేది ఒక్కటే, భారత్‌కు వ్యతిరేకంగా ఎప్పుడూ, 'ఎప్పుడూ పందెం కావద్దు' అని ట్వీట్‌లో తెలిపారు.

# కొత్త పన్ను విధానంలోనూ మినహాయింపులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** 2023-24 బడ్జెట్లో కేంద్ర ఆర్థికమంత్రి నూతన పన్ను విధానంలో కొన్ని ఆకర్షణీయమైన ప్రతిపాదనలు చేశారు. ప్రధానంగా పన్ను రేట్ల తగ్గింపు ఇందులో ఒకటి. రూ.7 లక్షల వరకు ఆదాయం ఉంటే కొత్త పన్ను విధానంలో పన్ను చెల్లించే అవసరం లేకుండా రిబేట్ కల్పించారు. కాకపోతే పాత పన్ను విధానం, కొత్త పన్ను విధానం మధ్య ఉన్న వ్యత్యాసాలు పన్ను మినహాయింపులు, పన్ను తగ్గింపుల ప్రయోజనాలే. పాత పన్ను విధానంలో సెక్షన్ 80సి, 80డి, 80సిసిడి (1), 80 సిసిడి(2), 80సిసిడి(1బి), సెక్షన్ 24, స్టాండర్డ్ డిడక్షన్ వంటి ప్రయోజనాలెన్నో ఉన్నాయి. నూతన విధానంలో వీటిల్లో చాలా వరకు ఉండవు. అందుకనే ఆర్థిక మంత్రి కొత్త పన్ను విధానంలో రూ.7 లక్షల వరకు పన్ను రిబేట్ ఇచ్చారు. సరళంగా ఉండే కొత్త పన్ను విధానంలోకి ఎక్కువ మందిని తీసుకువచ్చే లక్ష్యంతో పన్నురేట్లను తగ్గించారు. అయితే కొత్త పన్ను రేటుకు మారే వారు అందులోనూ రెండు రకాల డిడక్షన్ ప్రయోజనాలను వినియోగించుకోవచ్చు. వేతన జీవులు, పెన్షనర్లు రూ.50వేల స్టాండర్డ్ డిడక్షన్ ప్రయోజనానికి నూతన పన్ను విధానంలోనూ అర్హులు. అంటే బేసిన్ రూ.7 లక్షలకు ఇది కూడా కలుపుకుంటే రూ.7.5 లక్షల ఆదాయంపై పన్ను లేదు. స్టాండర్డ్ డిడక్షన్‌కు ఎలాంటి డాక్యుమెంట్ సమర్పించాల్సిన అవసరం లేదు. నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పిఎస్) అన్నది కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో నడిచే పెన్షన్ స్కీమ్. పాత పన్ను విధానంలో అయితే ఇందులో రూ.50వేలు ఇన్వెస్ట్ చేసుకుని, సెక్షన్ 80సికి అదనంగా ఈమొత్తంపై పన్ను మినహాయింపు క్లెయిమ్ చేసుకోవచ్చు. అలాగే ఉద్యోగి తరపున సంస్థ చేసే జమపైనా పన్ను మినహాయింపు ఉంది. నూతన పన్ను విధానంలో కేవలం ఉద్యోగి తరపున సంస్థ అతడి ఎన్‌పిఎస్ ఖాతాకు జమ చేస్తే అప్పుడు సెక్షన్ 80సిసిడి(2) కింద పన్ను ప్రయోజనం ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు దీన్ని క్లెయిమ్ చేసుకో వచ్చు. ప్రైవేట్ ఉద్యోగులు అయితే వారి మూల వేతనం, డిఎలో 10శాతం జమపై పన్ను లేకుండా చూసుకోవచ్చు. ప్రభుత్వ ఉద్యోగులు అయితే వేతనంలో 14శాతం ప్రభుత్వ జమపై పన్ను పడదు.




# 10కోట్లకు పెరిగిన చాట్‌జిపిటి యూజర్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** సాంకేతిక యుగంలో సరికొత్త సంచలనమైన చాట్‌జిపిటి అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. కృత్రిమమేధ ఆధారంగా పనిచేసే ఈ యాప్ ప్రపంచంలోనే వేగంగా విస్తరిస్తున్న యాప్‌గా అవతరించింది. ఈ చాట్‌బోట్ కేవలం 2 నెలల్లోనే 100 మిలియన్ యూజర్లను సొంతం చేసుకుంది. చాట్ బోట్ జనవరిలో రోజుకు 13 మిలియన్ల మంది వినియోగదారులను సంపాదించుకుంది. ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్ సహా ఇతర సోషల్ మీడియా యాప్‌లను అధిగమించి తక్కువ సమయంలోనే 100 మిలియన్ యూజర్లను దక్కించుకున్న యాప్గఆ ఘనత సాధించింది. ఇతర యాప్‌లు ఈ మైలురాయిని చేరడానికి దాదాపుగా రెండున్నర సంవత్సరాలకు పైగా పట్టినట్లు గణాంకాలు చెబుతున్నాయి. గతేడాది డిసెంబర్‌లోనే చాట్‌జిపిటిని తీసుకొచ్చారు. దీన్ని అభివృద్ధి చేసేందుకు ఎలాన్ మస్క్ కూడా పెట్టుబడులు పెట్టారు. కృత్రిమమేధ సాయంతో పనిచేసే ఈ చాట్‌బోట్ యూజర్‌కు అవసరమైన సమాచారాన్ని కచ్చితత్వంతో చూపిస్తుంది. అందుకే అందుబాటులోకి వచ్చిన కొద్ది కాలంలోనే ప్రపంచవ్యాప్తంగా పాపులర్ అయింది. గత 20ఏళ్లుగా ఇంత వేగంగా వినియోగదారులకు చేరువైన యాప్‌లేదని యుబిఎస్ రీసెర్చ్ వెల్లడించింది. గత వారం రోజులుగా రోజుకు 25 మిలియన్ వీక్షకులు ఈ చాట్‌డాట్‌ఒపిఇఎన్‌ఎపిడాట్‌కామ్ వెబ్‌సైట్‌ను ఉపయోగిస్తున్నట్లు సమాచారం. జనవరి 31న చాట్‌జిపిటిని రికార్డుస్థాయిలో వినియోగించారు. సాధారణ రోజుల్లో 15.7 మిలియన్ల మంది ఈ యాప్‌ను ఉపయోగిస్తే, జనవరి 31న ఆ సంఖ్య 28 మిలియన్లుగా ఉందని సిమిలర్‌వెబ్ గణాంకాలు వెల్లడించాయి. చాట్‌జిపిటి వినియోగం పెరిగిపోతే గూగుల్‌తో పాటు ఇతర ఇంటర్నెట్ దిగ్గజాల వృద్ధిరేటు ఆందోళనకరంగా మారనుందన్న వార్తలు ఈ మధ్యకాలంలో ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దీనిపై గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే గూగుల్ సెర్చ్ ఇంజిన్‌లో చాట్‌జిపిటి తరహా సేవలను పరిచయం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. చైనాకు చెందిన బైడూ కూడా సొంతంగా చాట్‌జిపిటిని అభివృద్ధి చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించింది.



# వన్నె తగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, ఫిబ్రవరి 4:** బంగారం, వెండి ధరలు కొద్ది రోజులుగా భారీగా పెరుగుతున్న విషయం విదితమే. శనివారం ఆల్‌టైమ్ హై నుంచి బంగారం ధరలు మళ్లీ పడిపోయాయి. దీంతో ఇక ధరలు తగ్గుతాయేమో అని పసిడి ప్రియులు సంబరపడుతు న్నారు. ఎంసిఎక్స్ మార్కెట్లో బులియన్ ఫ్యూచర్స్ 1.97 శాతం పడిపోయి ప్రస్తుతం 10 గ్రాములకు రూ.57,695 వద్దకు చేరింది. సిల్వర ఫ్యూచర్స్ కూడా మళ్లీ పడిపోయాయి. ప్రస్తుతం కేజీకి రూ.70,204కు చేరింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.500 తగ్గి రూ.53,100 మార్కుకు చేరింది. ఇక 24 క్యారెట్ల బంగారం ధర రూ.540 తగ్గి రూ.57,930 మార్కుకు చేరింది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారంపై రూ.500 తగ్గి రూ.53,250కి చేరింది. అలాగే 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం తులం రేటు రూ.530 తగ్గి రూ.58,080కి చేరింది. మరోవైపు చెన్నైలో బంగారం ధర 22 క్యారెట్లు రూ.900 తగ్గి రూ.54,150కి చేరింది. 24 క్యారెట్ల ధర రూ.980 తగ్గి రూ.59,070కు చేరింది. ఇక వెండి విషయానికి వస్తే హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1800 తగ్గి ప్రస్తుతం 76 వేలకు దిగొచ్చింది. ఇక ఢిల్లీలో కిలో వెండి 900 రూపాయలు తగ్గి ప్రస్తుతం కిలో వెండి ధర రూ.73,800గా ఉంది. చెన్నైలో కిలో వెండి ధర 1800 రూపాయలు తగ్గి ప్రస్తుతం రూ.76వేలగా ఉంది. అంతర్జా తీయంగా గోల్డ్, సిల్వర్ రేట్లు స్వల్పంగా పడిపోయాయి. స్పాట్ గోల్డ్ రేటు ఔన్స్‌కు 1865 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇక స్పాట్ సిల్వర్ 22.36 డాలర్ల మార్కు వద్ద ఉంది. ఇక ఇదే సమయంలో డాలర్ పుంజు కుంటున్న నేపథ్యంలో రూపాయి విలువ మరోసారి పతనం అవుతోంది. ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 82.488 రూపాయలకి పడిపోయింది.



# ఎలాన్ మస్క్‌కు భారీ ఊరట..

**శాన్‌ఫ్రాన్సిస్కో, ఫిబ్రవరి 4:** దాదాపు నాలుగేళ్ల క్రితం టెస్లా విషయంలో ఆ కంపెనీ సిఇఒ ఎలాన్ మస్క్ చేసిన ఆ ఒక్క ట్వీట్ ఆ కంపెనీ పెట్టుబడిదారులను బెంబేలెత్తించింది. నిర్లక్ష్యంగా ఆయన చేసిన ఆ ట్వీట్ కంపెనీ షేర్లను ఘోరంగా పతనం చేసింది. సొంత కంపెనీ, సొంత ఇన్వెస్టర్లు, సొంత సిఇఒపైనే కోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. అదీ బిలియన్ డాలర్ల పరిహారం కోరుతూ, కానీ ఎలాన్ మస్క్ దూకుడుకు కళ్లెం వేసేందుకు కోర్టు కూడా ఆసక్తి చూపలేదు. ఆయన భారీఊరటే ఇచ్చింది. శుక్రవారం శాన్‌ఫ్రాన్సిస్కో కోర్టు ఎలాన్ మస్క్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. తన ట్వీట్ ద్వారా ఎలాన్ మస్క్ ఎలాంటి మోసానికి పాల్పడలేదని స్పష్టం చేసింది. తద్వారా వాటాదారులకు ఎలాంటి పరిహారం చెల్లించాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పింది. 2018లో టెస్లా ప్రైవేట్ ఫండింగ్‌కు వెళ్తోందంటూ ఓ ట్వీట్ చేశాడు ఎలాన్ మస్క్. అయితే కంపెనీకి వ్యతిరేకంగా పందెం వేసిన పెట్టుబడిదారులను అణచివేసే ప్రయత్నమే అయినా, సదరు వ్యాపారవేత్త నిర్లక్ష్యంగా వ్యవహరించారని, తద్వారా టెస్లా షేర్లు దారుణంగా పడిపోయాయని టెస్లా ఇన్వెస్టర్లు మస్క్‌పై శాన్‌ఫ్రాన్సిస్కో కోర్టులో దావా వేశారు. కానీ, మస్క్ చేసిన ఫండింగ్ సెక్యూర్డ్ ట్వీట్ సాంకేతికంగా సరికాదని మాత్రమే కోర్టు చెప్పింది తప్ప, ఎలాన్ మస్క్ ఎలాంటి నేరానికి పాల్పడలేదని, తద్వారా ఇన్వెస్టర్లకు పరిహారం చెల్లించాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పింది. ఇదిలా ఉండగా, ఎలాన్ మస్క్ తన ట్వీట్లతో నెటిజన్స్‌లో హీరోగా పేరు సంపాదించు కుంటున్నప్పటికీ, టెస్లాను మాత్రం నిండా ముంచుతూ పోతున్నాడు. టెస్లాలో తన పేరిట ఉన్న అధిక వాటాలను ఇదివరకే మస్క్ అమ్మేసుకున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే తాజా తీర్పుతో ఎలాన్ మస్క్ ఇంకా చెలరేగిపోయే ఆస్కారముందని నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటికేపలుదావాల్లోనూ మస్క్‌కి అనుకూలంగానే తీర్పులు వెలువడుతున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14